తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

18-6-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 138, పేజీలు : 12 వెల : 8.00






శనివారం న్యూఢిల్లీలో జాతీయ జల అవార్డుల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# మన వాయుసేన 'తేజో'మయం

≫న్నారని తెలిపారు. ఆధునీకరణ దిశగా అడుగులు వేయాలని ఆత్మనిర్భర్ భారత్‌కు అండగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. శనివారం దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో జరిగిన 197వ గ్రాడ్యుయేషన్ పెరేడ్‌కు రాష్ట్రపతి ముఖ్య అతిథిగా విచ్చేసి గౌరవ వందనం స్వీకరించారు. శిక్షణలో ఉత్తీర్ణులుగా నిలిచిన 211 మంది ఫ్లైయింగ్ ఆఫీసర్లకు వింగ్స్‌ను ప్రదానం చేశారు. 39 మంది మహిళలతో ఇండియన్ నేవీ, కోస్ట్ గార్డ్, వియత్నాం ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన అధికారులు పెరేడ్‌లో పాలు పంచుకున్నారు. అంతకు ముందు ఫ్లైయింగ్ ఆఫీసర్ నితేష్ జఖార్ నాయకత్వంలో జరిగిన పెరేడ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పరేడ్‌కు విశిష్ట అతిథిగా విచ్చేసిన రాష్ట్రపతి యువ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మానవీయ సహాయంలో ఐఏఎఫ్ నిర్వహిస్తున్న పాత్రను ఆమె కొనియాడారు. టర్కీ, సిరియా భూకంపాలతో పాటుగా ఉక్రెయిన్ నుంచి పౌరులను స్వదేశానికి తరలించడంలో చూపిన చొరవ ప్రశంసనీయమన్నారు.

గ్రాడ్యుయేషన్ పరేడ్ సందర్భంగా నిర్వహించిన వాయు విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆకాశంగా పారాట్రూపర్స్, ఎయిర్ వారియర్స్ డ్రిల్, సారంగ్ హెలికాప్టర్లు, సూర్యకిరణ్‌లు ఆకారంగా సుఖోయ్ 30 ఎంకెఐ విన్యాసాలు అబ్బుర పరిచాయి. చేతక్, పిలాటిస్, కిరణ్ విమానాలు ఫ్లైపాస్ట్‌ను నిర్వహించడం జరిగింది. 30 మంది సభ్యుల బృందంతో కూడిన ఎయిర్ వారియర్స్ 303 రైఫిల్‌తో చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ప్రపంచంలోనే మొట్టమొదటి హెలికాప్టర్ డిస్‌ప్లే టీమ్‌గా పేరు ప్రఖ్యాతి గాంచిన సారంగ్ టీమ్ తన ప్రత్యేకతను చాటుకుంది. వాయుసేన కీర్తి ప్రతిష్టలకు నిలువుటద్దంలా నిలిచే సూర్యకిరణ్ ఎయిర్ డిస్‌ప్లే టీమ్ సంభ్రమాశ్చర్యాలకు సాక్ష్యంగా నిలిచింది. వింగ్ కమాండర్ కార్తీక్ నేతృత్వంలో 9 సూర్యకిరణ్‌లు ఆకాశంలో అద్భుతాలనే సృష్టించాయి.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

≫పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. విద్యార్థుల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు పొందాలని తెలిపారు. అనంతరం నగదు బహుమతుల పంపిణీలో భాగంగా రూ.48,26,000ల మోడల్ చెక్కును విడుదల చేశారు. అనంతరం నగర మేయర్, డిప్యూటీ మేయర్లు, రాష్ట్ర ఉర్దు అకాడమీ చైర్‌పర్సన్ తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.సాయిరామ్, ఆర్డిఓ సురేష్‌బాబు, ఏసి.గోవింద నాయక్, డివైఈఓ వెంకటరమణ నాయక్, ఆర్ఐఓ సురేష్‌బాబు, డిటిడబ్ల్యూఓ అన్నాదొరై, డిప్యూటీ డీఈఓలు పద్మప్రియ, శంకర్‌ప్రసాద్, డిసిఈబి సెక్రెటరీ లోకేశ్వర్‌రెడ్డి, డిఈఓ ఆఫీస్ ఏఎస్ఓ ఓబులరెడ్డి, ఏపిఓలు నాగరాజు, మారుతి, పర్యవేక్షకులు సరళకుమారి, సెక్టోరియల్స్ ఆఫీసర్లు హరికృష్ణ, వాణిదేవి, అసిస్టెంట్ సెక్టోరియల్స్, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు విదేశీ విద్య

≫కున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఈ పథకం కింద కొందరు విద్యార్థులు డబ్బులు పొంది కోర్సు పూర్తి చేయకుండానే రాష్ట్రానికి తిరిగి వచ్చేయడం జరిగిందన్నారు. ఈ పథకాన్ని కూడా తెలుగుదేశం ప్రభుత్వం సామాన్యులకు వర్తింపచేయని పరిస్థితులు అధికంగా ఉన్నాయన్నారు. కొంత విద్యార్థులకు సకాలంలో ఫీజులు చెల్లించకుండా వారిని విదేశాలనుంచి స్వదేశానికి రానివ్వకుండా ఇబ్బందులు పెట్టిన పరిస్థితులు తలెత్తాయన్నారు. వాటిని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చక్కదిద్దిందన్నారు. 2016-17 నుండి ఎంపికైన 3,326 మంది విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.318 కోట్ల బకాయిలను గత ప్రభుత్వం చెల్లించలేదని మంత్రి తెలిపారు. ఈ పరిస్థితులన్నింటిని సమీక్షించుకుంటూ వాస్తవార్హతలున్న విద్యార్థులకు జగనన్న విదేశీవిద్యా దీవెన కింద సదుపాయాలను అందించడాన్నారు. డిగ్రీ,పీజీ,ఇంటర్మీడియేట్‌లో 60శాతం మార్కులు,లేదా గ్రేడ్ కలిగి ఉన్న వాళ్లు విదేశీ విద్యా దీవెన పథకానికి అర్హులు.ఎంబీబీఎస్ కోర్సుకు నీట్‌లో అర్హత సాధించాల్సి ఉంటుంది. ప్రపంచంలో టాప్100లోపు ర్యాంకు గల విశ్వవిద్యాలయాలు,విద్యా సంస్థల్లో ప్రవేశం పొందితే ప్రభుత్వమే 100శాతం ఫీజు చెల్లిస్తుంది.101 నుంచి 200లోపు ర్యాంకు కలిగిన వాటిల్లో అడ్మిషన్ పొందితే రూ.50లక్షలు లేదా 50శాతం ఫీజుల్లో ఏది తక్కువయితే అది ప్రభుత్వం భరిస్తోంది.అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. విదేశీ విద్యతో పాటు రాష్ట్రీయంగానూ..జాతీయంగానూ పేద విద్యార్థులకు అత్యాధునిక ఉన్నత విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సీఎం జగన్ వ్యాఖ్యానించారు.పాఠశాల స్థాయి నుంచి గ్లోబల్ స్థాయి విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది, జాతీయంగాను, అంతర్జాతీయంగాను పేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు పోటీ తత్వాన్ని తట్టుకుని నిలబడాలనేది సీఎం జగన్ అభిప్రాయం.నైపుణ్యాభివృద్ధితో విద్యార్థులు అవసరతను బట్టి పాఠశాల స్థాయి నుంచి కళాశాల, విశ్వవిద్యాలయాల వరకు విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు.వారు ఆయా నిపుణతారంగాల్లో విద్యార్థులు నిలదొక్కుకోవాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా సీఎం జగన్ స్పష్టం చేస్తున్నారు.ఇక పాఠశాల విద్యలోను ఏపి ప్రభుత్వం పలు మార్పులు,సంస్కరణలను తీసుకుని వచ్చారు. పూర్వ ప్రాథమిక విద్య నుంచి ఇంగ్లీషు విద్యావిధానాను ఏపీ ప్రభుత్వం అమలు చేస్తుంది.పాఠశాల స్థాయి నుంచి డిజిటల్ విద్యను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. హైస్కూల్ విద్య 8వ తరగతినుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు ట్యాబ్‌లు ఇచ్చేవిధంగా చర్యలు చేపట్టింది. ముఖ్యంగా 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందిస్తుంది.ఈ ఏడాది 9వ తరగతిలోను ట్యాబుల్లోనే బైజూస్ ఆధారంగా విద్యాబోధన ఉంటుంది. రాష్ట్రంలో 12 వైద్య కళాశాల ఏర్పాటు చర్యలు తీసుకుంది.ఈ విద్యాసంవత్సరం నుంచి అయిదు వైద్య కళాశాలల్లో కోర్సులు ప్రారంభమవుతున్నాయి, వచ్చే విద్యా సంవత్సరం నుంచి మరో మూడు వైద్యకళాశాల్లో తరగతులు ప్రారంభమగుతున్నాయి.

# వినతుల వెల్లువ

≫ కన్నీటి పర్యాంతమయ్యారు. చలించిన పవన్ వారికి జనసేన పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. బటన్ నొక్కుడే గాని తమకు న్యాయం చేయలేదని న్యాయవాదులు తమకు జగన్ ఇచ్చిన హామీ నెరవేర్చలేదని పవన్‌కు వినతిపత్రం ఇచ్చారు. కాకినాడ రూరల్ మండలం తమ్మవరం గ్రామానికి చెందిన రైతులు తమ భూములు అభివృద్ధి పేరిట పంట భూములు లాక్కున్నారని తమ భూములు తమకు ఇవ్వాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా 5వేల మంది దయాలిసిస్ టెక్నిషియన్లు ఉన్నామని తమకు ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించాలని కోరారు. టిడ్కో ఇళ్ళకు డబ్బులు కట్టించుకుని పనికిరాని స్థలాలు ఇస్తామని ఇప్పుడు చెబుతున్నారని వాపోయారు. కాకినాడ ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర ఉన్న రైతు బజార్లో సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి అనుచరులు దౌర్జన్యానికి పాల్పడుతున్నారని రైతు బజార్ రెడ్డి బజార్‌గా చేసి నానా బాధలు పెడుతున్నారని విన్నవించుకున్నారు. జిల్లా ప్రధాన కేంద్రమైన ప్రభుత్వ హాస్పటల్లో రోగులకు సరైన సదుపాయాలు కల్పించకుండా పశువుల కంటే హీనంగా చూస్తున్నారని, సిబ్బంది, డాక్టర్ల కొరత వల్ల వైద్యం కోసం వెళ్లిన రోగులు నానా అవస్థలు పడుతున్నామని హాస్పిటల్ పనితీరుపై స్పందించాలని కోరారు. కాకినాడ గ్రామీణ నియోజక వర్గంలో కరప మండలంలో దాదాపు 5వేల పట్టాలు పంపిణీ చేశారని అయితే వంద మందికి మించి స్థలాలు ఇవ్వలేదని వాపోయారు. పట్టాలిచ్చిన వారికి స్థలాలు ఇచ్చేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి కుంభాభిషేకం వద్ద ఆలయానికి సంబంధించిన భూమిని కబ్జా చేశారని మత్స్యకారులు వినతిపత్రం సమర్పించారు. కాకినాడ రూరల్ మండలానికి చెందిన ఇంద్రపాలెం, కొవ్వాడ, చీడిగ, రామేశ్వరం గ్రామాలకు మంచినీటి సదుపాయం సక్రమంగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మొర పెట్టుకున్నారు.



గుజరాత్‌లో బిపర్జాయ్ తుఫాన్ కారణంగా కూలిన చెట్లను తొలగిస్తున్న ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది

# గుజరాత్‌లో హోంమంత్రి అమిత్‌షా పర్యటన

**అహ్మదాబాద్, జూన్ 17:** కేంద్ర హోంమంత్రి అమిత్‌షా బిపోర్జాయ్ తుపాను పీడిత ప్రాంతాల్లో పర్యటించారు. గుజరాత్‌లోని సౌరాష్ట్ర, కచ్ జిల్లాల్లో తుపాను కారణంగా భారీ విధ్వంసం జరిగిన సంగతి తెలిసిందే. అమిత్‌షా, ప్రధాని మోడీ స్వరాష్ట్రం అయిన గుజరాత్‌లో జరిగిన తుపాను బీభత్సాన్ని పరిశీలనచేసేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్వయంగా పర్యటించారు. కొన్ని ప్రాంతాలను హెలికాప్టర్‌లోవెళ్లి పరిశీలించారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో సమీక్షనిర్వహించారు. అలాగే తుపాను తీరం దాటిన జఖావు పోర్టు, మాండ్వి ప్రాంతాలను కూడా పరిశీలించారు. అలాగే లోతట్టు ప్రాంతాల వాసులను సురక్షితప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలను సందర్శించి శిబిరాల్లో తలదాచుకుంటున్న బాధితులను కూడా పరామర్శించారు. భుజ్‌లోని స్వామినారా యణ్ దేవాలయాన్ని సందర్శించి ఆహారం ఇతర అత్యవసర ఉత్పత్తులు, బాధితులకు అందుతున్న సౌకర్యాలపై ఆరాతీసారు.

కాగా తుపానుకారణంగా రాష్ట్రంలోని 1000 గ్రామాల్లో విద్యుత్ అంధకారం నెలకొన్న సంగతి తెలిసిందే. నేలకొరిగిన మహావృక్షాలతో విద్యుత్ తీగలపైపడి అంధకారం నెలకొంది. రోడ్లు భారీగా దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాలకు తుపాను ప్రభావిత వర్షపునీరు వచ్చిచేరడంతో నిర్వాసితులను ఇతర ప్రాంతాలకు తరలించాల్సి వచ్చింది.

సుమారు వెయ్యిమందికిపైగా సహాయక కార్యక్రమాల్లో పాల్గొనప్పటికీ బిపోర్జాయ్ తుపాను గుజరాత్‌ను అల్లకల్లోలానికి గురిచేసింది. ఓపక్కప్రధానిమోడీ కూడా ఉన్నతస్థాయి సమీక్షను నిర్వహించారు. హోంశాఖపరిధిలోనే ఎన్‌డిఆర్ఎఫ్ ఉన్నందున హోంమంత్రి స్వయంగా గుజరాత్‌లో తుపాను పీడితప్రాంతాలను పర్యటించి పరిస్థితిపై నివేదికను ప్రధానికి అందచేస్తారని అధికారులు వెల్లడించారు.

## ప్రొ. హరగోపాల్ సహా ఐదుగురిపై
# 'ఉపా' కేసుల ఎత్తివేత

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** ములుగు జిల్లా తాడ్వాయి పోలీసు స్టేషన్‌లో పౌర హక్కుల సంఘం నేత హరగోపాల్ సహా ఐదుగురిపై ములుగు జిల్లా తాడ్వాయి పోలీసు స్టేషన్‌లో నమోదైన చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) కింద నమోదు చేసిన కేసులను సర్కారు ఎత్తివేసింది. వీరిపై గత ఏడాది ఆగస్టులో నమోదైన కేసుల గురించి రెండు రోజుల క్రితం వెలుగు చూడడం తెలిసిందే. దీనిపై హక్కుల సంఘాలతో పాటు రాజకీయ పార్టీలు కూడా మండిపడడంతో సిఎం కెసిఆ ర్ స్పందించి ఈ కేసులను ఎత్తివేయాలని డిజిపి అంజనీ కుమార్‌ను శనివారం ఆదేశించారు. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు డిజిపి అంజనీ కుమార్ ఉపా కేసులను ఎత్తి వేయాలని ములుగు జిల్లా ఎస్‌పి గౌస్ ఆలంకు ఆదేశించారు. దీంతో ప్రొఫెసర్ హరగోపాల్ సహా 152 మందిపై కేసులు నమోదవగా వీరితో హరగోపాల్, పద్మజ షా, న్యాయవాది రఘునాథ్, గడ్డం లక్ష్మణ్, గుంటి రవీంద్రలపై ఉపా కేసులు వేశారు. ఇదే విషయాన్ని ములుగు ఎస్‌పి గౌస్ ఆలం శనివారం సాయంత్రం ములుగులో మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలో సంచలనం రేపిన ఉపా కేసుల వ్యవహారం ఎట్టకేలకు సుఖాంత మయ్యింది.

# కిడ్నాప్ కేసులో ముగ్గురి అరెస్టు

≫ గమనించి ఆ వాహనాన్ని వెంబడించగా, బైక్ పై సదరు కారు వేగాన్ని అందుకోలేకపోయారు. అంతటా సదరు విషయాన్ని ఉన్నతాధికారులకు, ఇతర జిల్లాల అధికారులకు, ఇతర బృందాలకు తెలిపి నగరమంతా అప్రమత్తం చేశారు. గాలింపు కొనసాగుతుండగా సుమారు 12.30 గంటల ప్రాంతంలో ఆనందపురం బావుకూరిపేట రోడ్డులో కల పొన్నల పాక వద్ద పోలీసు పార్టీకి సదరు నలుపురంగు ఆడి కారు తారసపడి వెంబడించారు. అదేవిధంగా కారుకు వ్యతిరేక దిశలో మరో పోలీస్ పార్టీ అయిన పద్మనాభం సిఐ ఒక వాహనములో అడ్డుగా రాగా, సదరు పోలీసు వాహనమును గుద్దకొని వెళ్లిపోవుటకు ప్రయత్నిస్తూ ఢీ కొట్టడంతో సదరు నలుపు రంగు ఆడీ కారు పక్కకు పడిపోయింది. వెంటనే అందులోని ముగురు వ్యక్తులు బయటకు వచ్చి పరుగులు తీశారు ఆ ప్రదేశాన్ని రెండు గంటలు పాటూ గాలించగా మధ్యాహ్నం 3.30 ప్రాంతంలో ఒక కిలోమీటరు దూరంలో ముళ్ల పొదలతో ఉన్న ఒక గుంతలో ఇద్దరు వ్యక్తులు గాయాలతో పడి ఉండటాన్ని గమనించిన పోలీసులు వారిని బయటకు తీసి ప్రశ్నించి వారు కోల వెంకట హేమంత్ కుమార్, వులవల రాజేష్‌గా గుర్తించారు. అంతటా మధ్యవర్తుల సమక్షములో వారి స్టేట్మెంట్‌లను రికార్డు చేసి, వారిని అధీనంలోకి తీసుకొని, ఆనందపురం పోలీసు స్టేషన్ దగ్గరలో ప్రథమ చికిత్స చేయించి, పి.ఎం.పాలెం పోలీస్ స్టేషన్‌కు తరలిచారు. సాయంత్రం 5.30 గంటలకు గన్న మణి వెంకట్ అలియాస్ జీవీ, ఎంపి కుటుంబ సభ్యులు అపోలో ఆసుపత్రి నందు చేరిన రెమ్యెల్సి రిపోర్టు ద్వారా పిఎంపాలెం పీఎస్‌లో క్రైమ్ నెంబర్ 223/23 354,324,323 రెడ్‌విత్ 120ఇ, రెడ్‌విత్ 34 ఐపీసీ అండర్ సెక్షన్ 364ఏ, 365, 452,307 ప్రకారం రాత్రి 8.30 గంటలకు ఎఫ్ఐఆర్ జారీచేసారు. గాయాలతో దొరికిన కోల వెంకట హేమంత్ కుమార్, వులవల రాజేష్‌లు ఈ కేసులో ముద్దాయిలుగా గుర్తించి అరెస్టు చేశారు. తర్వాత మూడవ ముద్దాయి రౌడీషీటర్ హేమంత్‌కుమార్‌కు బెయిల్ ఇప్పించేందుకు నగదు పుచ్చుకున్న న్యాయవాది బొమ్మిడి రాజేష్‌ను కూడా అరెస్టు చేసి రూ.86.5 లక్షలు రికవరీ చేశారు. అంతేకాకుండా నిందితుల నుంచి క్రికెట్ బ్యాట్, కత్తిని కూడా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులకు న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ కేసులో మరో నిందితుడు ఎర్లోల సాయితో పాటు మరో కొంతమంది కోసం పోలీసులు ఏడు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.

# నిప్పుల కొలిమి..

≫ నికి లభించిన సమాచారాన్ని అనుసరించి ఆయా జిల్లాల్లో సగటు ఉష్ణోగ్రతలు 43 డిగ్రీల నుంచి 44 డిగ్రీలు వరకు ఉన్నాయి.పార్వతీపురం మన్యంలో 44.8 డిగ్రీలు, విజయనగరంలో 44 డి గ్రీలు, అనకాపల్లిలో 43.9 డిగ్రీలు,అల్లూరి సీతారామరాజు 42.7 డిగ్రీలు, తూర్పుగోదావరి జిల్లాలో 42.5 డిగ్రీలు, ఏలూరులో 42.2 డిగ్రీలు, ఎన్టీఆర్‌లో 41.9 డిగ్రీలు( నందిగామలో 43.4 డిగ్రీలు,జగ్గయ్యపేటలో 43.6 డిగ్రీలు), విశాఖపట్టణంలో 41.3,గుంటూరుల 41 డిగ్రీలు, బాపట్లలో 41 డిగ్రీలు,పల్నాడులో 41 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని విజయవాడ (అమరావతి) వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలో 264 మండలాల్లో తీవ్ర వడగాలులు, 214 మండలాల్లో వడగాలులు వీచినట్లు సమాచారం.

# ఓ జంటను బలిగొన్న లారీ



మృతిచెందిన నాగరాజు, స్వాతి (ఫైల్)

≫ నంలో కుటుంబమంతా అనంతపురంకు బయలు దేరింది. వారి ద్విచక్ర వాహనం ఉరవకొండ మండలం పెన్నహోబిళం సమీపంలోని బిడ్జీ వద్దకు చేరుకోగానే ఎదరుగా వేగంగా వచ్చిన లారీ (నంబర్: ఏపీ39టి 7952) ద్విచక్రవాహానాన్ని బలంగా ఢీకొంది. దీంతో తీవ్రగాయాలతో భార్యా భర్తలు నాగరాజు, స్వాతిలు అక్కడిక్కడే ప్రాణాలువదలగా పెద్ద కొడుకు మూడేళ్ల వయసు గల హేమంత్ చేయి, కాళ్లకు తీవ్రగాయాలయ్యాయి. అయితే చిన్నకొడుకు రెండేళ్ల వయసుగల భానుప్రకాష్ మాత్రం చిన్నపాటి దెబ్బలు సైతం లేకుండా సరక్షితంగా బయటపడ్డాడు. రోడ్డు గుండా వెళ్లి కొందరు, సమీప బంధువులు గమనించి ప్రమాద విషయాన్ని 108కు సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకొని తీవ్రంగా గాయపడిన హేమంత్‌తోపాటు భానుప్రకాష్‌కు ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. హేమంత్‌కు ఇక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో వైద్యుల సూచనలమేరకు మెరుగైనచికిత్స కై 108లో జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. యుపీఎస్ సీఐ వి.హరినాథ్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదంలో మృతి చెంది ముఖాలు సైతం గుర్తుపట్టని విధంగా నుజ్జునుజ్జు అయిన భార్యాభర్తలు నాగరాజు, స్వాతి మృతదేహాలను ఉరవకొండకు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని సమీప బంధువుల నుండి పిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసి మృతదేహాలకు శవ పరీక్షల అనంతరం వారికి అప్పగించారు. కాగా ద్విచక్రవాహనాన్ని ఢీకొని ఇద్దరు మృతికి కారణమైన అనంతపురంకు చెందిన లారీ డ్రైవర్ ప్రమాదం జరిగిన వెంటనే లారీను అక్కడే వదిలేసి పరారీ అయినట్లు సమాచారం.

## వారం - వర్జ్యం

**18-6-2023 ఆదివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తి మృగశిర
అమావాస్య ఉ.08-42; మృగశిర సా.05-15
వర్జ్యం రా.02-15 ల 03-57
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** సంతోషంగా గడుస్తుంది. చర్చలు ఫలిస్తాయి. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**మిథునం:** ప్రారంభించిన పనులు పూర్తి చేస్తారు. అకస్మిక ధన లాభ సూచన.

**కర్కాటకం:** బంధు, మిత్రులను కలుసు కుంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**సింహం:** గృహ లాభ సూచనలున్నాయి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కన్య:** గృహ రుణాలు మంజూరవుతాయి. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం.

**తుల:** ఆర్థిక ఇబ్బందులు ఉంటాయి, సంయమనంతో వ్యవహరించడం మంచిది.

**వృశ్చికం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం.

**ధనుస్సు:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుం టుంది. ఉన్నతాధికారులను సందర్శిస్తారు.

**మకరం:** కుటుంబంలో మనస్పర్థలు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**కుంభం:** ఆరోగ్య సలహాలు పాటించండి. రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.

**మీనం:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించండి. సమస్యలు పరిష్కారం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:17/06/23

DAY - SINGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 183295
2nd Prize Rs.7000/- 09104
3rd Prize Rs.3500/-
07574 12134 23431 29354 31701
50195 61623 69374 81760 84731
4th Prize Rs.200/-
0839 1646 2007 2166 3526 3728 6499
7275 9508 9625
5th Prize Rs.100/-
0653 0672 1789 2284 2317 2890 7604
8544 9605 9744
6th Prize Rs.50/-
0031 1146 2138 4096 5621 6889 9094
0100 1160 2242 4175 5676 7130 9267
0210 1303 2464 4372 5792 7215 9324
0212 1320 2576 4403 5817 7403 9450
0247 1562 2604 4459 5848 7977 9656
0304 1607 2656 4540 5878 8009 9787
0348 1621 2719 4648 5955 8344 9822
0367 1678 2870 4716 5977 8376 9841
0572 1680 2888 4756 6221 8390 9967
0580 1743 3316 5023 6261 8443 9990
0764 1746 3363 5192 6381 8786
0856 1752 3668 5379 6401 8989
0995 1861 3809 5438 6494 9030
1085 2016 3916 5511 6558 9035
1087 2085 4081 5572 6655 9062

DAY - KUIL SERIES Dr No:191
1st Prize Rs.100000/- 149824
2nd Prize Rs.7000/- 49399
3rd Prize Rs.3500/-
04205 14612 17228 20450 67401
68436 81390 91214 94117 95012
4th Prize Rs.200/-
3388 4861 5257 5457 6184 6597 6958
8067 8214 9909
5th Prize Rs.100/-
0014 1384 2396 3308 4436 5324 7163
7290 7346 8489
6th Prize Rs.50/-
0061 1443 2686 4335 5827 7256 8862
0181 1446 2807 4423 5842 7264 8873
0307 1462 2908 4505 5850 7340 9134
0342 1533 3191 4588 6034 7407 9352
0380 1749 3224 4942 6198 7409 9353
0550 1770 3328 4974 6267 7572 9580
0606 2007 3350 5185 6310 7686 9583
0652 2047 3392 5522 6369 7719 9900
0673 2080 3468 5561 6498 7721 9968
0739 2125 3659 5572 6566 7764 9995
0837 2367 3749 5591 6649 7939
0974 2498 3858 5612 6714 8042
1093 2514 3918 5685 6773 8337
1128 2532 3923 5713 7086 8586
1315 2578 4254 5793 7114 8676

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:17/06/23

DAY - ROSA SERIES Dr No:191
1st Prize Rs.100000/- 588683
2nd Prize Rs.7000/- 91133
3rd Prize Rs.3500/-
11468 28039 54728 59326 59728
65195 89396 93225 94602 96963
4th Prize Rs.200/-
0453 0697 0994 1392 1599 1920 3483
5917 7324 9186
5th Prize Rs.100/-
0466 0848 1603 2525 3120 3704 5048
5676 6261 7101
6th Prize Rs.50/-
0320 2804 3869 4535 6136 7632 8941
0414 2814 3875 4607 6244 7636 9070
0489 2867 3888 4618 6420 7776 9333
0537 2906 3980 4787 6471 7928 9381
0761 2940 3992 4904 6939 7965 9440
0782 2951 4097 4948 6955 7969 9485
1046 2974 4202 4977 6996 8037 9669
1370 3210 4245 5036 7207 8241 9852
1594 3319 4272 5260 7335 8387 9883
1794 3386 4286 5339 7512 8474 9899
1836 3427 4287 5512 7534 8486
1861 3671 4305 5622 7579 8534
1897 3787 4362 5811 7587 8741
2611 3825 4405 5997 7615 8749
2662 3867 4474 6077 7627 8853

DAY - DEAR SERIES Dr No:191
1st Prize Rs.100000/- 178372
2nd Prize Rs.7000/- 31257
3rd Prize Rs.3500/-
13963 29831 36762 42951 49011
50503 70596 76235 82093 85738
4th Prize Rs.200/-
0111 1148 1434 1625 3086 5203 5959
6897 6973 8621
5th Prize Rs.100/-
1113 1602 2211 4606 4640 5343 5579
6450 7663 8443
6th Prize Rs.50/-
0143 1964 3917 4970 6296 8076 9251
0339 2169 3999 5021 6306 8307 9253
0531 2195 4060 5256 6321 8463 9310
0639 2276 4156 5380 6323 8589 9330
0709 2558 4244 5485 6705 8594 9699
0847 2753 4286 5610 6916 8640 9759
1117 2839 4287 5639 7136 8649 9846
1194 3027 4290 5658 7147 8658 9904
1213 3037 4335 5776 7342 8669 9918
1449 3313 4413 5792 7365 8850 9926
1490 3482 4654 6115 7503 8868
1537 3592 4716 6156 7967 8989
1621 3713 4725 6184 7974 9015
1698 3788 4726 6214 8011 9056
1720 3793 4749 6240 8065 9181

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:17/06/23

DAY - THANGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 368159
2nd Prize Rs.7000/- 98218
3rd Prize Rs.3500/-
30856 33566 40791 58093 62309
65914 76743 79136 87166 97397
4th Prize Rs.200/-
1736 2432 2516 3003 3670 4543 5895
6210 6636 9620
5th Prize Rs.100/-
3574 4553 5594 5716 6494 6618 8694
8966 9652 9761
6th Prize Rs.50/-
0008 1705 2924 4637 5781 7359 9089
0046 1942 3069 4726 5870 7611 9096
0242 1979 3120 4737 5875 7853 9124
0628 2088 3147 4785 6088 8060 9152
0671 2089 3221 4850 6192 8114 9284
0683 2140 3451 4893 6301 8253 9485
0827 2265 3524 4896 6318 8463 9521
1026 2352 3570 5013 6581 8543 9567
1079 2454 3619 5136 6601 8566 9869
1162 2498 3746 5233 6611 8684 9924
1359 2663 4069 5306 6971 8719
1457 2669 4171 5628 6972 8793
1477 2717 4289 5696 7196 8817
1492 2719 4424 5699 7242 8948
1604 2726 4617 5712 7344 9068

DAY - VAIRAM SERIES Dr No:50
1st Prize Rs.50000/- 432967
2nd Prize Rs.7000/- 72538
3rd Prize Rs.3500/-
06516 15576 16942 20453 33098
54446 64283 69118 70666 71096
4th Prize Rs.200/-
0547 0918 2195 2527 4261 4874 5090
5409 7675 9990
5th Prize Rs.100/-
0690 0738 1849 3456 4079 4248 5042
6621 8224 8602
6th Prize Rs.50/-
0029 1634 3021 4640 5775 7684 9237
0059 1727 3257 4684 5922 7707 9428
0073 1734 3603 4734 6116 7945 9513
0336 1861 3640 4794 6204 7970 9539
0388 1929 3648 4818 6216 7975 9598
0457 2191 3707 4838 6220 8001 9763
0649 2201 3730 4882 6334 8150 9773
0878 2382 3739 4914 6389 8174 9815
1120 2470 3754 4988 6637 8373 9824
1145 2472 4014 5057 6773 8451 9976
1289 2475 4131 5228 6838 8533
1300 2622 4265 5326 7130 8687
1387 2653 4373 5492 7242 8732
1578 2720 4382 5506 7255 8870
1585 3009 4562 5586 7543 8907

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:17/06/23

DAY - NALLANERAM SERIES Dr No:191
1st Prize Rs.50000/- 728437
2nd Prize Rs.7000/- 44954
3rd Prize Rs.3500/-
03406 12881 17692 17825 20617
26802 29406 83949 86169 94607
4th Prize Rs.200/-
1459 2300 2623 3110 4353 5914 6641
7395 9493 9815
5th Prize Rs.100/-
0110 0137 1219 1909 4341 5375 5405
6347 7879 8064
6th Prize Rs.50/-
0062 1067 2511 3900 5364 7409 8709
0095 1379 2599 4081 5442 7413 8711
0113 1395 2608 4234 5611 7427 9058
0196 1506 2772 4288 6047 7434 9083
0205 1660 2842 4600 6202 7628 9250
0285 1771 2948 4754 6358 7637 9310
0388 1924 2965 4841 6517 7738 9390
0429 2042 2980 4926 6647 7819 9549
0456 2046 2999 4950 6784 7834 9937
0505 2063 3111 5175 6840 8132 9944
0567 2193 3199 5192 6852 8181
0608 2203 3418 5246 6876 8235
0695 2298 3429 5260 7132 8361
0900 2311 3458 5301 7189 8670
0966 2473 3832 5342 7280 8697

DAY - MANI SERIES Dr No:50
1st Prize Rs.50000/- 234610
2nd Prize Rs.7000/- 42693
3rd Prize Rs.3500/-
01094 29346 32825 33324 35221
66492 73154 76721 82094 82191
4th Prize Rs.200/-
0323 0644 0846 0943 3234 6410 7039
8083 8095 8610
5th Prize Rs.100/-
1238 1827 2801 3105 4405 4792 5334
7181 8570 9998
6th Prize Rs.50/-
0083 1327 2458 4490 5739 7339 9334
0243 1475 2468 4520 5797 7365 9412
0288 1485 2552 4556 5902 7440 9424
0297 1607 2579 4643 6151 7465 9502
0310 1610 2800 4771 6183 7557 9525
0360 1674 2895 4817 6359 7631 9573
0547 1726 3371 4956 6412 7650 9602
0710 1916 3448 4977 6418 7849 9611
0745 1942 3473 5030 6480 7925 9615
0786 2028 3727 5045 6568 8252 9673
0849 2049 3841 5203 6793 8443
0974 2257 4093 5255 6950 8897
1144 2312 4187 5464 7030 8921
1251 2393 4190 5556 7222 9039
1256 2399 4384 5560 7315 9168

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:17/06/23

DAY - KUMARAN SERIES Dr No:191
1st Prize Rs.50000/- 167534
2nd Prize Rs.7000/- 59827
3rd Prize Rs.3500/-
14755 31402 40086 58697 79411
84313 84618 87797 89379 93698
4th Prize Rs.200/-
0403 1116 1895 2522 4595 4771 7331
7892 9649 9892
5th Prize Rs.100/-
2216 3344 4221 5465 5511 6598 7956
8172 8317 9850
6th Prize Rs.50/-
0050 1668 2964 4668 6047 7530 9437
0085 1723 3155 4687 6075 7559 9461
0316 1791 3245 4810 6168 7590 9697
0424 1818 3744 4815 6210 7933 9706
0515 1854 3793 4817 6389 8124 9712
0554 1915 3911 4833 6443 8164 9745
0635 1932 4049 4850 6568 8388 9802
0732 1948 4104 4895 6748 8764 9822
0860 1954 4451 5479 6946 8884 9933
1271 1960 4512 5565 7189 8909 9941
1281 2321 4525 5839 7294 8938
1322 2550 4541 5935 7304 8964
1403 2610 4582 5936 7436 8977
1559 2741 4623 5963 7481 9314
1633 2791 4665 5967 7516 9371

DAY - VISHNU SERIES Dr No:191
1st Prize Rs.50000/- 956784
2nd Prize Rs.7000/- 43689
3rd Prize Rs.3500/-
09353 33634 40404 61802 61884
71053 74329 76542 90368 98420
4th Prize Rs.200/-
2560 2575 4012 4452 4809 5100 5167
5667 9355 9990
5th Prize Rs.100/-
0617 2406 2656 3312 4229 4399 4450
5235 8435 8603
6th Prize Rs.50/-
0019 1353 3230 4501 6041 7092 9013
0156 1419 3398 4519 6065 7179 9219
0180 1636 3469 4680 6097 7270 9324
0278 1686 3486 4744 6172 7668 9423
0328 1888 3512 4760 6248 7739 9497
0600 2145 3543 4898 6260 7893 9511
0638 2224 3594 5014 6263 7993 9544
0716 2389 3660 5433 6308 8117 9749
0860 2450 3990 5580 6328 8353 9786
0926 2692 4020 5585 6359 8579 9805
0932 2772 4116 5590 6458 8625
1082 2788 4132 5658 6656 8639
1091 2815 4156 5788 6897 8741
1233 2834 4183 5869 7022 8917
1346 3029 4226 6034 7041 8977

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:17/06/23

SWARNALAXMI SERIES Dr No:191
1st Prize Rs.50000/- 735709
2nd Prize Rs.7000/- 68117
3rd Prize Rs.3500/-
13351 24942 35499 46574 57490
68537 68959 79748 81334 92402
4th Prize Rs.200/-
0064 0140 0544 2098 5601 7286 7422
8424 8487 9363
5th Prize Rs.100/-
0321 2577 2982 3085 3262 4228 5574
7584 7764 9100
6th Prize Rs.50/-
0006 1004 2172 4141 6109 7836 9104
0070 1007 2279 4529 6205 7909 9410
0080 1101 2565 4615 6269 7985 9444
0087 1177 2584 4697 6359 8016 9497
0408 1192 3182 4769 6433 8056 9554
0411 1285 3265 4884 6468 8118 9660
0431 1522 3357 4901 6535 8338 9701
0515 1559 3596 5003 6928 8482 9750
0642 1655 3760 5036 7163 8709 9879
0791 1656 3863 5184 7174 8743 9990
0802 1719 3914 5284 7436 8822
0818 1738 3993 5696 7504 8862
0819 1764 4010 5759 7538 8922
0887 1844 4066 5889 7719 8950
0910 1974 4096 6098 7743 9067

DAY - LION SERIES Dr No:50
1st Prize Rs.50000/- 612288
2nd Prize Rs.7000/- 45338
3rd Prize Rs.3500/-
12722 23646 34810 45790 56925
67332 67966 78774 89230 91448
4th Prize Rs.200/-
1398 1940 4759 5238 7330 8066 8731
8796 8880 9891
5th Prize Rs.100/-
0256 1603 2668 5154 6771 6965 8060
8491 9312 9629
6th Prize Rs.50/-
0004 1807 3069 5285 6680 8546 9190
0331 1942 3383 5422 6748 8568 9229
0392 1948 3437 5453 6812 8586 9332
0398 1966 3704 5554 6907 8666 9372
0401 2105 3786 5596 6993 8677 9472
0521 2140 3787 5785 7089 8827 9515
0636 2284 3993 5806 7196 8904 9709
0659 2308 4160 5890 7565 8953 9790
0693 2476 4372 5914 7764 8965 9862
0972 2520 4431 6080 7828 8985 9974
1007 2673 4587 6235 7847 8986
1157 2714 4630 6390 8159 8990
1362 2782 4742 6417 8247 9037
1567 2884 5040 6435 8259 9061
1803 2971 5160 6530 8316 9152

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ : fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
18-6-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 138, పేజీలు : 10+4 వెల : 8.00


భారీ వర్షాలతో అసోం అతలాకుతలం 5లో

ఒడిశా రైలు దుర్ఘటనలో 291కి పెరిగిన మృతులు



# నిప్పుల కొలిమి..

## మృగశిర కార్తెలోనూ మండుతున్న ఎండలు

## మరో రెండు రోజులు వడగాడ్పులే

**విజయవాడ,జూన్17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నిప్పుల కొలిమి మాదిరిగా మండు తుంది.దాదాపు వేడిసెగలతో ప్రజలు అల్లాడు తున్నారు.ఉదయం ఏడుగంటల సమయం నుంచి వేడిసెగలు ప్రజలను అల్లాడిస్తున్నాయి.సాధారణంగా రోహిణి కార్తెలో ఎండలు తీవ్రంగా ఉంటాయి. ఈ ఏడాది అందుకు భిన్నంగా మృగశిర కార్తె దాటుతున్నా, ఎండల వేడిమి వదిలిపెట్టడం లేదు. మరో రెండు రోజులు ఈ పరిస్థితులు కొనసాగుతాయని,ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఎవ్వరు బయటకు రావొద్దంటున్నారు.తీవ్ర స్థాయిలో ఉన్న ఎండలు ఉండటంతో జనం భరించలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉక్కపోత, చెమటలతో ప్రజలు బాధపడుతున్నారు.ఏసీల్లో సైతం ప్రజలకు ఉపశమనం లభించని పరిస్థితి ఉంది.పలువురు ఎండల తీవ్రతకు గతంలో ఎన్నడులేని తీవ్ర స్దాయిలో సన్‌బర్న్ (ఎండమచ్చలు)తో ఇబ్బంది పడుతున్నారు.పలువురు గాడ్పులకు గురై ఆస్పత్రులు పాలవుతున్నారు.వేసవిలో ఇప్పటికే బడులు ఆరంభం కావడంతో విద్యార్థులు ఎండలకు ఇబ్బంది పడుతున్నారు.ఎండలు తగ్గేవరకు బడులకు సెలవులు ఇవ్వాలని తల్లిదండ్రులు కొరుతున్నారు. విజయవాడ(అమరావతి) కేంద్రం తెలిపిన సమాచారాన్ని అనుసరించి మరో రెండు రోజులు వడగాడ్పులుంటాయి.అయితే నేటి సాయంత్రా నికి రాయలసీమ జిల్లాలో మాత్రం వాతావరణంలో మార్పు కన్పించే అవకాశం ఉంది.వాతావరణ చల్లబడి వాన జల్లులు పడే అవకాశం ఉంది.వాతావరణ శాఖాధికారులు ఆదేశాలను అనుసరించి ఈ నెల 19 నుంచి 21వ తేది వరకు రాయలసీమ, కర్ణాటక, తమిళ నాడు, కేరళలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయి. లభించిన సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో శనివారం సాయంత్రా ≫2



శనివారం హైదరాబాద్‌లోని దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడెమీలో ఫ్లయింగ్ ఆఫీసర్లకు వింగ్స్‌ను ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# మన వాయుసేన 'తేజో'మయం

### దేశ రక్షణ వ్యవస్థలో కీలకం
### ఆత్మనిర్భర్ భారత్‌కు ప్రతిబింబం
### ప్రశంసించిన రాష్ట్రపతి ముర్ము
### దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడెమీ గ్రాడ్యుయేషన్ పెరేడ్‌కు ముఖ్యఅతిథిగా హాజరు

**హైదరాబాద్, జూన్ 17 ప్రభాతవార్త:** దేశ రక్షణ ప్రకృతి వైపరీత్యాలు సందర్భంగా భారతీయ వాయుసేన ప్రశంసనీయమైన పాత్రను పోషిస్తోం దని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. 1948, 1965, 1971 యుద్ధాలుతో పాటుగా కార్గిల్ సంక్లిష్ట సమయంలో ప్రదర్శించిన ధైర్య సాహసాలు ఇందుకు నిదర్శనమని కొనియా డారు. పైలట్‌లుగా గ్రౌండ్‌డ్యూటీ ఆఫీసర్ లుగా మహిళలు ఉన్నతమైన సేవలు అందిస్తు ≫2

# పేద విద్యార్థులకు విదేశీ విద్య



## ● ప్రభుత్వ ఖర్చుతో అందిస్తామన్న సిఎం జగన్ ● ఈ పథకంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ● ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఇబిసి, కాపు విద్యార్థులకు విదేశీ విద్యాదీవెన ● టాప్ 100 విశ్వవిద్యాలయాల్లో సీట్లు సాధించిన వారికి పూర్తి ఫీజు రీ-యింబర్స్‌మెంట్

**విజయవాడ,జూన్17,ప్రభాతవార్తప్రతినిధి:** పేద,సామాన్య,మధ్య తరగతి విద్యార్థులకు వారి ప్రతిభ ఆధారంగా విదేశీ విద్యను ప్రభుత్వ ఖర్చుతో అందిస్తోంది. ఇప్పటికే జగనన్న విద్యాదీవెన కార్య క్రమం కింద పలువురు ఈ సదుపాయాన్ని సద్విని యోగంచేస్తున్నారు. ఉన్నతవర్గాలకు చెందిన వారితోపాటు పేద కుటుంబాలకు చెందిన విద్యా ర్థులు విదేశీ విద్యను అందించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి స్పష్టం చేసారు. పలు సమీక్షల్లో, సందర్భాల్లో ఈ పథకం గురించి విద్యార్థులందరికి అవగాహన కల్పించాలని సిఎం జగన్ ఆదేశించారు.తాజాగా ఈ పథకం గురించి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. ఆయన ఆదేశాలకు అనుగుణంగా జగనన్న విద్యాదీవెన కింద ఆర్థిక సహాయం పొందేందుకు అరుహ్లైన విద్యార్థులనుంచి ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఈ పథకం కింద ప్రపంచంలో టాప్ 200లోపు క్యూఎస్ వరల్డ్ ర్యాంకుల్లో ఉన్న విదేశీ విద్యాలయాలు/ విద్యాసంస్థల్లో పీజీ, పీహెచ్‌డీ, ఎంబిబిఎస్ అభ్యసించాలనుకునే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఇబిసి,కాపు విద్యార్దులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తోంది.

ఈ వర్గాలకు చెందిన 35 ఏళ్లలోపువారు జగనన్న విద్యాదీవెన దరఖాస్తు చేసుకోవచ్చునని ప్రభుత్వం స్పష్టం చేసింది.రాష్ట్ర విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీపడే విధంగా అంతర్జాతీయ విద్యా ప్రమాణాలకు అనుగుణంగా వారిని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో 'జగనన్న విదేశీ దీవెన' పథకాన్ని నూతన మార్గదర్శకాలతో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిం దని సిఎం జగన్మోహనరెడ్డి అమలు చేస్తున్నదని స్పష్టం చేసారు. ఇందుకు సంబంధించి ఆయన విద్యాశాఖ, రాష్ట్ర సాంఘీక సంక్షేమ,మైనార్టీ, బీసీ, ఇబిసి సంక్షేమశాఖ అధికార యంత్రాంగానికి కీలకా దేశాలు ఇచ్చారు.క్యూఎస్ ర్యాకింగ్ పొందిన 200 ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో సీట్లు సాధించిన నిరుపేద విద్యార్థులు అందరికి ఈ పథకం వర్తిస్తుందన్నారు.

అయితే టాప్ 100 విశ్వవిద్యాలయాల్లో సీట్లు సాధించిన వారికి పూర్తి ఫీజు రీ-ఎంబర్‌మెంట్ చేయడం జరుగుతుందన్నారు.100 పైబడి 200 ర్యాకింగ్‌లో ఉన్న విద్యాలయాల్లో సీట్లు పొందిన విద్యార్థులకు రూ.50లక్షలవరకు ఫీజు రీ-ఎంబర్స్ మెంట్ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అపరిమితంగా సంతృప్తికరస్థాయిలో అర్హులు అంద రికి ఈ పథకం వర్తించే విధంగా మార్గదర్శకాలను రూపొందించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి., మైనారిటీలతో పాటు అగ్రవ ర్ణాల నిరుపేద విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని వర్తింపచేస్తున్నామని మంత్రి తెలిపారు. గతంలో ఈ పథకం అమలుకు ఆధాయ పరిమితి రూ.6.00 లక్షలుగా ఉండేదన్నారు. ఆ పరిమితిని తమ ప్రభుత్వం రూ.8.00 లక్షలకు పెంపు చేయడం జరిగిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వ విదేశీ విద్యా పథకం అమల్లో పలు లోపాలు విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ విచారణలో బహిర్గత మైనట్లు సిఎం జగన్ తెలిపారు.. గత ప్రభుత్వ హయాంలో విదేశీ విద్యా పథకం అమల్లో పలు లోపాలు ఉన్నట్లు విజిలెన్సు అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ విచారణలో గుర్తించడం జరిగిందని ముఖ్య మంత్రి జగన్ తెలిపారు. లబ్దిదారుల ఎంపికలో ఆదాయ పరిమితిని పాటించకపోవడం, ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే ఈ పథకం వర్తింపు అనే నిబంధనను ఉల్లంఘించడం, అధీకృత సంస్థకు సమాచారం ఇవ్వకుండానే కొందరు విద్యా ర్థులు చదువుతున్న విశ్వ విద్యాలయా లను, వెళ్లాల్సిన దేశాలను కూడా మార్చు ≫2

# కిడ్నాప్ కేసులో ముగ్గురి అరెస్టు

### 14 రోజుల రిమాండ్, మిగిలిన నిందితుల వేటలో పోలీసులు

**విశాఖ క్రైమ్, జూన్ 17, ప్రభాతవార్త:** విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ సతీమణి, కుమారుడుతో పాటు వైఎస్సార్సీ నేత, ప్రముఖ ఆడిటర్ జీవీ కిడ్నాప్‌ఘటన రాష్ట్రంలో తీవ్ర సంచలనం రేపింది. ఎంపీ కుటుంబమే టార్గెట్‌గా దుండగులు జైల్లోనే కిడ్నాప్‌నకు వ్యూహం రచించినట్లు తెలుస్తోంది. మొత్తానికి విశాఖలో సంచలనం సృష్టించిన ఎంపీ కుటుంబీకుల కిడ్నాప్ కేసును పోలీసులు చాక చక్యంతో ఛేదించి కిడ్నాప్ కథను సుఖాంతం చేసిన సంగతి తెలిసిందే. అంతా పథకం ప్రకారమే రౌడీ షీటర్ హేమంత్ కిడ్నాప్‌కు రూపకల్పన చేసినట్టు దర్యాప్తులో తేలింది.

**ముగ్గురు అరెస్ట్.. 14 రోజుల రిమాండ్**

విశాఖ ఎంపి ఎంవీవీ సత్యనారాయణ కుటుంబీ కుల కిడ్నాప్ కేసును విశాఖ పోలీసులు అత్యంత చాకచక్యంగా గంటల వ్యవధిలోనే చేధించిన నింది తులను కటకటాల వెనక్కి నెట్టారు. ఈనెల 15వ తారీఖు తెల్లవారుజామున విశాఖ ఎంపి ఎంవీవీ సత్యనారాయణ నగర పోలీస్ కమిషనర్ డా. సి.యం.త్రివిక్రమ వర్మకి ఫోన్ కాల్ చేసి గన్న మణి వెంకట్ అలియాస్ జివిను ఎవరో కిడ్నాప్ చేసినట్లు తనకు అనిపిస్తుందని తెలిపారు. తనకు జీవీ ఫోన్ చేయగా పొంతనలేని సమాధానాలు చెబుతున్నాడాని అనుమానం కలిగి తమకు ఫోన్ చేసానని తెపారు. తక్షణమే సిపీ త్రివిక్రమ వర్మ డిసిపిలు విద్యాసాగర్‌నాయుడు, ఆనంద రెడ్డి, నాగన్న, సిటీటాస్క్ ఫోర్స్‌లతో పలు బృందాలను ఏర్పాటు చేసి నగరమంతా జల్లెడ పడుతూ నగర పరిధిలో ఉన్న అందరు క్రిమినల్స్‌నూ తనిఖీ చేయమని స్టేషన్ ఇన్స్పెక్టర్లను అదేశించారు. సిపి సి.యం.త్రివిక్రమ వర్మ నగరంతో సరిహద్దు గల జిల్లాల ఎస్పీలతో మాట్లాడి విషయం తెలియజేసి అప్రమత్తం చేశారు.

అదేవిధంగా నగర శివార్లతోనూ, ఇతర జిల్లాల సరి హద్దులలోనూ చెక్ పోస్టులను ఏర్పాటు చేసి క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. పోలీసు సాంకేతికతను వినియోగించి గన్న మణివెంకట్‌ను రుషికొండ వద్ద ఎంపి నివాస పరిసర ప్రాంతాలలో ఉన్నట్లు గమ నించి ఆ చుట్టుపక్కల ప్రాంతాలలో మరింత పరిశీ లిస్తుండగా ఉదయం సుమారు 10.30 గంటల ప్రాంతంలో రుషికొండ నుండి ఆనందపురం వైపు వెళ్లే రహదారిలో ఒక నలుపు రంగు ఆడి కారు అతి వేగంతో వెళ్లడం పోలీసులు ≫2

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

## రాష్ట్ర మంత్రి ఉషాశ్రీ చరణ్

### ఘనంగా జగనన్న ఆణిముత్యాలు జిల్లా స్థాయి ప్రతిభా పురస్కార ప్రదానోత్సవం



పురస్కారాలను అంజదేస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్, జిల్లా కలెక్టర్ గౌతమి, ఇతర ప్రజా ప్రతినిధులు

**అనంతపురం న్యూటౌన్, జూన్ 17 ప్రభాతవార్త :** అనంతపురంజిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నగరంలోని కెఎస్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో శనివారం జగనన్న ఆణిముత్యాలు జిల్లా స్థాయి ప్రతిభా పురస్కార ప్రధానోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్, ఆత్మీయ అతిథులుగా జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ యం.గౌతమి, గౌరవ అతిథులుగా జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, సభాధ్యక్షులుగా అనంతపురం నగర కార్పోరేషన్ మేయర్ వసీం, విశిష్ట అతిథులుగా శాసనమండలి సభ్యురాలు మంగమ్మ, రాష్ట్ర ఉర్దు అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్, రాష్ట్ర నాటక అకాడమీ చైర్‌పర్సన్ హరిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్, ఎల్‌ఎం ఉమాదేవి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి, రజక కార్పోరేషన్ చైర్మన్ రంగన్నలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యధికప్రాధాన్యతను ఇస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పిల్లలకు బంగారు బాట వేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక కార్యక్రమాలను అమలుచేస్తున్నట్లు తెలిపారు.

జిల్లా కలెక్టర్ యం.గౌతమి మాట్లాడుతూ.. జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం విద్యార్థులకు వరం లాంటిదని పేర్కొన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్య వ్యవస్థను పటిష్టం చేసి అనేక పథకాలను ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థులు ఇదే స్ఫూర్తితో బాగా చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను ప్రోత్స హిస్తున్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పదో తరగతి టాపర్లు 23 మందికాగా, ఇంటర్మీడియెట్‌లో 18 మంది టాపర్‌గా నిలిచారని తెలిపారు. ఇందులో మేనేజ్‌మెంట్ పాఠశాలలకు సంబంధించి జిల్లా ప్రథమస్థాయిగా నిలిచిన ఏడుమంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.50వేలచొప్పున, ద్వితీయ స్థానం 8 మందికి ఒక్కొక్కరికి రూ.30వేలు, అలాగే తృతీయ స్థానం 8 మందికి 15వేల చొప్పున, ఇంటర్మీడియేట్ 18 మందికి ఒక్కొక్కరికి రూ.50వేలచొప్పున జిల్లా స్థాయి ప్రతిభా పుర స్కార ప్రధానం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా ≫2



వినతులు పరిశీలిస్తున్న పవన్ కల్యాణ్

## పవన్ 'జనవాణి'కి

# వినతుల వెల్లువ

### జయలక్ష్మి బ్యాంకు బాధితులకు న్యాయం చేయాలని వేడికోలు

**కాకినాడ బ్యూరో/సిటీ, జూన్ 17,ప్రభాతవార్త :** జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కొణిదెల పవన్ కల్యాణ్ ఈనెల 14వ తేదీ నుండి చేపట్టిన వారాహి యాత్రలో భాగంగా శుక్రవారం రాత్రి కాకినాడ జిల్లా కాకినాడలోని హెలికాన్ టైమ్స్ (ముత్తాక్లబ్)కు చేరుకుని బస చేశారు. శనివారం ఉదయం ముఖ్య నాయకులు, మేధావులతో సమావేశం నిర్వహిం చారు. అనంతరం నిర్వహించిన జనవాణి కార్యక్ర మంలో పలు సమస్యలతో ప్రజలు వెల్లువెత్తారు. 15 వందల కోట్లు కొల్లగొట్టి తమను వీధి పాలు చేశారని జయలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకు డిపాజిట్ దారులు న్యాయం చేయమని కోరారు. సంవత్స రాలుగా పెంక్షన్ వస్తుంటే తన పెంక్షన్ విద్యుత్ బిల్లు సాకుగా చూపించి తీసివేశారని రూరల్ మండలం స్వామినగర్‌కు చెందిన దివ్యాం గుడు అతని తల్లి పవన్ కల్యాణ్ వద్ద ≫2

# ఓ జంటను బలిగొన్న లారీ

### పెన్నహోబిళంవద్ద ఘటన
### మూడేళ్ల కొడుక్కి తీవ్రగాయాలు
### బతికి బయటపడిన రెండేళ్ల కొడుకు

**ఉరవకొండ, జూన్ 17 ప్రభాతవార్త:** ఘోర రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు మంగలి నాగరాజు (26), స్వాతి (20) దుర్మరణం చెందగా మూడేళ్ల వయసుగల పెద్దకొడుకు హేమంత్ తీవ్రంగా గాయ పడగా రెండేళ్ల వయసుగల చిన్న కొడుకు భాను ప్రకాష్ సురక్షితంగా బయటపడిన హృదయ విదా రక ఘటన అనంతపురం జిల్లా ఉరవకొండ మండల పరిధిలోని పెన్నహోబిళం కొత్త బిడ్జీవద్ద చోటు చేసుకుంది. శనివారం ఉదయం 6 గంటల సమయంలో జరిగిన కలిచివేసే ఈ ఘటనకు సంబంధించి పోలీసులు, మృతుల బంధువులు తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే...

జిల్లా కేంద్రం అనంతపురంలోని రామ్‌నగర్‌కు చెందిన మంగలి నాగరాజు కులవృత్తిద్వారా జీవనం సాగిస్తున్నాడు. భార్య పుట్టినూరు కణేకల్లులో ఈనెల 14వ తేదీన జరిగిన దేవరకు కుటుంబ మంతావచ్చారు. దేవరలో పాల్గొని సంతో షంగా శనివారం ఉదయం ద్విచక్ర వాహ ≫2

# జలవనరుల నిర్వహణలో మూడో ఉత్తమ రాష్ట్రం ఎపి



జలనిర్వహణలో సాధించిన అవార్డులతో అధికారులు

**విజయవాడ, జూలై17.ప్రభాతవార్తప్రతినిధి:** జలవనరుల నిర్వాహణలో దేశంలో మూడో ఉత్తమ రాష్ట్రంగా ఎపి నిలించిందన్నారు.నీటి నిర్వహణ సంరక్షణలో చాగలమర్రి కస్తూర్బా పాఠశాలకు రెండవ బహుమతి దక్కింది. నాలుగో జాతీయ నీటి అవార్డుల ప్రధానోత్సవం శనివారం ఢిల్లీలో జరిగింది. అవార్డులను భారత ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్ ప్రధానం చేసారు. ఎపి తరపున జలవనరుల శాఖ ప్రిన్సిపల్ శశిభూషణ్ ఈ అవార్డులను అందుకున్నారు.జలవనరుల నిర్వహణలో ఉత్తమ రాష్ట్రంగా మొదటి బహుమతి మధ్యప్రదేశ్ అందుకుంది.ఉత్తమ జిల్లాల్లో ఆదిలాబాద్ జిల్లా మూడవ అవార్డు గెలుచుకుంది. గ్రామ పంచాయతీ కేటగిరిలో దేశంలో ఉత్తమ గ్రామ పంచాయతీగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జగన్నాధపురం గ్రామానికి అవార్డు దక్కింది.హైదారాబాద్‌లోని మౌలనా అజాద్ నేషనల్ ఉర్దూ రెండవ అవార్డు దక్కించుకుంది.ఉత్తమ పరిశ్రమగా తిరుపతిలోని సీసీఐ ఇండియా లిమిటెడ్‌గా మూడవ బహుమతి వచ్చింది.

రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులను నియంత్రించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తిరుపతిరావు కమిటీని 2017లో నియమించింది.కమిటీ తన నివేదికను రెండు సంవత్సరాల తరువాత అంటే తన ప్రతిపాదనలను సిద్ధం చేసింది. అయితే కమిటీ ప్రతిపాదనలు ప్రైవేటుస్కూల్స్ యాజమాన్యాలకు అనుకూలంగా ఉన్నాయని స్కూల్‌పేరెంట్స్ ఆరోపించారు. దీనిపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో కమిటీ నివేదికను సమర్పించడానికి కాలపరిమితిని రెండు,మూడుసార్లు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.అయితే ప్రభుత్వం ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ నివేదికలోని ప్రతిపాదనలపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో తిరుపతిరావు కమిటీ ఏర్పాటైన దగ్గర నుంచి కూడా ప్రైవేటుస్కూల్స్




ప్రతిఏడాది కనీసం10శాతంకు తగ్గకుండా ఫీజులను పెంచుతూనే ఉన్నారు.ఈఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో కూడా ఫీజులను ఇప్పటికే పెంచేశారు. పెంచిన ఫీజులను చెల్లించాలని పేర్కొంటూస్కూల్ యాజమాన్యాలు ఇప్పటికే విద్యార్థుల తల్లిదండ్రులకు ఎస్ఎంఎస్‌లను పంపిస్తున్నాయి. తమ పిల్లలను ప్రైవేటు స్కూల్స్‌లో వేయకతప్పడం లేదని కానీ ఇక్కడ సౌకర్యాలు లేకున్నప్పటికీ ఫీజులు మాత్రం విపరీతంగా వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణకు సరైన మార్గదర్శకాలను జారీ చేసి ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఫీజుల భారంతో అల్లాడుతున్న విద్యార్థులు

**నాగమణీంద్ర పల్లాపు**

తెలంగాణ రాష్ట్రంలో జూన్ 1 నుంచి 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభమైంది. 1 నుంచి జూనియర్ కాలేజీలు ప్రారంభం కాగా.. జూన్ 12 నుంచి పాఠశాలలు ప్రారంభం అయ్యాయి. డిగ్రీ కాలేజీలు, యూనివర్సిటీలు కూడా ప్రారంభమయ్యాయి. అయితే విద్యా సంవత్సరం ప్రారంభం కాగానే విద్యా సంస్థల యాజమాన్యాలు మొదటి అడిగేది ఫీజులు. ఫీజులు చెల్లిస్తేనే కాలేజీలు, స్కూల్స్‌కి రావాలంటున్నారు. కొన్ని ప్రైవేటు స్కూల్స్ అయితే ఈ ఏడాది ఫీజు చెల్లించకపోతే విద్యార్థులు బుక్స్, నోట్‌బుక్స్ కూడా ఇవ్వకుండా ఆపిన సందర్భాలను కూడా చూశాము. ఇక ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు అయితే ఫీజు చెల్లించకపోతే కాలేజీకి రావద్దని ఖరాఖండిగా చెప్పేశాయి. దీంతో చేసేది లేక విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజులో కొంత మేరకు చెల్లించి మిగిలిన ఫీజు తరువాత చెల్లిస్తామని బ్రతిమిలాడుకుంటే కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను కాలేజీలకు అనుమతిస్తున్నాయి. ఇక రాష్ట్రంలోని ప్రైవేటు డిగ్రీ, ఇంజనీరింగ్ కాలేజీలకు చెందిన యాజమాన్యాలు అయితే ఏకంగా విద్యార్థులు ఫీజులు చెల్లించాల్సిందేనని స్పష్టం చేశాయి. అయితే విద్యార్థులు అయినా ఫీజులు చెల్లించాలని.. లేకపోతే ప్రభుత్వం నుంచి రావల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల అయినా చేయాలని స్పష్టం చేస్తున్నాయి. తమకు ఫీజులు ఏదో రూపంలో వస్తేనే విద్యార్థులకు వారి సర్టిఫికెట్స్‌ను జారీ చేస్తామని చెబుతున్నాయి. తమకు ఫీజుల రూపంలో డబ్బులు రాకపోతే వారికి ఇవ్వాల్సిన ఒరిజినల్ సర్టిఫికెట్స్‌ను ఇవ్వబోమని కేజీ టు పీజీ జేఏసీ నేతలు స్పష్టం చేశారు. ఇప్పటి వరకు 2020లో బకాయిలతోపాటు 2021 బకాయిలు అలాగే 2022 బకాయిలను కూడా వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేయకపోతే విద్యార్థులు ఫీజులు చెల్లించి సర్టిఫికెట్స్ తీసుకెళ్లాలని రీయింబర్స్‌మెంట్ వచ్చిన తరువాత వాటిని విద్యార్థులే తీసుకోవచ్చని చెబుతున్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ఇంజనీరింగ్‌తోపాటు, ఇతర ప్రొఫెషనల్ విద్యార్థులకు ఇవ్వాల్సిన రీయింబర్స్‌మెంట్ కూడా ఇవ్వలేదు. దీంతో డిగ్రీ నుంచి ఆపై స్థాయి వరకు ఉన్న విద్యార్థులకు ఫీజురీయింబర్స్‌ను చెల్లించలేదు. గత ఏడాదిలో ఇంజనీరింగ్ ఫీజులను పెంచుతూ తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ(టీఏఎఫ్ఆర్‌సీ) నిర్ణయం తీసుకుంది. దీంతో గత ఏడాదితోపాటు ఈ ఏడాది. వచ్చే ఏడాది కూడా గత ఏడాదిలో పెంచిన ఫీజులను వసూలు చేస్తారు.ఇక ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో మెడికల్ కాలేజీలకు సంబంధించిన ఫీజుల పెంపుపై టీఏఎఫ్ఆర్‌సీ నిర్ణయం తీసుకోవల్సి ఉంది. ఇప్పటికే రాష్ట్రంలోని 26



ప్రైవేటు మెడికల్ కాలేజీల నుంచి దరఖాస్తులు స్వీకరించిన ఏఎఫ్ఆర్‌సీ ఆయా కాలేజీల యాజమాన్యాలతో చర్చలు సైతం పూర్తి చేసింది. అయితే మెడికల్‌కు సంబంధించిన నీట్ ఫలితాలు వచ్చి వారం రోజులు కూడా కాలేదు. కాబట్టి మెడికల్ కౌన్సెలింగ్ ప్రారంభం నాటికి ఫీజులను నిర్ణయించనున్నారు. అయితే ఈ బ్లాక్ పిరియడ్‌లో అంటే 2023-24 నుంచి 2025-26 సంవత్సరాలకు సంబంధించిన మెడికల్ ఫీజులను భారీగా పెంచకపోయినా కొంతమేరకు పెంచే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది. ఎక్కువలో ఎక్కువగా 5 శాతానికి మించి పెంచే అవకాశం లేనట్టు తెలుస్తోంది. ఇక ఎటొచ్చి విద్యార్థులు, తల్లిదండ్రులు బాగా ఇబ్బందిపడేది పాఠశాల స్థాయిలోనే. పాఠశాల స్థాయిలో విద్యార్థి 10 సంవత్సరాల పాటు ఉంటాడు. కాబట్టి స్కూల్ ఫీజులపై బాగా ఇబ్బందులు పడుతారు. ఒకరికి ఇద్దరు లేదా ముగ్గురు పిల్లలు ఉంటే వారి సంపాదనలో 90 శాతం పిల్లల చదువులకు అయ్యే ఫీజుకే చెల్లించాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు దేశంలో ఢిల్లీలోని ప్రైవేటు స్కూల్స్ తరువాత హైదరాబాద్‌లోని స్కూల్స్‌లోనే ఫీజులు ఎక్కువగా ఉన్నాయని ఒక నివేదికలో బహిర్గతం అయింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులను నియంత్రించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తిరుపతిరావు కమిటీని 2017లో నియమించింది. కమిటీ తన నివేదికను రెండు సంవత్సరాల తరువాత అంటే తన ప్రతిపాదనలను సిద్ధం చేసింది. అయితే కమిటీ ప్రతిపాదనలు ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యాలకు అనుకూలంగా ఉన్నాయని స్కూల్‌పేరెంట్స్ ఆరోపించారు. స్కూల్ యాజమాన్యాలు 15 శాతం కంటే ఎక్కువగా ఫీజును పెంచాలనుకుంటే ప్రభుత్వం నియమించిన జిల్లా ఫీజుల నియంత్రణ కమిటీ అనుమతులు తీసుకోవాలని సూచించింది. అంటే 15 శాతం కంటే ఫీజులు పెంచుకోవాలనుకుంటే యాజమాన్యాలు తమ ఇష్టంప్రకారం పెంచుకోవచ్చనేది ప్రతిపాదనగా ఉంది. దీనిపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో కమిటీ నివేదికను సమర్పించడానికి కాలపరిమితిని రెండు, మూడుసార్లు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రెండు మూడు సార్లు కాలపరిమితి పెంచిన తరువాత కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. అయితే ప్రభుత్వం ప్రొఫెసర్ తిరుపతిరావు కమిటీ నివేదికలోని ప్రతిపాదనలపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో తిరుపతి రావు కమిటీ ఏర్పాటు అయిన దగ్గర నుంచి కూడా ప్రైవేటుస్కూల్స్ ప్రతిఏడాది కనీసం 10 శాతంకు తగ్గకుండా ఫీజులను పెంచుతూనే ఉన్నారు. ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో కూడా ఫీజులను ఇప్పటికే పెంచేశారు. పెంచిన ఫీజులను చెల్లించాలని పేర్కొంటూస్కూల్ యాజమాన్యాలు ఇప్పటికే విద్యార్థుల తల్లిదండ్రులకు ఎస్ఎంఎస్‌లను పంపిస్తున్నాయి. ఫీజులను ప్రైవేటు స్కూల్స్ తమ ఇష్టానుసారం వసూలు చేస్తున్నప్పటికీ వాటిలో కల్పిస్తున్న సౌకర్యాలు మాత్రం అరకొరగానే ఉంటున్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. తమ పిల్లలను ప్రైవేటు స్కూల్స్‌లో వేయకతప్పడం లేదని కానీ ఇక్కడ సౌకర్యాలు లేకున్నప్పటికీ ఫీజులు మాత్రం విపరీతంగా వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రైవేటు స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణకు సరైన మార్గదర్శకాలను జారీ చేసి ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇక రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల పరిస్థితి ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో ఫీజులు ఇంత వసూలు చేయాలంటూ ఉత్తర్వులు ఏమీ లేవు. కానీ ట్యూషన్ ఫీజుగా ఇంటర్ మొదటి సంవత్సరం వారికి రూ. 1940 ద్వితీయ సంవత్సరం వారికి రూ. 1980 వసూలు చేయాలని. ప్రతి ఏడాది ఈ ఫీజును 10 శాతం పెంచాలని ఇంటర్‌బోర్డు నిబంధనల్లో ఉంది. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు 10 శాతంపెంపును అమలు చేయడం లేదని తెలంగాణ ప్రైవేటు జూనియర్ కాలేజీల యాజమాన్యాలసంఘం ఆరోపిస్తోంది. అయితే ఇంటర్ బోర్డు నుంచి కానీ,ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఫీజులపై ఎలాంటి నిర్ణయం లేనందున ఇంటర్మీడియట్ విద్యార్థులకు రూ.10,000 నుంచి రూ.లక్ష వరకు వసూలు చేస్తున్నారు. అయితే కార్పొరేట్ కాలేజీలు రెసిడెన్షియల్ పేరుతో రూ.లక్షనుంచి రూ.3 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజురీయింబర్స్‌మెంట్ రూ. 3650 కోట్లు ఉంటుందని ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు చెబుతున్నాయి. వాటిలో రూ.600నుంచి రూ. 650 కోట్ల వరకు కేవలం డిగ్రీ, పీజీ విద్యార్థులకు సంబంధించినవి ఉన్నాయి. ప్రస్తుతం డిగ్రీ పూర్తయిన వారు అటు పీజీలోకి అలాగే ఇతర ఉన్నత విద్యలోకి వెళ్లాలంటే వారికి సర్టిఫికెట్స్ అవసరం ఉంటాయి. రీయింబర్స్‌మెంట్ బకాయి లతో గత మూడేళ్లనుంచి ఉన్నందున తాము విద్యార్థులు ఫీజు చెల్లిస్తేనే సర్టిఫికెట్స్‌ను ఇస్తామని కాలేజీల యాజమాన్యాలు స్పష్టం చేశాయి. రాష్ట్రంలో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్ అన్నికలిపి సుమారు40వేల వరకు ఉంటాయి. వాటిలో 62లక్షల మంది విద్యార్థులున్నారు. ఇక ఇంటర్మీడియట్‌కు సంబంధించి ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ కాలేజీల్లో కలిపి సుమారు 9.60లక్షల మందివరకు ఉంటారు. రాష్ట్రంలో మొత్తంగా 1వ తరగతి నుంచి పీజీ, ఇంజనీరింగ్, మెడికల్, ఇతర ప్రొఫెషనల్ కాలేజీల విద్యార్థులు సుమారు 85 లక్షల నుంచి 90 లక్షల మంది వరకు ఉంటారు.●

# పొత్తుకు విపత్తు!

మహారాష్ట్ర

**ఎ.వి.వి ప్రసాద్**

తుమ్మితే ఊడే ముక్కు.. అన్నట్లుగా ఉంది శివసేన షిండే- బిజెపి పొత్తు. శివసేన చీలిక గ్రూపుగా షిండే ఎప్పుడైతే కొత్తదారి తొక్కారో, అదిమొదటి నుంచీ తడబడుతూనే నడుస్తోంది. ఆ గ్రూపు ఏర్పడడానికి ఆయన కారణమా, లేక బిజెపినా? అనేది పక్కన పెడితే, ఆ రెండు కలిసి ఏర్పాటు చేసిన కొత్త ప్రభుత్వం మాత్రం తప్పటడుగులు వేస్తూనే ఉంది. కూటమి బీటలు వారడానికి సిద్ధంగా ఉన్నదా?అనే అనుమానం కూడా కలుగుతోంది. గత వారమంతా మహారాష్ట్రలో ముఖ్యంగా ముంబయిలో తలెత్తిన తాజా వివాదం పరిశీలిస్తే ఆ రెండు పార్టీల కూటమి ప్రభుత్వం ఇక ఎక్కువ కాలం మనజాలకపోవచ్చనే అభిప్రాయమే కలుగుతుంది. ముఖ్యమంత్రిగా ఉన్న ఏక్‌నాథ్ షిండే ఉపముఖ్యమంత్రిగా ఉన్న దేవేంద్ర ఫడ్నవిస్ మధ్య ' ఎవరు ఎక్కువ -ఎవరు తక్కువ' అనే వివాదం మొదలయిందనీ, అది చినికి చినికి పోస్టర్ యుద్ధంగా మారిందనీ, అదే తర్వాత కూటమి విచ్ఛిన్నానికి దారి తీయవచ్చనీ పరిశీలకులు భావిస్తున్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలకు షిండే గ్రూపుతో కలిసి వెళ్లవద్దనీ, ఒంటరిగానే పోటీ చేయాలనీ బిజెపి సీనియర్లు భావిస్తున్నట్లుగా చెబుతున్నారు. గతవారం సీనియర్ నేతలు కొందరు సమావేశం జరిపి, ఆ తీర్మానాన్ని బిజెపి అధిష్టానానికి పంపించారనీ, దానిలోని అంశాలను పార్టీ నేతలు పరిశీలిస్తున్నారనీ చెబుతున్నారు. ఆ తీర్మానంలోని అన్ని అంశాలు స్పష్టంగా తెలియక పోయినా షిండే-బిజెపి పొత్తుపట్ల వ్యతిరేకత మాత్రం ఎక్కువగానే వ్యక్తమయినట్లు తెలుస్తోంది. కల్యాణ్ - డొంబివ్లి రీజియన్ల బిజెపి నేతలు షిండే విధానాల పట్ల పూర్తి వ్యతిరేకతతో ఉన్నారనీ, షిండే తమకు తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడాన్ని వారు సీరియస్‌గా పరిగణిస్తున్నారనీ తెలుస్తోంది. సరిగ్గా వారి తీర్మానం అధిష్టానానికి చేరిన సమయంలోనే పోస్టర్ల వివాదం కూడా మొదలయింది. అదీ, ఇదీ అన్నీ కలిసి షిండే మెడకు గట్టిగానే చుట్టుకొంటున్నట్లుగా కనిపిస్తోంది. సిఎం ఏక్‌నాథ్ షిండే కుమారుడైన ఎంపి శ్రీకాంత్ షిండే వ్యవహారశైలి మీదకూడా పలువురు బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. షిండే వారసత్వ రాజకీయాలు చేస్తున్నాడని బిజెపి నేతలు విమర్శిస్తుంటే బిజెపి వారు స్వార్థ రాజకీయాలు నెరపుతున్నారని షిండే అనుచరులు విమర్శిస్తున్నారు. 'మీరు మా మద్దతులేకుండా గెలవలేరు' అంటూ బిజెపి ఎమ్మెల్యే సంజయ్‌కేల్కర్ షిండే గ్రూపునకు సవాలు విసరడంతో శ్రీకాంత్ షిండే దానికి సమాధానమిస్తూ ఒంటరిగా పోటీ చేసే ధైర్యం మీకు అసలే లేదంటూ చురకలు అంటించారు. ఇది నడుస్తుండగానే ఒకసర్వే వెలుగులోకి వచ్చింది. మహారాష్ట్రలో 26.1 శాతం మంది ఏక్‌నాథ్‌షిండేను తదుపరి సిఎంగా భావిస్తుండగా, 23.2శాతం మంది మాత్రమే దేవేంద్ర ఫడ్నవిస్‌కు మద్దతు ఇస్తున్నారన్నది ఆ సర్వే సారాంశం. ఆ వివరాలున్న పోస్టర్లు ముంబయిలో పలుచోట్ల ప్రత్యక్షం కావడంతో గతవారం కొత్తగా ఈ వివాదం మొదలయింది. దానిపై బిజెపి కూడా మరోరకం పోస్టర్లు విడుదల చేసింది. బిజెపికి 36.2 శాతం ప్రజల మద్దతు లభిస్తుంటే, షిండే గ్రూపునకు 16.2 శాతం మాత్రమే మద్దతు లభిస్తున్నదని ఆ ప్రకటన సారాంశం. ఇలా రెండు వర్గాలు వేర్వేరు ప్రకటనలతో పోస్టర్లు విడుదల చేయడంతో పొత్తు కూలినట్లే అంటూ సోషల్ మీడియాలో కామెంట్లు మొదలయ్యాయి. శివసేన పోస్టర్లపై షిండే చిత్రం ప్రముఖంగా కనిపించగా, బిజెపి పోస్టర్లపై ఫడ్నవిస్ చిత్రం ప్రముఖంగా కనిపించింది. ఈ వివాదం గాలివానగా మారుతున్న దశలో బిజెపి అధిష్టానం జోక్యం చేసుకొని షిండే- ఫడ్నవిస్‌తో కలిసి ఒక సమావేశం నిర్వహించేలా చేసిందిగాని వారి అనుచరుల మధ్య విమర్శలు, ఆరోపణలు కొనసాగుతూనే ఉన్నాయి.



ఏక్‌నాథ్ షిండే


మనం మన బలాన్ని విపక్షాలకు చూపించాలి గాని, మనలో మనమే తగవులు పడితే ఎలా? అంటూ ఎమ్మెల్సీ ప్రవీణ్ దారేకర్ వంటి వారు రెండువర్గాలు శాంతించడానికి ప్రయత్నించినా భిన్నాభిప్రాయాలు వినిపిస్తూనే ఉన్నాయి. బిజెపితో పొత్తు లేకుండా షిండే శివసేన మనుగడ సాగించడం చాలాకష్టం. గత సంవత్సరం జూన్‌లో షిండే తిరుగుబాటు పర్వం ఎంత ఆసక్తి కలిగించిందో, ఇప్పుడు ఈ పోస్టర్ వార్ కూడా అంతే ఆసక్తిని కలిగిస్తోంది. బిజెపి అధికారంలో ఉన్నా పర్వాలేదు కానీ, షిండే సిఎంగా కొనసాగరాదనే వర్గం కూడా ఎక్కువగానే కనిపిస్తోంది. బిజెపి, శివసేన ఉద్ధవ్ కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ఎలా ఉంటుందనే ఊహాగానాలు కూడా మొదలయ్యాయి. షిండే గ్రూపులోని 15 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడితే ప్రభుత్వం కూలిపోతుంది. అది జరగకుండా ఉద్ధవ్ గ్రూపుతో బిజెపి జతకడితే సమస్య తేలికగా పరిష్కారమవుతుందని వారు భావిస్తున్నారు. కానీ పవార్ ఎన్సీపి కూడా అవసరమైతే ముందుకు రావడానికి పావులు కదుపుతోంది. నెల రోజులక్రితం సుప్రీంకోర్టు ఇచ్చినతీర్పు షిండే వర్గానికి తాత్కాలిక ఊరట కలిగించినా, ఏదో ఒక రోజున బిజెపి తనకు తిలోదకాలు ఇవ్వొచ్చనే అనుమానం కూడా షిండేకు ఉంది. అందుకే దీపం ఉండగా ఇల్లు చక్కబెట్టుకొనే పనిలో ఆయన ఉన్నట్లు కనిపిస్తోంది. ఏదిఏమైనా కథ మళ్లీ మొదటికిరాక తప్పదనే అనిపి స్తుంది. లోక్‌సభ ఎన్నికలకు ఏవ్యూహం అనుసరిం చాలనే విషయంపై ప్రస్తుతం సమాలోచనలు జరుపు తున్న షిండే,ఫడ్నవిస్ వర్గాలు ఒక స్పష్టమైన అభిప్రాయానికి వస్తే పొత్తు భవిష్యత్తు కూడా తేలిపోతుంది. కాంగ్రెస్ కూడా దాని కోసమే ఎదురుచూస్తున్నట్లుగా ఉంది. ఎన్సీపి అగ్రనేత అజిత్ పవార్ కూడా బిజెపితో చేతులు కలపడానికి సిద్ధంగా ఉండడంతో కొత్త వ్యూహాలు రంగంపైకి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. మరో కొత్త కూటమి ఏర్పడితే తప్ప మహారాష్ట్రలో 'రాజకీయ శాంతి' కనిపించకపోవచ్చు. ●

# పుతిన్ 'అణు' హెచ్చరికలు

రష్యా

**గన్ని మోహన్**

ఏడాదిన్నరగా కొనసాగుతున్న యుద్ధం ఇప్పట్లో ముగిసే ఛాయలు కనిపించడంలేదు. పైగా బెలారస్‌కు రష్యా అణ్వాయుధాలను తరలించడంపైఇపుడు సర్వత్రా భయాందోళనలు నెలకొన్నాయి. హిరోషిమా, నాగసాకి నగరాలపై విడిచిన బాంబుల విషాదం ఇప్పటికీ ప్రపంచం మరువలేకుండా ఉంది. అదే కనుక మళ్లీ రష్యా పునరావృతంచేస్తే మరో భయానక విషాదం నెలకొంటుందన్నది నిర్వివాదాంశం.ఇపుడు బెలారస్‌కు వ్యూహాత్మక అణుసామగ్రిని మొత్తంపంపిణీచేసి అక్కడ మొహరింప చేయడంపైనే అటు బెలారస్ ఇటు రష్యా కేవలం ఉక్రెయిన్ కోసమేనని చెప్పకపోయినా పరోక్షంగా అందుకేనన్నది మాత్రం అందరికీ తెలిసిందే. అణుసంపన్న దేశాల్లో ఒక్కటిగా ఉన్న రష్యా అణుఒప్పందం ఉల్లంఘిస్తే పెనువినాశనమే జరుగుతుంది. అసలు బెలారస్‌లోనే ఎందుకు మొహరించాల్సివస్తోంది అంటేబెలారస్ రష్యాకు అత్యంత కీలకమైన మిత్రదేశంగా ఉంది. రష్యా ఉక్రెయిన్‌పై పూర్తిస్థాయి దండయాత్రను ప్రారంభించేముందు బెలారస్‌ను లాంచ్‌ప్యాడ్‌గా వినియోగించింది. ఇపుడు న్యూక్లియర్ అణుయుద్ధ సామగ్రిని పూర్తిస్థాయిలో బెలారస్‌కు చేర్చడం వెనుక ఆంతర్యం కూడా ఇదేనని చెప్పవచ్చు. వేసవి చివరినాటికే అణుసామాగ్రిని మొత్తం చేరుస్తామని ప్రకటిస్తున్న రష్యా తమ సార్వభౌమత్వానికి భంగంకలిగించే ఏ చర్యనైనా ప్రతిఘటించేందుకు అవసరమైతే అణుదాడులు కూడా చేసేందుకు వెనుకాడబోమని చెపుతున్నారు. కేవలం నియంత్రణకోసమే కాకుండా వ్యూహాత్మకంగా ఓడించే ఆలోచనలో ఉన్న ఎవరికైనాసరే మేమంటే ఏమిటో తెలిసివచ్చేందుకు చేపట్టే చర్యగా కూడా భావిస్తామని సాక్షాత్తూ పుతిన్ చేస్తున్న వ్యాఖ్యలను బట్టిచూస్తుంటే ఏసమయంలో అయినా అణుయుద్ధానికి వెనుకాడబోమని చెపుతున్నట్లుగా ఉంది.రష్యా జాతీయహోదాకు, భద్రతకు తీవ్రమైన ముప్పు వస్తేనే అణుచర్యలకు ప్రాధాన్యతనిస్తామని చెపుతూవస్తున్నారు. వ్యూహాత్మక అణ్వాయుధాలు అనేవి చిన్న చిన్న అణువార్‌హెడ్‌లు యుద్ధరంగంలో పరిమిత దాడులకోసంఉపయోగిస్తారు. రేడియోధార్మికప్రభావం విస్తరించకుండా పరిమిత ప్రాంతానికి మాత్రమే వీటి ప్రభావం ఉంటుంది. అణుధార్మిక ప్రభావంతో ఎంతటి వినాశనాన్ని అయినా కళ్లారా చూడవచ్చు. 1945లో హిరోషిమాపై అమెరికా ప్రయోగించిన అణుబాంబు బరువు 15 వేల టన్నులు అని చెపుతుంటారు. ఓవైపు దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రాంపోసా అధ్యక్షతన మధ్యవర్తిత్వ చర్చలు ప్రారంభమయ్యాయి. ఆదేశ ప్రతినిధి బృందం ఉక్రెయిన్‌లో పర్యటిస్తున్న తరుణంలోనే క్షిపణులు మోతమోగాయి. ఉక్రెయిన్ భౌగోళిక రూపాన్నే ధ్వంసం చేసిన రష్యాతో ఇక చర్చలేమిటని మరోపక్క జెలెన్‌స్కీ చెపుతున్నారు. ఆదేశాలతో దౌత్యబంధాలను కూడా తెగతెంపులు చేసుకుంటేనే రష్యా దారికి వస్తుందని, ముందు ఉక్రెయిన్‌పై దండయాత్రనునిలిపివేసే చర్యలు చేపట్టాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు కోరుతున్నారు. ఏదిఎలా ఉన్నా బెలారస్ స్థావరంగా తరలిస్తున్న అణుసామగ్రి ఎవరిపై ప్రయోగించడానికి? ఉక్రెయిన్‌పైన ప్రయోగిస్తుందా? పాశ్చాత్యదేశాలను హెచ్చరించేందుకు ముందస్తు చర్యలుగా ఈ అణుసామగ్రి తరలిస్తున్నారా? అన్నది ఇపుడు ప్రపంచదేశాలకు అంతుబట్టకుండా ఉంది. ఇప్పటికే ఉక్రెయిన్‌లో సగానికిపైగా భూభాగాలను ఆక్రమించిన రష్యా పూర్తిస్థాయిలో ఉక్రెయిన్‌ను ఆక్రమించుకోవడంద్వారా పాశ్చాత్యదేశాలకు ఒక హెచ్చరికలాంటిది పంపించాలన్న లక్ష్యంతో ఉన్నారు.ఓపక్క నాటోదేశాలు ఉక్రెయిన్‌కు అండగా నిలుస్తున్నాయి. రక్షణపరంగా ఆయుధసామాగ్రిని సరఫరాచేస్తున్నాయి. వాటిలోఅమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీదేశాలు ముందువరుసలో ఉన్నాయి. కొన్ని దేశాలైతే ఉక్రెయిన్ సైనికులకు తమ ఆయుధాలపై శిక్షణఇచ్చి మరీ రష్యా దాడులను ప్రతిఘటించే దిశగా ఆదేశ సైన్యాన్ని సమాయత్తం చేస్తున్నాయి. ఉక్రెయిన్‌పై దాడులకు రష్యా అధ్యక్షుడు ప్రైవేటుసైన్యాన్ని సైతం వినియోగిస్తున్న సంగతి తెలిసిందే. వీటిలో వాగ్నార్ ముఠా ముందువరుసలో ఉంటున్నది. అత్యంత కిరాతకంగా తమకు నచ్చినరీతిలో యుద్ధతంత్రాలను వినియోగించి ప్రత్యర్థులను భీతిల్లేలా చేయడం వీటికి వెన్నతోపెట్టిన విద్య. వీటన్నింటినీ ప్రతిఘటిస్తూ వస్తున్న ఉక్రెయిన్‌ను తమ దారిలోకి తెచ్చుకునేందుకే ఇపుడు రష్యా పరిమిత శక్తిసామర్థ్యం ఉన్నఅణ్వాయుధాలను ప్రయోగించేందుకు సిద్ధమవుతున్నట్లు నిఘావర్గాలు నివేదికలు అందిస్తున్నాయి. గతంలో టర్కీ మధ్యవర్తిత్వానికి ముందుకువచ్చింది. ఇపుడు బ్రిక్స్ దేశంలో సభ్యదేశం అయిన దక్షిణాఫ్రికా మధ్యవర్తిత్వానికి ముందుకువస్తోంది.అయినా కూడా యుద్ధకాండ ఎక్కడా ఆగుతున్నట్లు లేదు సరికదా మరింతగా విజృంభించి దాడులు జరుగుతున్నాయి. తమ దేశానికి దక్షిణాన అన్నివైపులా తమ బలగాలు రెండుకిలోమీటర్లమేర విస్తరించాయని ఉక్రెయిన్ చెపుతోంది. రష్యా ఆక్రమించుకున్న ప్రాంతాలన్నింటినీ మళ్లీ స్వాధీనం చేసుకున్నామని చెపుతుంటే మరోపక్క పుతిన్ ఉక్రెయిన్‌వద్ద ఆయుధాలు నిండుకున్నాయని, పశ్చిమదేశాలిచ్చే సాయంతో ఎంతోకాలం పోరాడలేదని,ప్రతిదాడులు చేయడం ఇక కల్లఅని పుతిన్ చెపుతున్నారు.ఏదిఎలా ఉన్నా అణువార్‌హెడ్‌లు అంటూ ఉపయోగిస్తే ఆ చుట్టుపక్కల దేశాలన్నింటికీకూడా ఈ విధ్వంసం ఛాయలు అలుముకుంటాయి.వాటిప్రభావం ఆదేశ ప్రజల ఆరోగ్య,మానసికస్థితులపై తీవ్రప్రభావం చూపిస్తుంది.విధ్వంసానికి మారుపేరుగా నిలిచే అణ్వాయుధాలు పరిమిత శక్తివంతమే అయినా రేడియోధార్మికశక్తివల్ల పెనువినాశనమే జరుగుతుంది.అందువల్లరష్యా బెలారస్‌కు చేరవేస్తున్న ఈ ఆయుధాలపై స్పష్టమైన ప్రకటనచేయాలి. అణుప్రయోగాలపై జరిగిన ఒప్పందానికి కట్టుబడి ఉంటుందాలేదా అనేదికూడా తేటతెల్లంకావాలి. లేనిపక్షంలో యుద్ధకాండలో ఆరితేరిన పుతిన్ తనలక్ష్యం నెరవేరేందుకు ఏ స్థాయికైనా వెళ్లిపోగలరన్నది మాత్రంనిర్వివాదాంశం.●



పుతిన్

# విధ్వంస రచనకు స్వస్తివాక్యం పలకాలి



సుంకవల్లి సత్తిరాజు

స్వేచ్ఛను హరించి, జీవశ్చవాల్లా బతుకీడ్చమనడం,పరులకు పాదాక్రాంతమవడం ఆత్మహత్యాసదృశ్యం. వికృతంగా మారిన మానవ ప్రవృత్తి మానవాళినిమరణశయ్యపైన పవళించడానికి ఆహ్వానిస్తున్నది.అహంకారం వలన ప్రబలిన నియంతృత్వం ఇతరుల స్వేచ్ఛకు సమాధి కడుతున్నది. ఇతరులను పీడించుకుతిని, ఇతరుల స్వేచ్ఛను హరించి పైశాచికానందం పొందడం విపరీతమైన మానసిక రుగ్మతల వలన ఏర్పడిన ఒక భయంకరమైన ఉన్మాదం. నియంతృత్వం,సామ్రాజ్యవాదం, యుద్ధోన్మాదం వంటి లక్షణాలు ఈకోవకు చెందినవే. కనీస మానవత్వాన్ని వదిలేసి, మనుషులను మరబొమ్మలుగా ఆడిస్తూ,పీడిస్తూ చరిత్రలో అధమస్థానం సంపాదించి, భావితరాల దృష్టిలో చులకన కావడంలో ఔచిత్యమేమిటో అవగతం కావడం లేదు. యుద్ధాలతో, ఉన్మాదంతో సాధించేదేమిటి? చరిత్రను రుధిరంతో తడిపి, మానవ జీవితాలను అహంకార జ్వాలలతో భస్మీపటలం చేసి విజేతలు కాగలరా? అలాంటి ఉన్మాదాన్ని ప్రపంచం అంగీకరించగలదా?చరిత్ర క్షమించగలదా? రెండు ప్రపంచ యుద్ధాలు, వాటి ముందు, వెనుక జరిగిన అనేక యుద్ధోన్మాద సంఘటనలు, వాటి పరిణామాలను చరిత్ర కీర్తించిందా? జీవించినంతకాలం నరమేథం కొనసాగించి, అత్యంత క్రూరంగా ప్రవర్తించిన నియంతలను ప్రపంచ గౌరవించిందా? చరిత్ర నేర్పిన పాఠాల నుండి నేటికీ గుణపాఠాలు నేర్చుకోలేక ప్రపంచం భయం గుప్పిట్లో బిక్కుబిక్కుమని బతుకీడ్చడం ఆధునిక నాగరికతను సవాల్ చేస్తున్నది. ప్రపంచంలో ఎన్నో సమస్యలు అపరిష్కృతంగాఉన్నాయి. సమస్య పరిష్కారానికి ఎన్నో దారులున్నాయి. సమస్యలను పరిష్కరించుకోకుండా ప్రపంచ దేశాలన్నీ స్వార్థ ప్రయోజనాల కోసం దగ్గరదారులు వెతుక్కుంటున్నాయి.ఎదురించిన దేశాలను బెదిరించడం, ఆంక్షలు విధించడం వంటి చేష్టలతో ఇతర దేశాలపై పెత్తనం చెలాయించాలనే ధోరణితో అగ్రరాజ్యాలు, సామ్రాజ్యవాదంతో మరికొన్ని దేశాలు, తమ వ్యాపార సామ్రాజ్యాల నిర్మాణం కోసం ఇంకొన్ని దేశాలు నిరంతరం తపిస్తున్నాయి. స్వీయ ప్రయోజనార్థం జపిస్తున్నాయి. ప్రపంచాన్ని మింగేసే కాలుష్యం, వాతావరణం, పర్యావరణ సమస్యలను పట్టించుకోకుండా ఆయుధ సంపత్తితో, ఆర్థిక బలిమితో రెచ్చిపోయే అగ్రరాజ్యాల హుంకార స్వరాలు ప్రపంచాన్ని కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. వర్తమాన ప్రపంచంలో చాలామంది ప్రజలకు జీవించడానికి సరైన వసతులులేవు. తినడానికి సరైన తిండి, తాగడానికి సరైన నీరు లేక ఈనాటికీ చాలామంది ప్రజలు దుర్భర జీవితాలను అనుభవిస్తున్నారు.బాల కార్మిక వ్యవస్థ ఇంకా మనుగడలోనే ఉంది. ఆర్థిక అంతరాలు అపరిష్కృతంగా ఉన్నాయి. అందరికీ విద్య గగన కుసుమంలా మారింది. బాలికావిద్య అంతంత మాత్రంగానే ఉంది. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం, అక్రమ మానవ రవాణా, లైంగిక హింస వంటి పలు సమస్యలు ప్రపంచాన్ని వేధిస్తుంటే వీటి పరిష్కారానికి చొరవ చూపకుండా, యుద్ధోన్మాదంతో చెలరేగిపోవడం సామ్రాజ్య విస్తరణ కోసం పావులు కదుపుతూనిరంతరం కొట్లాడుకోవడం అత్యంత దారుణం. మొదటి, రెండవ ప్రపంచ యుద్ధాలు చిన్న చిన్న గొడవలతోనే ప్రారంభమై, పలు దేశాల మధ్య కార్చిచ్చును రగిలించాయి. మహా సంగ్రామాలకు తెరలేపాయి. గతం కళ్లముందు గోచరిస్తున్నా జరిగిన వినాశనం నుండి గుణపాఠాలు నేర్చుకోకుండా పలు దేశాలు ఇంకా యుద్ధకాంక్షతో పేట్రేగిపోవడం, గత యుద్ధ చరిత్రను పునరావృతం చేయడానికి తపించడం గర్హనీయం.గతంలో జరిగిన రెండు మహాసంగ్రామాల వలన కోట్లాది మంది ప్రజలు, సైనికులు సంహరించబడ్డారు. ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానం వెల్లువెత్తిన నేటి తరుణంలో అణ్వస్త్ర ప్రపంచం ఆవిర్భవించిన నేపథ్యంలో మూడో ప్రపంచ సంగ్రామం జరిగితే మానవజాతి ఉనికే ప్రశ్నార్థకమవుతుంది. విజ్ఞానం పెరిగినా, ప్రపంచంలో నేటికీ అనేక రోగాలతో ప్రజలు జీవశ్చవాలుగా బతుకీడ్చుతున్నారు. జీవించే హక్కును కాపాడలేని ప్రపంచ దేశాలు యుద్ధాల పేరుతో ప్రజలను సంహరించడం ఒక మానసిక ఉన్మాదంగా భావించకతప్పదు.ద్విధ్రువ ప్రపంచం అంతరించి, ఏకధృవ ప్రపంచం ఆవిర్భవించినా, అమెరికా అగ్రరాజ్య



హోదాను అనుభవిస్తున్నా చైనా లాంటి దేశాలు అమెరికా అగ్రరాజ్యాధిపత్యాన్ని ప్రశ్నిస్తూ తనే ఏకైక అగ్రరాజ్యంగా వెలిగిపోవాలనే తపనతో తన రాజకీయ వ్యాపార వ్యూహాలకు పదును పెడుతూ తమ శత్రుదేశాలను వేధిస్తూ, ఉగ్రవాదులకు స్వర్గధామంలా మారిన పాక్‌వంటి దేశాలకు అన్ని విధాలుగా సహకరిస్తూ భారత్‌కు ఐ.రా.స భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వం దక్కకుండా తనకున్న 'వీటో'తో భారతదేశానికి వీటో లేకుండా కొర్రీలు పెడుతున్న డ్రాగన్‌ను కట్టడి చేయడంలో ప్రపంచ దేశాలు విఫలమవుతూనే ఉన్నాయి. జనాభాపరంగా, అణ్వాయుధపరంగా అతి పెద్ద ప్రజాస్వామ్యదేశమైన భారత్ వీటో విషయంలో వెనుకబడిపోవడం దారుణం.భారత్ భూభాగంలో కూడా చైనా ఆక్రమణలు మొదలెట్టింది. ప్రపంచమంతా భారత సరిహద్దును అంగీకరించిందని నమ్మిన భారత్‌కు చైనా అతిక్రమణలు బాధించాయి. 'కర్ర ఉన్న వాడిదే బర్రె' అనే సంగతిని భారత్ మరచిపోవడం,చైనాను గుడ్డిగా నమ్మడం వలన భారత్ భారీగా నష్టపోయింది. ప్రజాస్వామ్యబద్ధంగా నైతిక సూత్రాలతో, శాంతి వచనాలతో మనుగడ సాగించే భారత్‌కు, నియంతృత్వపోకడలతో రెచ్చిపోయే చైనాకు మధ్య సారూప్యతను ఊహించుకోవడం హాస్యాస్పదం. బలవంతంగా ఇతర ప్రాంతాలను ఆక్రమించుకున్న చైనాకు, రాజులను అంతం చేయకుండా రాజ్యాలను అంతం చేసిన భారత్ శాంతియుతవిధానాలకు హస్తిమశకాంతమంత వ్యత్యాసముంది.భారత్, చైనా, మయన్మార్‌లమధ్య కుదిరిన పంచశీల ఒప్పందానికి ఆరున్నర దశాబ్దాలు దాటింది. చైనాతో సత్సంబంధాలు మాత్రం నెలకొనలేదు.భారతదేశానికి, ఇతర దేశాలకు విదేశాంగ విధానాల్లో చాలా వ్యత్యాసముంది. అంతర్జాతీయ ఒప్పందాలకు కట్టుబడి ఉండడం కూడా భారత్‌కు ప్రపంచంలో విశ్వసనీయత సంపాదించి పెట్టింది.అదే సందర్భంలో భారతదేశ శాంతివచనాలు పరాయి పాలకులు అసమర్థతగా భావించారు. అయితే క్రమేపీ భారతదేశం కూడా ఈ వాస్తవాన్నిగ్రహించి దూకుడుగా ముందుకు సాగుతున్న మాట వాస్తవం.మనదేశ ప్రయోజనాలను సైతం పక్కనబెట్టి, బలహీన దేశాల పట్ల భారతదేశం చూపించిన ఔదార్యం చరిత్రకు అందని త్యాగాల సమాహారం. భారతదేశం అణ్వస్త్ర దేశమైనప్పటికీ, మొదటగా తాను ఏదేశంపైనా అణ్వస్త్రాలను ప్రయోగించబోమని భారత్ స్వీయనియంత్రణ విధించుకుంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సాహిస్తూ అడుగడుగునా భారత్ భద్రతకు ముప్పుగా మారిన పాకిస్థాన్‌తో ఎన్నోశాంతి ఒప్పందాలు కుదుర్చుకుంది. పాక్ పాలకులు అన్ని ఒప్పందాలను కాలరాస్తూ భారత్‌ను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. పంజాబ్,కాశ్మీర్‌లలో పాక్ దురాగతాలను చరిత్ర మరవదు.జిహాద్ పేరుతో ఉగ్రవాదులను తయారు చేసి ప్రజల ధన,మాన ప్రాణాలతో చెలగాటమాడిన పాక్‌కు భారత ప్రభుత్వం ఇటీవల కాలంలో సరైన గుణపాఠాలే నేర్పింది. భారత్‌తో పాక్ శతృత్వం కొనసాగించడం, చైనాతో దాయాది దేశం గాఢమైన స్నేహం పాము పడగనీడలో సేదతీరడం లాంటిది. భారత్‌తో శతృత్వం పెట్టుకుని, దశాబ్దాల తరబడి భారత్‌లో ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తూ చైనాతో అంటకాగడం వలన పాక్‌కు ఒనగూడిన ప్రయోజనం శూన్యం. తనదేశ ప్రజల కనీస అవసరాలు కూడా తీర్చలేని దుస్థితిలో పాకిస్థాన్ ఆర్థికసాయం కోసం ప్రపంచం ముందు సాగిలపడింది. పాక్ తను నాశనమైనప్పటికీ భారత్‌ను నాశనం చేయడానికి చైనాతో చేతులు కలిపింది. పాక్-చైనా ఆర్థిక కారిడార్ అందుకు ప్రత్యక్ష నిదర్శనం. కొట్లాటల వలన యుద్ధాల వలన ఎవరికీ ఒనగూడే ప్రయోజనం ఉండదు. ప్రాచీనకాలంలో యుద్ధాలన్నీ సంప్రదాయమైన ఆయుధాలతో జరిగేవి.ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవు. మొదటి ప్రపంచం యుద్ధ ముగిసి శతాబ్దం దాటిపోయింది. 1914-18 మధ్య జరిగిన మొదటి ప్రపంచ యుద్ధంలో సుమారు కోటి మంది వరకూ మరణించారు. 1939-45 సంవత్సరాల మధ్య జరిగిన రెండవ ప్రపంచ యుద్ధంలో 8 కోట్ల మందికిపైగా మరణించారు. ప్రస్తుత ప్రపంచ మనుగడ వివిధ దేశాల ముఖ్యంగా అగ్రరాజ్యాల విజ్ఞతపైనే ఆధారపడి ఉంది. సామ్రాజ్య విస్తరణకు, యుద్ధకాంక్షకు స్వస్తిచెప్పి, శాంతియుతమైన వాతావరణంలో సమస్యల పరిష్కారానికి నిష్పక్షపాతమైన, అరమరికలు లేని, ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనాలి.యుద్ధతంత్రానికి స్వస్తిచెప్పి శాంతిమంత్రం జపించడమే ప్రస్తుత ప్రపంచ సమస్యలకు, యుద్ధ నివారణకు ఏకైక సూత్రం.ఆ దిశగా అడుగులు వడివడిగాసాగాలి. ఉన్మాదులు గర్జిస్తే అణ్వయుధ వర్షమే. భూమ్యాకాశాల్లో ప్రళయ ప్రకంపనలే. భూనభోంతరాలు దద్దరిల్లే మరో మహాసంగ్రామం ఆరంభం కాక ముందే అంతంపలకాలి. స్వేచ్ఛగా, స్వతంత్రంగా జీవించే పరిస్థితులను కాలరాసే హక్కు ఎవరికీలేదు. వ్యక్తిగతమైన అహంకారంతో ఇతరులను శాసించి ప్రపంచాన్ని ఏలాలనే దుగ్ధతో ప్రజల అభిప్రాయాలకు విరుద్ధమైన భావజాలంతో మానవాళిని భయకంపితులను చేస్తున్న యుద్ధ కాంక్షకు చరమగీతం పాడాలి. ●



శనివారం మీడియాతో మాట్లాడుతున్న మాట్లాడుతున్న బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

విజయవాడ వార్త



# రాష్ట్రంలో అరాచక పాలన : 'ప్రత్తిపాటి' ధ్వజం



**చిలకలూరిపేట,జూన్17,ప్రభాతవార్త:** వైకాపా ప్రభుత్వంలో అత్యాచారాలు, హత్యలు నిత్యకృత్యమయ్యాయని, రాష్ట్రం మూడు మర్డర్లు ఆరు నేరాలతో ఫరిడవిల్లుతోంది అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి విమర్శించారు. శనివారం తన నివాసంలో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగేళ్లుగా అరాచక పాలన సాగుతోందని, ప్రజాస్వామ్యం బదులు అరాచకత్వం నడుస్తోందని ప్రత్తిపాటి అన్నారు. రాష్ట్రాన్ని డ్రగ్స్, గంజాయికి అడ్డాగా మార్చారని దుయ్యబట్టారు. పొద్దున్నే కత్తిపోట్లు, మధ్యాహ్నం మర్డర్లు సాయంత్రం సజీవదహనాలతో రాష్ట్రం అట్టుడుకుతుందన్నారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఉప్పలవారిపాలెంలో పదవ తరగతి చదువుతున్న బాలుడి హత్య అత్యంత భాదాకరమని అన్నారు. సొదరిని వేదిస్తున్నారని ప్రశ్నించిన బాలుడిని పెట్రోలు పోసి తగులబెట్టటం అత్యంత దారుణమని అన్నారు. ప్రశ్నిస్తే హత్య చేస్తారా అని ప్రత్తిపాటి పేర్కొన్నారు.తాడేపల్లి ప్యాలెస్ నుంచి వచ్చిన స్క్రిప్టనే పోలీసులు చెబుతున్నారని, హత్య కేసును అత్యంత పారదర్శకంగా విచారించాలని ప్రత్తిపాటి డిమాండ్‌చేశారు. రాష్ట్రంలో ఇన్ని నేరాలు జరుగుతుంటే క్రైం తగ్గిందని డిజిపి చెప్పడం విడ్డూరమని అన్నారు. బాలుడి కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. పోలీస్ వ్యవస్థను వైకాపా వ్యవస్థగా వాడుకుంటున్నారని, పోలీసులు ప్రజాభద్రత వదిలేసి ప్రతిపక్ష పార్టీలను వేదించడంపైనే దృష్టి పెట్టారని ఆరోపించారు. వైకాపా పాలనలో రోజురోజుకు అవినీతి, రౌడియిజం, ఇసుక మాఫియా, గంజాయి తదితర అనధికార కార్యకలాపాలు యదేచ్చగా సాగుతున్నాయని,అడుగడుగునా అరాచకత్వం వర్ధిల్లుతుందని అన్నారు. అక్రమాన్ని ప్రశ్నిస్తే దౌర్జన్యాలు, తప్పుల్ని నిలదీస్తే హత్యాయత్నాలు, ప్రతిపక్ష పార్టీలకు మద్దతుగా నిలిస్తే అక్రమకేసులు,ఆర్థిక మూలాలను దెబ్బతీయడం, ఆస్తులను ధ్వంసం చేయడం వైకాపా ప్రభుత్వంలో నిత్యకృత్యంగా మారాయని ప్రత్తిపాటి ఆరోపించారు.

## తెనాలిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు కార్యాచరణ దిశగా చర్యలు : డిఎస్పీ

తెనాలి,జూన్ 17, ప్రభాతవార్త : పట్టణంలో ట్రాఫిక్ సమస్యను క్రమబద్ధీకరించేందుకు ఓ కార్యచరణ ప్రకారం చర్యలు తీసుకుంటామని తెనాలి డిఎస్పీ బి.జనార్ధనరావు శనివారం మార్కెట్ సెంటర్‌లో మీడియాతో అన్నారు. పట్టణంలో పలు కూడళ్ళలో ట్రాఫిక్ సమస్యకు గల కారణాలపై మూడు పోలీస్ స్టేషన్ల పరిధిలోని సిఐలతో కలసి ఆయా కూడళ్ళను పరిశీలించి తీసుకోవాల్సిన చర్యలపై తగు




సూచనలు చేశారు. ముఖ్యంగా రోడ్డుకు ఇరువైపులా తోపుడు బండ్ల వ్యాపారులు ఇష్టానుసారంగా రోడ్లపైకి వచ్చి ట్రాఫిక్ సమస్యకు కారణంగా మారారని ఆయా కూడళ్ళలోని వ్యాపార వర్గాల వారు డిఎస్పీ దృష్టికి తీసుకువెళ్ళారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళతామని ఈ సందర్భంగా డిఎస్పీ బి.జనార్ధనరావు అన్నారు. ఆయన వెంట పలువురు సిఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## 'ఆడుదాం ఆంధ్రా..ఆచరణాత్మకంగా కొనసాగాలి'

గుంటూరు కల్చరల్, జూన్ 17, ప్రభాతవార్త : ఆడదాం ఆంధ్రా పేరిట 46రోజులు క్రీడాసంబరాలు నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించడం,క్రీడాభివృద్ధికి తగిన కృషిచేస్తామని ప్రకటించడాన్ని అవగాహన సంస్థ స్వాగతించింది.అయితే ఈ ప్రకటన స్వల్పకాల సంబరాలు,ఆడంబరాలకే పరిమితం కాకుండా ఆచరణాత్మకంగా కొనసాగాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.కులమతాలకు,భాష,ప్రాంతాలకు అతీతంగా సమైక్యత,సమభావం,ఆటల ద్వారా అలవడతాయని అందుకే ఆటలు చదువులో ఒకభాగం కావాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.ఆడుదాం ఆంధ్రాని కొన్ని




రోజుల సందడికే పరిమితం కాకుండా వ్యవస్థాగతమైన ఏర్పాట్లతో నిరంతరం కృషి కొనసాగించాలని వేలాది క్రీడాకారులు పాఠశాల మైదానం నుండి పుట్టుకు వచ్చేలా చూడాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## అన్నివర్గాలకు బిఆర్ఎస్‌లో సముచిత స్థానం

### --బిఆర్ఎస్ ఏపి అధ్యక్షుడు డాక్టర్ తోట చంద్రశేఖర్

గుంటూరుచ జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధి : పేద బడుగు బలహీన వర్గాలకు భారత రాష్ట్ర సమితిలో సముచిత స్థానం లభిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తోట చంద్రశేఖర్ అన్నారు.శనివారం హైదరాబాద్‌లోని బిఆర్ఎస్ ఏపి క్యాంపు కార్యాలయంలో కాపు సంక్షేమ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు,రాధరంగా మిత్ర మండలి తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరా 2ట్ కృష్ణప్రసాద్ సహా పలు జిల్లాలకు చెందిన నాయకులు తోట సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా తోట చంద్రశేఖర్ మాట్లాడుతూ టిడిపి,వైసీపీ పాలనలో సామాన్యులు బ్రతకలేని దయనీయ పరిస్థితులు నెలకొన్నాయన్నారు.విపరీతంగా పెరిగిన నిత్యావసర ధరలు,కరెంట్ చార్జీలతో పేద,మధ్యతరగతి కుటుంబాలు కుదేలైపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ క్రమంలో రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రత్యామ్నాయంగా మారిందన్నారు.ఆంధ్రప్రాంత ప్రజలు ఏపిలో భారాస అధినేత కేసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని స్పష్టంచేశారు.బిఆర్ఎస్ బలోపేతానికి కృషిచేయాలని నూతనంగా పార్టీలో చేరిన వారికి తోట సూచించారు.

## '5 లక్షల కియా సెల్టోస్ విక్రయాలు'

విజయవాడ, జూన్ 17, ప్రభాతవార్త : కియా ఇండియా వారి మొదటి బెస్ట్ సెల్లింగ్ ప్రీమియం ఎస్యూవీ ఆరంభించిన కేవలం 46 నెలల్లో ఐదు లక్షల గుర్తుకు చేరుకుంది. 2019 ఆగస్టులో తమ ప్రయాణాన్ని ప్రారంభించిన కియా ఇండియా ఒరిజినల్ బడాస్ ఎస్యూయూవి విభాగం కోసం పునఃగుర్తించబడి, ఎంతో విలువను అందించింది. విభాగంలోనే మొదటిసారి ఫీచర్స్ మెరుగైన సామర్థ్యం శ్రేణిలో ప్రముఖ కనెక్టివిటి, భవిష్య డిజైన్‌తో ఆటోమోటివ్ పరిశ్రమలో భారతదేశానికి గర్వకారణంగా నిలిచింది.

## నిరసనలతో హోరెత్తిన చెరుకుపల్లి అంబేద్కర్‌కూడలి

చెరుకుపల్లి, జూన్ 17, ప్రభాతవార్తః పదవ తరగతి విద్యార్థి ఉప్పాల ఆమరనాథ్ మృతిపట్ల శనివారం మండలకేంద్రమైన చెరుకుపల్లి అంబేద్కర్ కూడలి బాధితుల ఆర్తనాదాలు నిరసనలతో హోరెత్తింది. బాలుని మృతికి కారకులైన నిందితులను వెంటనే కఠిన శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కుటుంబ సభ్యులు, బంధువులు , సామాజికవర్గీయులు శనివారం చెరుకుపల్లి అంబేద్కర్ కూడలిలో బాలుని మృతదేహంతో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఉదయం 8 గంటలకు ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ బాధితకుటుంబాన్ని పరామర్శించి గ్రామం నుంచి పార్టీ శ్రేణులు,కార్యకర్తలతో నిరసనగా చెరుకుపల్లి అంబేద్కర్‌సెంటర్‌కు



చేరుకున్నారు. ఉదయం 10.30 గంటల సమయంలో చెరుకుపల్లి అంబేద్కర్‌కూడలికి బాలుని మృతదేహంతో వచ్చిన అంబులెన్స్‌ను అడ్డుకున్నారు. మృతదేహాన్ని జాతీయ రహదారిపై ఉంచి తీవ్ర ఆందోళన చేపట్టారు. రాష్ట్రంలో ఇటువంటి అరాచక పాలన కొనసాగిస్తున్న సిఎం జగన్మోహనరెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోశాంతిభద్రతలు క్షీణించాయని అధికార పార్టీ నాయకులు ఇష్టారాజ్యంగా ఇటువంటి చర్యలను ప్రోత్సహిస్తున్నారని దీనికి త్వరలోనే తగిన సమాధానం చెబుతామన్నారు. మృతుని కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం ప్రభుత్వ ఉద్యోగంతోపాటు రక్షణ కల్పించాలని రెండు గంటలపాటు జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు. సంఘటనాస్థలానికి చేరుకుని డిఎస్‌పి మురళీకృష్ణ , ఆర్‌డిఓ పార్థసారథిలు శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్, బాధిత కుటుంబసభ్యులతో పలుమార్లు చర్చలు జరిపినప్పటికీ ఫలించలేదు. అప్పటికే మండల, పరిసర ప్రాంతాల నుంచి సామాజిక వర్గీయులు అధిక సంఖ్యలో సంఘటనా స్థలానికి చేరుకోవటంతో పరిస్థితి ఎటుదారితీస్తుందోనని ఉత్కంఠ నెలకొంది. చివరకు ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ.10లక్షలు, మృతుని సోదరికి అంగన్‌వాడీ కార్యకర్త ఉద్యోగం, మృతుని తల్లికి స్థలం కేటాయించి, ఇల్లు నిర్మించి ఇవ్వనున్నట్లు అధికారులు



వ్రాతపూర్వకంగా తెలియపర్చటంతో ఆందోళన విరమించుకున్నారు. అదేవిధంగా అమరనాథ్ మృతికి కారకులైన నిందితులకు సహకరించిన గ్రామంలోని వైకాపా నాయకుడిని కూడా చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ఈ కేసులో అతన్ని కూడా ముద్దాయిగా చేర్చాలని డిమాండ్ చేయటంతో దర్యాప్తును బట్టి తప్పకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ స్వయంగా అమరనాథ్ మృతదేహాన్ని మోస్తూ చెరుకుపల్లి మండల కేంద్రంనుంచి ఉప్పాలవారిపాలెం గ్రామ స్మశానవాటికకు చేరేవరకు అంతిమయాత్రలో పాల్గొన్నారు. మృతుని కుటుంబానికి తమ వంతుగా రూ.5లక్షల నగదును, పార్టీ పరంగా పూర్తి స్థాయిలో ఆదుకుంటామని ఆయన తెలిపారు.

**ఎంపి మోపిదేవికి మృతుని కుటుంబ సభ్యులు, బంధువుల నుంచి నిరసన**

శుక్రవారం నిందితుల చేతిలో హతమైన ఉప్పాల అమరనాథ్ కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణారావు శనివారం ఉదయం ఉప్పాలవారిపాలెం గ్రామం చేరుకున్నారు. అప్పటికే బాలుని మృతిపట్ల ఆగ్రహావేశాలతో ఉన్న కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు ఎంపి మోపిదేవిని అడ్డుకుని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. తమ గ్రామానికి రావద్దని ఇది ప్రభుత్వ చర్యలుగా భావిస్తున్నామని దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అయినప్పటికి ఎంపి మోపిదేవి స్థానికుల సహకారంతో కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.లక్ష నగదును అందజేసి కేసు దర్యాప్తుకు తన వంతుగా కృషిచేస్తామని నిందితులకు కఠినమైన శిక్షపడి బాధితులకు న్యాయం జరిగేలా నిస్వార్థంగా దర్యాప్తు జరిగేలా ఆదేశాలు జారీ చేస్తామన్నారు.

## కళాలయ మెలోడిస్ భక్తి సంగీత విభావరి

గుంటూరు కల్చరల్, జూన్ 17, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికగా శనివారం సాయంత్రం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఏవి రత్నాజీ ఆధ్వర్యంలో జరిగిన భక్తి సంగీత విభావరి అభిమానులను అలరించింది.కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు పి.మొగిలి,భరత్‌రెడ్డి,వి.ఎల్.మల్లేశ్వరరావు,రత్నాజీ




తమ 20వ కార్యక్రమంలో ప్రముఖ సినీ భక్తి గీతాలను శ్రావ్యంగా ఆలాపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.వీరికి కె.రవి బృందం చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.తొలుత కార్యక్రమాలను ఆలయ పాలకమండలి జ్యోతి ప్రకాశనంతో ప్రారంభించారు.సంస్థ వారు కళాకారులను అభినందించి సత్కరించారు.

## పాతగుంటూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

గుంటూరు క్రైమ్, జూన్ 17, ప్రభాతవార్త : గుంటూరు జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ గుంటూరు నగరంలో శనివారం ఈస్ట్ డివిజన్ పరిధిలోని పాతగుంటూరు పోలీస్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీచేశారు.అందులో భాగంగా పోలీస్టేషన్ పరిసరాలను,సిబ్బంది పనితీరును పరిశీలించి పలు సూచనలు చేశారు.అదేవిధంగా స్టేషన్‌లో నమోదైన కేసులు ముఖ్యంగా లాంగ్ పెండింగ్ కేసులపై దృష్టి సారించి,ఇతర ముఖ్యమైన కేసు ఫైల్స్‌ను విశ్లేషించి త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.పోలీస్టేషన్‌కు వచ్చే ఫిర్యాదిదారుల సమస్యలను తెలుసుకొని వారికి




న్యాయం చేయాలని అధికారులను కోరారు.స్టేషన్‌లో వివిధ కేసుల వివరాలను పాతగుంటూరు సిఐ సుబ్బారావు ను అడిగి తెలుసుకున్నారు.అనంతరం బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని స్టేషన్ అధికారులను ఆదేశించారు.రాత్రిపూట డ్యూటీ నిర్వహిస్తున్న సిబ్బంది ఫింగర్ ప్రింట్ డివైస్ పరికరాన్ని ఖచ్చితంగా ఉపయోగించాలని,ఆసమయంలో పాతనేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని ఫింగర్ ప్రింట్ డివైస్ రాత్రి సమయంలో మంత్రదండంలా



## ఆంధ్రా..ఆచరణాత్మకంగా కొనసాగాలి'

గుంటూరు కల్చరల్, జూన్ 17, ప్రభాతవార్త : ఆడదాం ఆంధ్రా పేరిట 46రోజులు క్రీడాసంబరాలు నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించడం,క్రీడాభివృద్ధికి తగిన కృషిచేస్తామని ప్రకటించడాన్ని అవగాహన సంస్థ స్వాగతించింది.అయితే ఈ ప్రకటన స్వల్పకాల సంబరాలు,ఆడంబరాలకే పరిమితం కాకుండా ఆచరణాత్మకంగా కొనసాగాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.కులమతాలకు,భాష,ప్రాంతాలకు అతీతంగా సమైక్యత,సమభావం,ఆటల ద్వారా అలవడతాయని అందుకే ఆటలు చదువులో ఒకభాగం కావాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.ఆడుదాం ఆంధ్రాని కొన్ని రోజుల సందడికే పరిమితం కాకుండా వ్యవస్థాగతమైన ఏర్పాట్లతో నిరంతరం కృషి కొనసాగించాలని వేలాది క్రీడాకారులు పాఠశాల మైదానం నుండి పుట్టుకు వచ్చేలా చూడాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## 'భూసార పరీక్షలు తప్పనిసరి'

ఎ కొండూరు, జూన్ 17, ప్రభాతవార్త: ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో ఈ ఖరీఫ్ సీజన్‌లో సన్న, చిన్నకారు రైతులు తమ భూములకు సంబందించి భూసార పరీక్షలు తప్పని సరిగా చేయించుకోవాలని మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఎస్‌కె టిప్పుసుల్తాన్ రైతులను కోరారు. ఈ భూసార పరీక్షలను అనుసరించి పంటల సాగు, ఎరువుల యాజమాన్యం పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని చీమలపాడు గ్రామంలో రైతులకు శనివారం టిప్పుసుల్తాన్ అవగాహన సదస్సు నిర్వహించారు. మండలంలో రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు ఉచితంగా భూసార పరీక్షలు నిర్వహించి ఫలితాలు వెల్లడిస్తామని, ఈ పరీక్షల తర్వాత రైతులకు అందచేసే విశ్లేషణ పత్రంలో నేలరంగు, స్వభావం, ఉదజని సూచన, సేంద్రియ కర్బనం నత్రజని నేలలో లభ్యమయ్యే భాస్వరం, సూక్ష్మపోషకాలు ఎంత మోతాదులో ఉన్నాయో




తెలుసుకుని వాటికి అనుగుణంగా సేంద్రియ, రసాయనెరువులు సిఫార్స్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయా గ్రామాల్లో ఆర్‌బికెల ద్వారా రైతుల భూముల నుండి 1479 మట్టి నమూనాలను ఆయన పర్యవేక్షించారు. సేకరించిన నమూనాలను గొల్లపూడి భూసార పరీక్షా కేంద్రానికి పంపి ఉచితంగా పరీక్ష చేసి విశ్లేష ఫలితాలు ఇస్తామని తెలిపారు. ఆశక్తి ఉన్న రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లో సంప్రదించాలని ఎవో ఎస్‌కె టిప్పుసుల్తాన్ కోరారు. మండల ఎఇవో అగ్నిపర్తి రామచంద్రరావు, విహెచ్‌ఎ ఎం.వెంకటేశ్వరరావు సన్న, చిన్నకారు రైతులు పాల్గొన్నారు.

## మింత్రా ఎండ్ ఆఫ్ రీజన్ సేల్‌లో ఉబర్ కూల్‌ఫీచర్లు

విజయవాడ, జూన్ 17, ప్రభాతవార్త : మింత్రా ఎండ్ ఆఫ్ రీజన్ సేల్ 18వ ఎడిషన్ ఆరువేలకు పైగా ప్రసిద్ధ దేశీయ, అంతర్జాతీయ డి2సి బ్రాండ్‌ల నుంచి 20లక్షలకు పైగా ఫ్యాషన్, సౌందర్యం, జీవనశైలి ఉత్పత్తులతో అందుబాటులోకి వచ్చింది. ఎండ్ ఆఫ్ రీజన్ సేల్ సమయంలో వినియోగదారులు తప్పకుండా తనిఖీ చేసి షాపింగ్ చేసుకునేందుకు ఉపయోగించుకోవలసిన ఐదు ఉబర్ కూల్ ఫీచర్‌లు ఉన్నాయి.

## 'బాల్య వివాహాల నిశ్చితార్థాలు అడ్డుకోవటంలో అధికారుల కృషి అభినందనీయం'

ఎ కొండూరు, జూన్ 17, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపివో జి.ఝాన్సీ ఆదేశాల మేరకు ఎ కొండూరు, కంభంపాడు అంగన్‌వాడీ సెక్టార్ సూపర్‌వైజర్లు టి.శివకుమారి (టూ ఇన్ వన్) ఎంఎస్‌కెలు, కార్యకర్తలు బాల్య వివాహాలు, నిశ్చితార్థాలు జరిగే ప్రదేశాలకు ఆగమేఘాలపై వెళ్లి వాటిని కట్టుదిట్టంగా అడ్డుకోవడంలో వీరు చేస్తున్న కృషిని ఆయా గ్రామాల ప్రజలు మహిళలు ప్రశంసిస్తున్నారు. సిడిపివో సూపర్‌వైజర్ ఎంఎస్‌కెలు, అంగన్‌వాడీ సెంటర్ల కార్యకర్తలు ఎ కొండూరు, కంభంపాడు సెక్టార్ పరిధిలో బాల్య వివాహాలు వాటిని చేయడంలో నిర్వహించే నిశ్చితార్థాల వల్ల జరిగే అనర్థాలు సమాజంపై పడే చెడు ప్రభావాలు,



నష్టాలను వీరు ముఖ్యంగా దళిత పేటల్లో గిరిజన లంబాడా తండాల్లో ముస్లీం మైనార్టీ మొహల్లాల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఈ బాల్య వివాహాలు నిశ్చితార్థాల సమాచారాన్ని పకడ్బందిగా సేకరించి వాటిని అడ్డుకొని ఆయా కుటుంబాల వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం ద్వారా వారు అనర్థాలను అర్థం చేసుకోవడం ద్వారా వీటిని అరికట్టడంలో పూర్తిగా సఫలమవుతున్నారు. 8న మండలంలోని కోడూరు, చీమలపాడు (హెచ్‌వాడ) గ్రామాల్లో బాల్య వివాహాలు చేయడం కోసం నిశ్చితార్థం విషయాలను వెంటనే పసిగట్టి మండల తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, సిడిపివో జి.ఝాన్సీ సూపర్‌వైజర్ టి.శివకుమారి, ఆయా గ్రామాల ఎంఎస్‌కె లు అంగన్‌వాడీ కార్యకర్తలు వెళ్లి బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే నష్టాలు, అనర్థాలను గురించి ఆడపిల్లకు 18 ఏళ్లు నిండిన తర్వాత పెళ్లి చేయాలని బాల్య వివాహాలు చేస్తే పోక్సో చట్టం ద్వారా శిక్షకు గురవుతారని అధికారులు కౌన్సిలింగ్ ద్వారా హెచ్చరిండం వల్ల ఆడపిల్లల తల్లిదండ్రుల్లో చైతన్యం తెచ్చి వారి వద్ద నుండి అధికారులు హామీ తీసుకోవడం ద్వారా సిడిపివో తహసీల్దార్, సూపర్‌వైజర్, ఎంఎస్‌కెలు అంగన్‌వాడీ కార్యకర్తల పనితీరును బాద్యత, నిబద్ధతను మండల ప్రాంత ప్రజలు, మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

## భావజాలమే జీవనశైలిగా మార్చుకున్న నగ్నముని: 'ఆలపాటి'

**తెనాలి,జూన్ 17, ప్రభాతవార్త :** స్పష్టమైన విధానంతో చెప్పాలనుకున్న అంశాన్ని తనదైన భావజాలంతో విపులీకరించడమే కాక అదే భావజాలాన్ని జీవనశైలిగా మార్చుకుని ఆదర్శంగా కొనసాగుతున్న మహాముని నగ్నముని అని ఆయన రచనలు సమాజంపై ఎటువంటి ప్రభావాన్ని చూపుతాయో ఎమర్జీ టైమ్‌లో విలోమ కథలుగా పాఠకులకు చేరువైన రచనలు చెబుతాయని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు.



శనివారం సాయంత్రం కవిరాజా పార్కులోని సీనియర్ సిటిజన్స్ సమావేశ మందిరంలో తెనాలి ప్రచురణలు ఆధ్వర్యంలో నగ్నముని రచనలైన నవగ్రహణం, విలోమకథలు గ్రంధావిష్కరణ సభకు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించగా ప్రముఖ వైద్యులు డాక్టర్ కొత్త శివరామకృష్ణప్రసాద్ ఆత్మీయ అతిధిగా పాల్గొని గ్రంధావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పలువురు సాహితీ వేత్తలు విలోమకథల విలువలను తమదైన శైలిలో విపులీకరించారు. రచయిత జి.లక్ష్మీ తమ ప్రసంగంలో విలోమ కథల విలువలను వివరించారు. ఆత్మీయ అతిధిగా డాక్టర్ టి.శారదను సముచిత రీతిన సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంబటి సురేంద్రరాజు, ఎన్.ఆర్.తపశ్వి, రాజగోపాల్, శ్రీనివాస్, జి.ఎస్.నాగేశ్వరరావు తదితర ప్రముఖులు నగ్నముని రచనలపై వారి అభిప్రాయాలను వెల్లడించగా పలువురు సాహితీ వేత్తలు, కళాకారులు, కవులు, రచయితలు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని తెనాలి ప్రచురణలు నిర్వాహకులు సి.హెచ్.సురేష్ పర్యవేక్షించారు.

## 'శ్రీశ్రీ రచనలు చైతన్యకర దీపికలు'

**తెనాలి,జూన్ 17, ప్రభాతవార్త :** శ్రీశ్రీ రచనలు చైతన్యకద దీపికలని యువతలో ఉత్తేజాన్ని పెంచే తీరుగా ఆయన రచనలు కొనసాగాయని భౌతికంగా ఆయన సమాజంలో లేకపోయినా ఆయన రచనల ద్వారా ఆధునికతను కోరుకునే సాహితీ ప్రియుల మనస్సుల్లో కొలువై ఉంటారని ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ అన్నారు.



శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో స్థానిక రచన చెరువు వద్ద గల డాంగే వారి వీధిలో శ్రీశ్రీ 40వ వర్ధంతి సభను శనివారం నిర్వహించారు. శ్రీశ్రీ కళావేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభకు కమిటీ అధ్యక్షుడు రంగిశెట్టి రమేష్ అధ్యక్షత వహించగా సంస్థ గౌరవాధ్యక్షుడు పెద్దేటి యోహాను ముఖ్య అతిధిగా ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ శ్రీశ్రీ సాహిత్య విలువల గురించి వారి రచనల ప్రాధాన్యతను గురించి వివరిస్తూ ఘనంగా నివాళి అర్పించారు. ప్రముఖ అభ్యుదయ కవి ఆటా పురస్కార గ్రహీత ఆళ్ళ నాగేశ్వరరావు పద్యకవి విష్ణుమొలకల భీమేశ్వరప్రసాద్, ఎం.వి.రఘునాధరావు, షేక్ అస్మతున్నిసాభేగం, పాతూరి సుబ్రమణ్యం, వినుకొండ శ్రీరామమూర్తి, చందు ఉమామహేశ్వరరావు శ్రీశ్రీ చిత్రపటం చెంత పువ్వులుంచి ఘనంగా నివాళులర్పించారు.

## నేరప్రవృత్తి వీడి సత్ప్రవర్తనతో మెలగండి

**: రూరల్ ఎస్ఐ వెంకటేశ్వర్లు**

**తెనాలి,జూన్ 17, ప్రభాత వార్త :** తెనాలి రూరల్ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో పలువురు పాత నేరస్తులకు, రౌడీషీటర్లకు శనివారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. రూరల్ ఎస్ఐ వెంకటేశ్వర్లు పాత నేరస్తుల నుద్దేశించి మాట్లాడుతూ రౌడీషీట్ ఉన్న ప్రతి ఒక్కరిపై పోలీసు నిఘా ఉంటుందని,



పాత పద్ధతులు మానుకుని సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొంటే అందుకు బాధ్యులైన వారిపై చర్యలు కఠినంగా ఉంటాయని మండల పరిధిలోని రౌడీషీటర్లను హెచ్చరించారు. ఈ కౌన్సిలింగ్‌లో మండల పరిధిలోని పాత నేరస్తులు, రౌడీషీటర్లు ఉన్నారు.

## 'భాస్కరరావు మృతి పార్టీకి తీరనిలోటు'

**భట్టిప్రోలు,జూన్ 17, ప్రభాత వార్త :** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు తెలుగుదేశం పార్టీ నాయకులు పెసర్లంక మాజీ సర్పంచ్ గొల్లపల్లి భాస్కరరావు మృతి తీరనిలోటని మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, మాజీ ఎమ్మెల్సీ ముమ్మనేని వెంకట సుబ్బయ్యలు అన్నారు. అనారోగ్యంతో నున్న భాస్కరరావు శనివారం ఉదయం మండలంలోని పెసర్లంకలోని ఆయన స్వగృహంలో మృతి చెందారు. విషయం



తెలుసుకున్న ఆనందబాబు, ముమ్మనేని తదితరులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భాస్కరరావు పెసర్లంక గ్రామ సర్పంచ్‌గా 23సంవత్సరాలు పని చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడి తెలుగుదేశం అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. వీరి వెంట వేమూరు నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు వేములపల్లి జగన్నాధరావు, కొల్లూరు మాజీ ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూధప్రసాద్, డివల్‌కే ప్రసాదు, నూతక్కి అనిల్‌బాబు, బోరుగడ్డి వెంకటస్వామి, గ్రామ సర్పంచ్ వేములపల్లి వెంకటేశ్వరరావు, వేములపల్లి రాఘవేంద్రరావు, వి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జులై నుండి ఇళ్లవద్దనే పోషకాహారం పంపిణీ

**ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి సునీత**

**తెనాలి,జూన్ 17, ప్రభాత వార్త :** గర్భవతులు, బాలింతలకు జులై మాసం నుండి గతంలో మాదిరిగా ఇళ్ళవద్దనే పోషకాహారం పంపిణీ చేయనున్నట్లు తెనాలి ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ఎం.సునీత అన్నారు. ఇటీవలే ఐసిడిఎస్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన సునీత శనివారం మీడియాతో మాట్లాడుతూ తెనాలి పట్టణం, రూరల్ మండలం కొల్లిపర మండలంతో కలుపుకుని ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గర్భిణీలు, బాలింతలు 2519మంది ఉన్నారని తెలిపారు. గర్భవతికి బాలింతకు మూడు కిలల బియ్యం, కిలో కందిపప్పు, అరకిలో నూనె, 25గ్రుడ్లు, రాగిపిండి, ఐదు లీటర్ల పాటు, రెండు కిలల అటుకులు, ఒక కిలో



కర్జూరం, పావుకిలో చిక్కీలు, పావుకిలో బెల్లం వంతున పోషకాహార పంపిణీ ఉంటుందన్నారు. నెలలో రెండు విడతలుగా పోషకాహార పంపిణీ చేపడతామన్నారు. మొదటి విడత 1నుండి 5వ తేది లోపు, 2వ విడత 16,17తేదీల్లో పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు.

## 'అసంపూర్తిగాఉన్న గృహాలను పూర్తి చేయాలి'

**భట్టిప్రోలు,జూన్ 17, ప్రభాత వార్త :** గ్రామంలోని జగనన్న కాలనీ లే ఔట్లలో అసంపూర్తిగా నున్న గృహాలు లబ్ధిదారులు పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ హనుమంతరావు అన్నారు. హౌసింగ్ డే సందర్భంగా మండలంలోని ఐలవరం గ్రామంలోని పద్మశాలీయ కళ్యాణ మండపంలో జరిగిన లబ్ధిదారుల అవగాహన సదస్సుకు గ్రామ సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. హనుమంతరావు మాట్లాడుతూ మరి కొంత మంది ప్రారంభించకపోవడం సరికాదని, అటువంటి వారి పట్టాలు రద్దు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందించే రాయితీలు వినియోగించుకుని సకాలంలో ఇల్లు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుమ్మ చంద్రశేఖర్, రావూరి సౌమ్య, ఈఓపిఆర్‌డి రాగి, సచివాలయ సిబ్బంది, వెలుగు సిసి, యానిమేటర్లు, వాలంటీర్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## విద్యావస్థలో సమూల మార్పులు చేసిన ఘనత వైకాపాకే దక్కుతుంది

**బాపట్ల.జూన్17,ప్రభాతవార్త :** దేశ చరిత్రలో ఎవ్వరూ చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యావస్థలో సమూల మార్పులు చేశారని రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. స్థానిక వ్యవసాయ కళాశాలలోని బివినాద్ అడిటోరియంలో శనివారం జిల్లా స్థాయి



జగనన్న అణిముత్యాలు ప్రతిభా పురస్కారాల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరా ్పటు చేసిన సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా ప్రాధాన్యత గుర్తించి పేదరికం వలన పిల్లల చదువులు అగిపో కూడని విద్యా వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. రా ష్ట్రంలో పాఠశాలలను మూడు దశల్లో నాడు నేడు కార్యక్రమం కింద వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. రాష్ట్రంలో పేద పిల్లల చదువుకోసం అమ్మవడి,వసతి దీవెన,విదేశీ విద్యా కార్య రకమాల ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ అత్యుత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు,అవార్డులు,నగదు పురస్కారాన్ని ఇచ్చి ప్రోత్సాహించడానికి జగనన్న అణిముత్యాలు కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ రా ష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని అభివృద్ధి చేయడానికి అధిక నిధులు ఖర్చు చేస్తుందన్నారు. విద్యార్థులు విద్యమీద దృష్టి పెట్టి చదవాలన్నారు. విద్యార్థులు మంచి లక్ష్యాలతో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ సందర్భంగా 10వ తరగతి పరీక్షల్లో అత్యధికమార్కులు సాధించిన 14 మందికి 14.55 లక్షల రూపాయల చెక్కులను మంత్రి జిల్లా కలెక్టర్ విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కరణం బలరాం కృష్ణమూర్తి,రాష్ట్ర మారె ్కటింగ్ సహకార ప్రభుత్వ సలహాదారులు బత్తుల బ్రహ్మారెడ్డి,అద్దంకి మాజి ఎమ్మెలే ్య బాచినచెంచు గరటయ్య,జాయింట్ కలెక్టర్ సిహెచ్ శ్రీధర్,విదా ్యశాఖ ఆర్‌జెడి సుబ్బారావు,జిల్లా విదా ్యశాఖాధికారి రామారావు,ఆర్‌డివో రవీంద్ర,విద్యాశాఖ అధికారులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రైఫిల్ షూటింగ్‌లో కెఎల్‌యు విద్యార్థి మహేష్‌కు నాలుగు పతకాలు

**మంగళగిరి, జూన్ 17, ప్రభాతవార్త :** ఈనెల 4నుంచి 16వరకు త్రివేండ్రంలో జరిగిన రైఫిల్ షూటింగ్ సంఘం ఆధ్వర్యంలో కుమార్ సురేందర్ సింగ్ మెమోరియల్ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో కెఎల్ డిమ్డ్ యూనివర్సిటి లో సిఎస్ ఐటి ద్వితీయ సంవత్సరం చదువుతున్న మద్దినేని ఉమామహేష్ అనే విద్యార్థి సీనియర్ విభాగంలో 10మీటర్ల ఎయిర్ రైఫిల్ షూటింగ్‌లో బంగారు పతకం సాధించాడు. దీంతోపాటు యూత్ మిక్స్‌డ్‌లో మరో బంగారు పతకంతో పాటు రెండు రజతాలను సాధించి జాతీయస్థాయిలో ఆంధ్రప్రదేశ్‌ను 4వ స్థానంలో నిలిపి రికార్డు సృష్టించాడు. దీంతో రాష్ట్రంలోని రైఫిల్ షూటింగ్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా కెఎల్ వరి ్సటీలోని క్రీడా విభాగం అసోసియేట్ డీన్ డాక్టర్ కె.హరికిషోర్ మాట్లాడుతూ తమ విశ్వవిద్యాలయంలో క్రీడలకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ఇటీవల కాలంలో జరిగిన కౌన్సిలింగ్‌లో కూడా క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి రాయితీలు కూడా ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధి వర్మ,ప్రొఫెసర్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావు,క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ హరికిషోర్,వ్యాయామ అధ్యాపకులు మద్దినేని ఉమామహేష్‌ను అభినందించారు.

## అర్హులందరికీ పథకాలు అందించాలి

**- మునిసిపల్ ప్రత్యేకాధికారి పి.వెంకట నారాయణ**

**పొన్నూరు,జూన్ 17,ప్రభాతవార్త:** అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని, అందుకు వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని మునిసిపల్ ప్రత్యేకాధికారి పి.వెంకట నారాయణ ఆదేశించారు. స్థానిక రోటరీ కళ్యాణ మండపంలో శనివారం జరిగిన వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది శిక్షణా కార్యక్రమంలో ఆయన పలు



సూచనలు చేశారు. చిన్న చిన్న కారణాలతో అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు అందకపోతే వారికి కూడా పథకాలు అందే విధంగా చూడాలన్నారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది గడప గడపకు తిరిగి ఆ కుటుంబానికి సంబంధించిన పథకాలు ఏమైనా అర్హులై ఉండి రానట్లయితే ఎందుకు రాలేదో తెలుసుకొని వాటిని సరిదిద్ది వారికి కూడా అందే విధంగా చూడాలన్నారు. ఆయా కుటుంబాలకు అవసరమైన వివిధ రకాల సర్టిఫికెట్లను కూడా అక్కడే అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ సిఎంఎ నయీం అహ్మద్, మునిసిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యక్కటి హనుమాన్ ప్రసాద్, మునిసిపల్ మేనేజర్ తిరుమలశెట్టి వెంకట్రావు, పట్టణ ప్రణాళికాధికారి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయుడు కరీముల్లాకు ఘన నివాళి


**పొన్నూరు,జూన్ 17,ప్రభాతవార్త:** సీనియర్ పాత్రికేయుడు షేక్ కరీముల్లా హఠాన్మరణం చెందారు. . అందరితో కలుపుగోలుగా ఉండే కరీముల్లా మృతి పాత్రికేయులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండి వార్తా కథనాలను ప్రచురించి ఎన్నో సమస్యలకు పరిష్కారాన్ని చూపారు. కరీముల్లా మృతి వార్త తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కరీముల్లా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



మృతికి గల కారణాలను గెలుసుకొన్నారు. కరీముల్లా భౌతకకాయంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. మంచి జర్నలిస్టును కోల్పోయాని విచారం వ్యక్తం చేశారు. మంచి, మంచి కథనాలను ప్రచురించిన కరీముల్లా సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకొన్నారన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అందుబాటులో లేక రాలేకపోయారు. కరీముల్లా మరణ వార్త తెలుసుకొని కుమిలిపోయారు. ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించారు. కరీముల్లా తనయుడు మాజీ కౌన్సిలర్ షేక్ నయీంబాషాను మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. కరీముల్లా మృతికి సంతాపం వ్యక్తం చేసినవారిలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, మైనార్టీ కమీషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహ్మద్(మాము), మునిసిపల్ మాజీ ఛైర్‌పర్సన్ డాక్టర్ నల్లమోతు రూత్‌రాణి, నాయకులు బోయిన శివనాగరాజు, షేక్ షఫాయితుల్లా, పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్లు ఉన్నారు.

## ఫ్రీ ఆడిట్ విధానంపై మున్సిపల్ అధికారులకు అవగాహన


**తెనాలి,జూన్ 17, ప్రభాత వార్త :** గుంటూరు, బాపట్ల జిల్లాలోని పురపాల సంఘాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న ఫ్రీ ఆడిట్ విధానంపై సంబంధిత శాఖ ఉన్నతాధికారులు ఆధ్వర్యంలో తెనాలి మున్సిపల్ కార్యాలయంలో




శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు రాష్ట్ర ఆడిట్‌శాఖ డైరెక్టర్ ఆర్.హరిప్రకాష్ ఉప సంచాలకులు నాగశ్రీనివాసరావు, జిల్లా ఆడిట్ అధికారి ధనలక్ష్మీ, బాపట్ల జిల్లా ఆడిట్ అధికారి పద్మజ, తెనాలి మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు, పలువురు మున్సిపల్ అధికారులుఈ అవగాహన సదస్సులో పాల్గొన్ని వారికున్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండ

**రేపల్లెరూరల్, జూన్ 17, ప్రభాతవార్త :** బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం పరిధిలోని చెరుకుపల్లి మండలం ఉప్పాళ్ళవారిపాలెంలో 10వ తరగతి బాలుడి హత్య సంఘటనపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి స్పందించారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. శనివారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం



పార్టీ నాయకులు శవ రాజకీయాలు చేయటం తగదన్నారు. ఉప్పాళ్ళవారిపాలెంలో మృతి చెందిన 10వ తరగతి విద్యార్థి అమర్‌నాద్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియాతో పాటుగా నివేశన స్థలం ఇచ్చి ఇల్లు కట్టించి ఇస్తామన్నారు. మృతుడి అక్కకు ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. శు క్రవారం ఉదయం హత్య జరిగిన 24 గంటల్లోపే నిందితులను అరెస్టు చేయటం జరిగిందని ఆయన తెలియచేశారు. స్థానిక శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ కులాన్ని రెచ్చకొట్టి శవ రాజకీయం చేస్తూ గ్రామస్తులను రహదారిపై బైఠాయింపచేయటం దారుణమన్నారు. బాధిత కుటుంబానికి తాను లక్ష రూపాయల నగదును మృతుడి అక్కకు ఇవ్వగా ఆ ప్రాంతంలో ఉన్న కుటుంబానికి సంబంధం లేని వ్యక్తి ఆ లక్ష రూపాయలను రోడ్డుపైకి విసిరివేయటం దారుణమన్నారు. బాధితులకు అండగా నిలిచేందుకు తాను చర్యలు తీసుకుంటుంటే తెలుగుదేశం పార్టీ నాయకులు కులాన్ని రెచ్చకొట్టే విధంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. గతంలో రేపల్లె మండలం గుడ్డికాయలంకకు చెందిన ఓ వ్యక్తి పోలీస్ స్టేషన్ బాత్రూమ్‌లో మృతి చెందితే అప్పుడు అధికారంలో ఉన్న తెలుగుదేశం ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ కుల రాజకీయం చేసి తన కులస్తుడైన సి.ఐని కాపాడారా లేదా అని ప్రశ్నించారు. ఇటీవల కాలంలో పట్టణంలని 14వ వార్డు కౌన్సిలర్ అన్నె రామకృష్ణను అదే పార్టీకి చెందిన టిడిపి నాయకులు హత్య చేస్తే ఇప్పటివరకు ఎందుకు నోరు తెరవలేదని ఆయన ప్రశ్నించారు. కులాల మధ్య చిచ్చుపెట్టడం, శవరాజకీయాలు చేయటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో బొర్రా శ్రీనివాసరావు, పెద్దపల్లి జాన్‌హానుక్, రామాని కోటేశ్వరరావు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## బాలుడిపై పెట్రోల్ దాడి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-బిసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పారేపల్లి మహేష్**

**మంగళగిరి, జూన్ 17, ప్రభాతవార్త :** చెరుకుపల్లి మండలం ఉప్పలవారి గ్రామంలో 10వ తరగతి చదువుతున్న అమర్‌నాథ్ అనే కుర్రవాడిపై జరిగిన పెట్రోల్ దాడి హత్యను ఖండిస్తూ నిందితులను కఠినంగా శిక్షించాలని గుంటూరు జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు పారేపలి మహేష్ డిమాండ్‌చేశారు. మంగళగిరి పట్టణంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ మాట్లాడుతూ బిసీలపై దాడులు అఘాయిత్యాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలుపుతామని అన్నారు. కార్యక్రమంలో బీసి సంక్షేమ సంఘం జిల్లా కో-ఆర్డినేటర్ కాగితాల స్వాతిగౌడ్,నియోజకవర్గ అధ్యక్షులు ఉడతా శ్రీనివాస్,నియోజకవర్గ జాయింట్ సెక్రటరీ తిరువీధుల కిరణ్,మంగళగిరి పట్టణ సెక్రటరీ ఎనుముల నరసింహారావు,దుగ్గిరాల మండల అధ్యక్షురాలు మాదు నాగదుర్గ,మధు,వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## షాలేం రాజుకు విశిష్ట సేవా భూషణ్ పురస్కారం

**భట్టిప్రోలు,జూన్ 17, ప్రభాత వార్త :** మండలంలోని పల్లెకోన గ్రామంలో స్థాపించబడిన గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతేపల్లి జోష్ణ షాలెంరాజులకు శనివారం పురస్కారం అందుకున్నట్లు ఫౌండేషన్ సభ్యులు యన్నం సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల ఎన్జీవో హోంలో జరిగిన లిటిల్ చాంప్ అకాడమీ, టిఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో జోష్ణ మరియుషాలెం రాజులు ఇదరువురకు జాతీయ సామాజిక విశిష్టసేవా భూషణ్ పురస్కారం, మరియు నేషనల్ ఐకాన్ అవార్డులు అందుకున్నట్లు



సురేష్ తెలిపారు. షాలేంరాజు దంపతులు అవార్డులను బాపట్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కె.ఉమ మరియు లిటిప్ చాంప్ అకాడమీ డైరెక్టర్ బుచ్చేశ్వరరావు చేతుల మీదుగా అందుకున్నారు. భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రామంలో గ్రేస్ ఫౌండేషన్ సంస్థ షాలెంరాజుచే స్థాపించబడిన అప్పటి నుండి ఇప్పటి వరకు కుల, మత వర్గ బేదాలు లేకుండా పేద, బడుగు, బలహీన వర్గాల వారికి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సురేష్ తెలిపారు. గ్రేస్ ఫౌండేషన్ సంస్థకు గతంలో కూడా రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా అనేక అవార్డులు వీరు అందుకున్నట్లు పేర్కొన్నారు.

## అధికారపార్టీ వారికే ఇళ్ల పంపిణీ రాజకీయం కాదా?

**: వైకాపా నేతలకు 'తూనుగుంట్ల' సూటిప్రశ్న**

**భట్టిప్రోలు,జూన్ 17, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలకు తావు లేదన్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి గుడివాడలో చంద్రబాబునాయుడు నిర్మించిన టిడ్కో ఇళ్ళ పంపిణీలో 1600మంది లబ్ధిదారులను తొలదించి అధికార పార్టీ వాళ్ళకు ఇవ్వటం రాజకీయం కాదా అని తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా విమర్శించారు. శనివారం ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది టిడ్కో ఇళ్ళు నిర్మాణం 90శాతం పూర్తి చేస్తే జగన్‌రెడ్డి నాలుగేళ్ళ పాలనలో 10శాతం పనులు పూర్తి చేయకపోగా నాడు లబ్ధిదారుల వాటా డబ్బులు చెల్లించిన వార్లను తీసేసి, అధికార పార్టీ వాళ్ళ కార్యకర్తలకివ్వటాన్ని ఆయన తప్పు పట్టారు. వేల కోట్లతో చంద్రబాబు పూర్తి చేసిన ఇళ్ళను జగనఽ్రడ్డి రంగులు వేసుకుని పంచుకున్నాడని సాయిబాబా



విమర్శించారు. జగన్‌రెడ్డి పాలనలో సంక్షేమ పథకాల అమలులో పారదర్శకంగా అమలు చేస్తామన్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి టిడ్కో ఇళ్ళ పంపిణీలో నాటి లబ్ధిదారులను మార్చి తమ పార్టీ కార్యకర్తలకు ఇవ్వటమేనా పారదర్శకత అంటే అని సాయిబాబా ప్రశ్నించారు. కనీసం గత లబ్ధిదారులు కట్టిన డిపాజిట్ మొత్తములను కూడా తిరిగి ఇవ్వని ఘనత కూడా జగన్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మిగిలి ఉన్న టిడ్కో ఇళ్ళ మిగులు పనులు పూర్తి చేసి, 5సంవత్సరాల క్రితం ఎంపిక చేసిన డిపాజిట్ కట్టిన లబ్ధిదారులకు ముందుగా పంపిణీ చేయాలని ప్రభుత్వానికి సాయిబాబా విజ్ఞప్తి చేశారు. పార్టీ నాయకులు కుక్కల వెంకటేశ్వరరావు, గాత్రం నారాయణ, కటకం కుమారస్వామి, సయ్యద్ కలాం, షేక్ కౌసర్ ఆలీ, వేల్పూరి నాగేశ్వరరావు, యర్రంశెట్టి శంకర్, ఆదిన బసవపున్నయ్య, డొక్కు శ్రీనివాసరావు, కంభం సుధీర్, మద్దుల గోవిందరాజులు, కట్టా శరత్‌బాబు, బట్టు మోహన్, పెదలంక సుబ్బారావు, పొనుగుపాటి శివ నాగభిక్షం తదితరులు పాల్గొన్నారు.

## మోహన్‌పై దాడి దుర్మార్గమైన చర్య

**కొల్లిపర,జూన్ 17 ప్రభాతవార్త:** పిడపర్రు మాజీ సర్పంచ్..టీడీపీ నాయకుడు వేమూరు మోహన్‌పై మట్టి తవ్వకాలు అడ్డుకున్నందుకు దాడి చేయటం దుర్మార్గమైన చర్య అని టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు అన్నారు. శనివారం మండల కేంద్రం కొల్లిపర టీడీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ నేతలు అసత్య ప్రచారాలు మానుకోవాలన్నారు. మున్నంగి వైసీపీ నేత చంద్రశేఖర్‌రెడ్డి ఎటువంటి అనుమతులు లేకుండా చెరువులో మట్టి తవ్వకాలు జరపటమే కాకుండా ఈ గొడవకు మాకు ఎటువంటి సంభందంలేదని. .మాజీమంత్రి రాజేంద్రప్రసాద్ తమ కుటుంబంపై కావాలనే కక్షకట్టి కేసులు పెట్టిస్తున్నట్లు చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు .రాజేంద్రప్రసాద్ కక్షపూరిత రాజకీయాలు చేయనవసరం లేదన్నారు. ప్రతి నిత్యం చంద్రశేఖర్‌రెడ్డి



తమ లారీలతో ఇసుక..మట్టి మాఫియా చేయటమే కాకుండా ప్రతిపక్ష నాయకుడైన రాజేంద్రప్రసాద్‌ను విమర్శించడం సరికాదన్నారు. సమావేశంలో టీడీపీ ఎస్సీ నాయకులు ఆరే శేఖర్,కనపాల రవి,దర్శి మనోజ్,యల్లమాటి కిషోర్,మున్నంగి దావీదు,బడుగు డేవిడ్,గల్లే గంగాధర్,చింతల రాజశేఖర్,బెజ్జం ప్రవీణ్,టీడీపీ నాయకులు మార్కండేయులు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న అన్న మొబైల్ క్యాంటీన్ అన్నదానం

**చిలకలూరిపేట, జూన్17, ప్రభాతవార్త:** అన్న మొబైల్ క్యాంటిన్ ద్వారా అన్నదాన కార్య క్రమం పట్టణంలో అనేకమంది పేదలకు, అనాధలకు అండగా నిలుస్తుందని, ప్రతిరోజు రుచికరమైన భోజనం పేదలకు అందిస్తున్నామని ప్రత్తిపాటి ఫౌండేషన్ సేవలను ప్రజలు కొనియాడుతున్నారని టిడిపి నేతలు అన్నారు. శనివారం పట్టణంలోని గడియారస్థంభం సెంటర్‌లో కృష్ణవేణి విద్యాసంస్థల వితరణతో 500మందికి అన్న క్యాంటిన్ ద్వారా రుచికరమైన భోజనం అందించినట్లు టిడిపినాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తిరుమలశెట్టి శ్రీనివాసరావు, అద్దంకి ఉదయశంకర్‌సింగ్, జవ్వాజి బుచ్చిబాబు, రామారావు, తదితరులు స్వచ్ఛందంగా సేవలు అందించారు.



# ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ40వేల ఆర్థికసాయం

**నాదెండ్ల, జూన్17, ప్రభాతవార్త:** మండలంలోని మల్లాయిపాలెం, మైనంపాడు గ్రామాలలోని టిడిపి నాయకుల కుటుంబాలకు శనివారం రూ40వేలు ఆర్థిక సహాయాన్ని ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా టిడిపి నాయకులు ఆయా కుటుంబాల సభ్యులను అందచేశారు. గ్రామాలలోని పార్టీ సీనియర్ నాయకురాళ్లు ఎం శాంతమ్మ, మరియు షేక్ మీరాబీలు ఇటీవల మరణించారు. ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా వీరి కుటుంబాలకు ఒక్కొక్కరికి 20వేలు చొప్పున మొత్తం 40వేలు అందించారు. ఈ కార్యక్రమ ంలో నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, 1వ క్లస్టర్ ఇంచార్జ్ మల్లవరపు జయప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షులు అంతయ్య, పార్టీ సీనియర్ నాయకులు రాఘవయ్య, సింగయ్య, మరియదాసు, ఖాజా షేక్, అజిత పాల్గన్నారు.



# నారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ4.20 లక్షల ఆర్థికసాయం

**నాదెండ్ల, జూన్17, ప్రభాతవార్త:** మండలంలోని గొరిజవోలు గ్రామంలో శనివారం 42మంది ఆర్థికంగా వెనుకబడిన టిడిపి కార్యకర్తలకు ఒక్కొక్కరికి రూ10వేలు వంతున మొత్తం రూ 4లక్షల 20వేలు ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో కుంటా సదాశివరావు, వి వాసు, యన్నం వెంకటరామిరెడ్డి, కాటా శ్రీదర్, దగ్గుమల్లి కోటేశ్వరరావు, కనపర్తి బుజ్జి, దివ్యరాఘవయ్య, ముత్యాల అచ్చేశ్వరరావు, పొన్నం పోతురాజు, దివ్యభార్గవ్, నార్నె శివయ్య, మిక్కిలి శేఖర్‌బాబు, నార్నె భద్రయ్య, పల్లెపోగు ఇస్రాయేలు, లక్కపోగు పెద్దబాబు, యడ్ల సుధాకర్, బొర్రా అప్పారావు, షేక్ రహంతుల్లా, షేక్ మజిత, సయ్యద్‌జిలాని, కుర్రా అప్పారావు, పావులూరి శ్రీనివాస్, నాగబైరు శ్రీరామమూర్తి, కల్లూరి చిన్న శ్రీరాములు, పోపూరి రాఘవయ్య, కొంద్రగుంట శ్రీనివాసరావు, పి భక్తవత్సలం, కె వసంత్, చుండి వెంకట సురేష్‌కుమార్, యడ్ల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పేర్ని నాని వ్యాఖ్యలు అనుచితం

**'జనసేన' నేత పెంటేల బాలాజీ**

**చిలకలూరిపేట, జూన్17, ప్రభాతవార్త:** పేర్ని నానీ, సంజనాలు నోరు అదుపులో పెట్టుకోండి అని జనసేన నాయకుడు పెంటేల బాలాజీ హెచ్చరించారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 14వతేదీన బుధవారం ప్రత్తిపాడు నియోజకవర్గం కత్తిపూడి గ్రామంలో బస్టాండ్ సెంటర్‌లో వారాహి యాత్రలో భాగంగా బహిరంగ సభ జరిగిందని, పవన్‌కళ్యాణ్ ఉపన్యాసం తరువాత మాజీ రవాణాశాఖ మంత్రి పేర్నినాని, సంజనాలు విలేకరుల సమావేశం నిర్వహించి ఇష్టానుసారంగా పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ పేర్ని నాని మచిలీపట్నంలో చేసిన అభివృద్ధి గురించి చెపాలని ప్రశ్నించారు. మచిలీపట్నం పోర్టుకు 4సార్లు శంకుస్థాపన చేశారని, ఎమ్మెల్యే అవ్వటానికి మొదటిసారి, మంత్రి అవడానికి రెండవసారి, మచిలీపట్నం ప్రజలను మోసం చేయటానికి మూడోసారి ఎలక్షన్లు దగ్గరపడుతున్నాయని, అతని కొడుకును ఎమ్మెల్యేగా చేయడానికి అనే కారణంతో నాలుగోసారి జగన్మోహన్‌రెడ్డిపిలిచి శంకుస్థాపన చేశారని తెలిపారు. తాడేపల్లి ప్యాలెస్‌లో ఊపిరిఆడక స్క్రిప్టులు రాసి ఇస్తుంటే అవి మీరు చదువుతూ ఉంటారని ఎద్దేవా చేశారు. మాట్లాడితే అది వారాహి వాహనం కాదు, లారీ అని పేర్ని నాని విమర్శించటాన్ని బాలాజీ తప్పుపట్టారు. ప్రచారరధానికి, లారీకి తేడా తెలియని పేర్ని నాని రవాణా శాఖ మంత్రిగా పనిచేయడం ప్రజల దురదృష్టం అన్నారు. ఇంకోసారి పవన్‌కళ్యాణ్‌పై విమర్శలు చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీనుంచి మీ అందరికి చెప్పులు చూపించి బహుమానంగా పంపిస్తామని బాలాజీ హెచ్చరించారు.




# మంత్రి రజనీ పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమాల్లో అన్నదానం



**చిలకలూరిపేట, జూన్17, ప్రభాతవార్త:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పుట్టినరోజు పురస్కరించుకొని పట్టణ వైసిపి అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్ ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న రెండు వృద్ధాశ్రమాలలో ఈరోజు నుంచి వారం రోజుల పాటు వరుసగా అన్నదానం నిర్వహిస్తు న్నట్లు వైసిపి నాయకులు తెలిపారు. సాయిప్రశాంతి వృద్ధాశ్రమంలో ఈరోజు అన్నదాన కార్యక్రమాన్ని మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్ర ప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటి మాజీ చైర్మన్ తోట బ్రహ్మస్వాములు, ముస్లిం మైనారిటి సెల్ అధ్యక్షుడు బేరింగ్ మౌలాలి, కౌన్సిలర్ బిట్రా రాజేంద్ర, కొచ్చెర్ల కిషోర్, సాపా సైదావలి, సీనియర్ నాయకులు అలీమియా, జిలానీ, బండారు జయ, యూసూఫ్, ఖాజావలి, అంజిరెడ్డి, వంశీ తదితర నాయకులు పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర వ్రహించారు.

# అగ్నిప్రమాదంలో ఇల్లు ఆహుతి

**చిలకలూరిపేట, జూన్17, ప్రభాతవార్త:** మండలంలోని మిట్టపాలెం ఎస్సీ కాలనీలో శుక్రవారం రాత్రి జరిగిన ఎస్సీ కాలనీలో ఒక ఇల్లు పూర్తిగా అగ్నికు ఆహుతి అయినది. మంటలు ఎగసిపడుతూఉండటంతో స్థానికులు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. అప ్పటికే ఇల్లు పూర్తిగా దగ్గం అయినది. ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. రోజు పని నిమిత్తం చేలకు వెళ్లి తిరిగి వచ్చే సమాయానికి ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఇంట్లో ఉన్న సామాను పూర్తిగా దగ్గం అయింది. సామానుతో పాటు రూ50వేలు నగదు కూడా తగలబడిపోయినట్లు ఇంటి యజమాని తెలిపారు. స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందివ్వడంతో అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకొని మంటలు వ్యాప్తి చెందకుండా అదుపు చేశారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# కొండపై రూ.2 కోట్లతో అభివృద్ధి పనులు

**నరసరావుపేట, జూన్ 17 ప్రభాతవార్త :** కోటప్పకొండపై రూ.2 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, వచ్చే నెలలో మెట్ల మార ్గం నిర్మాణాన్ని ప్రారంభిస్తామని, రూ.85 లక్షలతో శివుడు, పార్వతీ, వినాయకుడు, బ్రహ్మ తదితర దేవతా మూర్తులతో శివ కుటుంబాన్ని కోటప్పకొండ మేజర్ కాలువ వద్ద నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం శివ కుటుంబ విగ్రహ నిర్మాణాలకు గ్రీనరీ, ఫెన్సింగ్‌కు సంబంధించి ఆయన భూమిపూజ నిర్వహించారు. జెడ్పీ పాఠశాల వద్ద రూ.35 లక్షలతో ముఖ ద్వారం నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రభలు వెళ్ళే మార్గానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆర్చి నిర్మాణం జరుగుతుందని తెలియజేశారు. అదే విధంగా కొండ దిగువభాగాన సెంట్రల్ లైటింగ్, రోడ్డు విస్తరణ, డివైడర్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 29న అన్నదాన భవనం, సూట్ రూములు ఏకాదశి రోజున ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. క్యూ కాంప్లెక్స్‌లలో మరుగుదొడ్ల నిర్మాణం చేపడతామన్నారు. నరసరావుపేట, కోటప్పకొండ మార్గంలో యల్లమంద వద్ద నిర్మిస్తున్న హైలెవల్ బ్రిడ్జి మరో నెలలో పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తుందని, ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రెండు వేల దేవాలయాల అభివృద్ధిని చేపట్టిందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం దేవాలయాలను కూల్చివేసిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రామకృష్ణ కొండలరావు బహదూర్, ఈవో శ్రీనివాసరెడ్డి, ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు - సుబ్బాయమ్మ, వైకాపా నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ బాలికల వసతి గృహాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే

**నరసరావుపేట, జూన్ 17 ప్రభాతవార్త :** ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం పరిశీలించారు. స్థానిక



రైల్వేస్టేషన్‌రోడ్డులోని మొదటి గేటు వద్ద ఉన్న వసతి గృహాన్ని వారు సందర్శించి అక్కడి వసతులను పరిశీలించారు. విద్యార్థులను అడిగి అభిప్రాయాలను తెలుసుకున్నారు. హాస్టల్‌లో ఏర్పాటు చేయవలసిన వసతుల గురించి అడిగారు. మౌలిక వసతులు కల్పించేందుకు ఈ సందర్భంగా కలెక్టర్ శివశంకర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా రెడ్డినగర్, లింగంగుంట్ల హాస్టల్స్‌కు సంబంధించి అక్కడ ఉన్న వసతుల గురించి ఆరా తీశారు. వార్డెన్‌లు ఈ సందర్భంగా కలెక్టర్‌కు, ఎమ్మెల్యేకు వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట అధికారులు సంతోష్‌కుమార్, వార్డెన్‌లు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ

**నకరికల్లు, జూన్ 17 ప్రభాతవార్త :** ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ స్థానిక మార్కెట్‌యార్డులో శనివారం జరిగింది. బోయ, వాల్మీకిల కులాలను ఎస్.టి. జాబితాలో చేర్చుతూ అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని వెంటనే నిలిపి వేయాలన్నారు. ఎస్.టి.రిజర్వేషన్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని గుంటూరులోని అరండల్‌పేటలో ఈ నెల 18న నిర్వహిస్తున్నామని తెలిపారు. 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. ఎస్.టి.లకు అసెంబ్లీలో చేసిన తీర్మానం వలన నష్టం కలుగుతుందన్నారు. వాల్మీకి, బోయలను ఎస్.టి.జాబితాలో చేర్చే ప్రయత్నం విరమించుకోవాలని నాయకులు కె.కృష్ణ, నల్లపాటి రామారావు, ఏడుకొండలు, స్వరూప్, బ్రహ్మయ్య, రామారావు, ప్రసాద్ తదితరులు డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి


**: డాక్టర్ అరవింద్‌బాబు**

**రొంపిచర్ల, జూన్ 17 ప్రభాతవార్త :** రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో మాట్లాడారు. వైకాపా పాలనలో సామాన్యులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయన్నారు. హత్యలు, నేరాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థిపై పెట్రోల్ పోసి కాల్చి చంపడం దారుణమన్నారు. మరో వైపు పోలీసులు క్రైం రేటు తగ్గిందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. బలహీన వర్గాల వారికి రక్షణ లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వ అసమర్ధతను, పోలీసుల చేతకానితనాన్ని కప్పి పుచ్చుకునేందుకు ప్రభుత్వం అసత్య ప్రచారాలను చేస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని అధికారపార్టీ ఖూని చేస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలని, విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలని ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు డిమాండ్ చేశారు.



# సబ్ జైల్లో పార్టీ సానుభూతిపరుడిని పరామర్శించిన టిడిపి నాయకులు

**నరసరావుపేట టౌన్, జూన్ 17 ప్రభాతవార్త :** నరసరావుపేట సబ్‌జైల్లో ఉన్న టిడిపి సానుభూతిపరుడు శీలం వెంకటేశ్వర్లును శనివారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అండగా ఉంటుందని, వెంకటేశ్వర్లు కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. కార్యకర్తల కష్టాన్ని తన కష్టంగా భావిస్తానని తెలియజేశారు. వెంకటేశ్వర్లుకు న్యాయం చేసేందుకు లీగల్ సెల్ నాయకులతో కలిసి న్యాయపోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నాయకులు కడియం కోటి సుబ్బారావు, రమేష్, ప్రసాద్, సురేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ఏడాదిలో శాశ్వత తాగునీటి పథకాన్ని పూర్తి చేయాలి

**వినుకొండ, జూన్17, ప్రభాతవార్త:** వినుకొండ పట్టణ ప్రజల తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం తెదేపా హయాంలో రూ 159 కోట్ల నిధులతో తీసు కొచ్చిన పథకాన్ని పూర్తి చేయకుండా ఎమె ్మల్యే బొల్లా బ్రహ్మనాయుడు నిధుల దుర్వినియోగంకు పాల్పడ్డారని జిల్లా తెదేపా అధ్యక్షులు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు విమర్శించారు. పట్టణ ప్రజలకు శుద్ధమైన తాగునీరు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ తెదేపా ఆధ్వర్యంలో పట్టణంలో బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సింగరచెరువును జీ.వీ సందర్శించారు. అర్థాంతరంగా ఆగిపోయిన పైపులైన్ల నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ కలుషిత నీరు సరఫరా చేయడం ద్వారా ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. ఎన్ఎస్‌పి కెనాల్ నుంచి ప్రజలకు మంచినీరు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ తెదేపా నాయకులు ఆయూబ్‌ఖాన్, పి.వి సురేష్‌బాబు, సౌదాగర్ జానీ, కరిముల్లా, సుభాని, నాగరాజు, బత్తుల గోవిందరాజులు, ఫరీదు, రామారావు, అక్బర్, శ్రీనివాసరావు, షబ్బీర్, ఎం.వి రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన

**వినుకొండ, జూన్17, ప్రభాతవార్త:** బీసీ సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో నిరసన కార్యక్రమం శనివారం చేపట్టారు. బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం రాజోలు ఉప్పలవారిపాలెంలో 15 ఏళ్ల బాలుడు అమర్నాథ్‌పై అగ్రవర్ణ కులస్థులు దాడి చేసి హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. దోషులను కఠినంగా శిక్షించి అమర్నాథ్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు పాశం నాగమల్లేశ్వరరావు, కంచర్ల రామాంజనేయులు, గుంజి కాళంగిరాజు, కంచర్ల వెంకటేశ్వర్లు, వెంకటాచారి, ఏడుకొండలు, కంచర్ల నాగరాజు, కంచర్ల లాలయ్య, తమ్మినేని వెంకటేశ్వర్లు, మల్లాల సాంబశివరావు, పొట్లూరి ఏడుకొండలు, శ్రీరామ్‌మూర్తి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



# బస్సు ఢీ కొని చూడు గేదె మృతి.....

**వినుకొండ, జూన్17, ప్రభాతవార్త:** రోడ్డు దాటుతున్న గేదెలను కావేరి ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టడంతో చూడు గేదె అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని ఐనవోలు గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. సంఘటన వివరాల మేరకు ఉదయం 7 గంటల సమయంలో పొలం వెళ్ళేందుకు గేదెలు రోడ్డు దాడుతుండగా బెంగుళూరు నుంచి వినుకొండ వైపు వస్తున్న కావేరి ట్రావెల్ ్స బస్సు ఢీ కొట్టింది. దీంతో చూడు గేదె అక్కడికక్కడే మృతి చెందింది. ఈ మేరకు బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# వైకాపా పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**వినుకొండ, జూన్17, ప్రభాతవార్త:** మండలంలోని కోటప్పనగర్ గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే బొల్లా, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు ఈ కార్యక్రమంలో ప ాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ గ్రామస్తులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నాలుగేళ్ళ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు వాటి ద్వారా పొందిన లబ్ధిని తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిసు ్తన్న ప్రభుత్వం వైకాపా అని చెప్పారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# కంభంపాడు జెడ్పి స్కూల్‌లో జగనన్న విద్యాకానుక పంపిణీ

**నూజెండ్ల, జూన్17, ప్రభాతవార్త:** మండలంలోని కంభంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జగనన్న విద్యాకానుక నాలుగో విడత పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం టి. రవికుమార్, పిఎంసి ఛైర్మన్ ఎన్. సతీష్, జెడ్పిటిసి సుబ్బులు రామయ్య, ఎంపిటిసి రాజేష్, గ్రామ పెద్దలు లింగారావు, తిరుమల శెట్టి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఆర్.జె రమేష్, సూర్య ప్రకాష్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# మంచినీటి చెరువును పరిశీలించిన చైర్మన్ షేక్ రఫాని

**చిలకలూరిపేట, జూన్17, ప్రభాతవార్త:** పట్టణంలోని మంచినీటి చెరువును మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, కమీషనర్ చుక ్కల గోవిందరావులు శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, మున్సిపల్ ఎఈ శ్రీనివాసరావు, సానిటరి ఇన్‌స్పెక్టర్ షేక్ ఇస్మాయిల్, 38వ వార్డు ఇన్చార్జి సుజాత మరియు పాల్గొన్నారు.



# అండర్ డ్రైనేజి పైప్‌లైన్‌ను పరిశీలన

**చిలకలూరిపేటటౌన్, జూన్17, ప్రభాతవార్త:** పట్టణంలోని బైపాస్ రోడ్‌లో గల అండర్ డ్రైనేజి పైప్‌లైన్‌ను శనివారం మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైసిపి నాయకులు విడదల గోపి, మున్సిపల్ కమీషనర్ చుక్కల గోవింద రావులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, ఎఈ శ్రీనివాసరావు, హైవేబైపాస్ డిఈలు, ఎఈలు, 38వ వార్డు వైసిపి ఇన్‌చార్జి సుజాత, జిలాని తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రప్రదేశ్ కాపు జేఏసి రాష్ట్ర కన్వీనర్‌గా మల్లెల శివనాగేశ్వరరావు నియామకం

**చిలకలూరిపేట, జూన్17, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ కాపు జేఏసి రాష్ట్ర కన్వీనర్‌గా పట్టణానికి చెందిన మల్లెల శివనాగేశ్వరరావును నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు అమ్మ శ్రీనివాస్ నాయుడు శనివారం నియమక ప త్రాన్ని శివ నాగేశ్వరరావుకు అందచేశారు. ఈ సందర ్భంగా శివ నాగేశ్వరరావుకు పలువురు కాపు నాయకులు అభినందనలు తెలిపారు.



# పుట్టబోయే బిడ్డకోసం తొలి కానుక అందింది

టాలీవుడ్ స్టార్ కపుల్ మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, ఉపాసన.. ప్రస్తుతం ఉపాసన నిండు గర్భిణీ.త్వరలోనే వీరికి బిడ్డ జన్మించనుంది.. మెగా ఫ్యామిలీకీ వారసుడు రాబోతున్నాడని అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. ఇదిలా ఉంటే వీరికి బిడ్డ జన్మించకముందే ఈ జంటకు ఓ అద్భుతమైన బహుమతి వచ్చిందట.. ప్రజల్వ ఫౌండేషన్ తరపు ఈ జంటకు మొదటి కానుక అందింది. వారు పుట్టబోయే బిడ్డ కోసం స్పెషల్‌గా ఓ ఉయ్యాల తయారు చేసి వారికి అందజే



యటం విశేషం.. ఈ విషయాన్ని ఉపాసన స్వయంగా ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకున్నారు. ఈ కానుక తమకు ఎంతో బాగా నచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఈసందర్భంగా విడుదల చేసిన వీడియోలో ఉయ్యాల తయారు చేస్తున్న ఫొటోలను కూడ ఆమె షేర్ చేశారు. దీనికి ఉపాసన రాసిన క్యాప్షన్ ఇపుడు అభిమానులను ఆకట్టుకుంటోంది.. ఈ ఉయ్యాల ధైర్యం ఆత్మగౌరవం ఆశకు ప్రతీకగా తన బిడ్డకు గుర్తుండిపోతుందని . ఈ కానుక అందుకున్నందుకు చాలా గర్వంగా ఉందని తెలిపారు. తమకు ఉయ్యాల పంపినందుకు స్పెషల్‌గా థాంక్స్ అని అన్నారు.

# వరల్డ్‌వైడ్‌గా అత్యధిక థియేటర్లలో 'స్పై'

యంగ్ టాలెంటెడ్ పాన్‌ఇండియా హీరో నిఖిల్ సిద్ధార్థ్ కార్తికేయ2 వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత మరోపాన్‌ఇండియా సినిమా 'స్పై'తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.. గ్యారీ బిహెచ్ దర్శకత్వం వహించారు. నిఖిల్ సిద్ధార్థ్ హీరోగా నటిస్తున్న ఈచిత్రాన్ని ఈడీ ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్‌పై రాజశేఖర్‌రెడ్డి నిర్మిస్తున్నారు. ఇండియన్‌ఫ్రీడమ్ ఫైటర్ సుభాష్ చంద్రబోస్ డెత్ మిస్టరీ ఆధారంగా తెరకెక్కుతోంది.. రెండో ప్రపంచ యుద్ధంలో అజాద్ హింద్ ఫౌజ్‌ను స్థాపించి, లక్షలాది మంది సామాన్యులను సైనికులుగా తయారుచేసి వారిలో యుద్ధ స్ఫూర్తిని నింపిన సుభాష్ చంద్రబోస్,.. యుద్ధసమయంలో 1945లో ప్లేనన క్రాష్‌కు గురయ్యారు. ఆ ఘటనతో భారతీయ



చరిత్ర సుభాష్ చంద్రబోస్ ఆచూకీ కోల్పోయింది.. ఇప్పటికే ఆయన మరణం మిస్టరీగానే మిగిలి పోయింది.. అలాంటి పవర్‌ఫుల్ స్టోరీలో దాగిఉన్న అనే రహస్యాలను ఎంతో రీసెర్చ్ చేసి స్పై చిత్ర కథను నిర్మాత రాజశేఖర్‌రెడ్డి అందించారు. ఈచిత్రం చరిత్రలో నిలిచిపోతుందని మేకర్స్ భావి స్తున్నారు.. పాన్‌ఇండియా రేంజ్‌లో తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక థియేటర్లలో జూన్ 29న గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమైంది.. శ్రీచరణ్ పాకాల, విశాల్‌చంద్రశేఖర్ ఇద్దరు కలిసి నేపథ్యసంగీతం అందిస్తున్నారు. ఈ మూవీ కచ్చితంగా ఇండియన్ సస్పెన్స్ థ్రిల్లర్ జానర్‌లో చరిత్ర సృష్టిస్తుందని మేకర్స్ పేర్కొన్నారు. నిఖిల్ సిద్ధార్థ్, ఆర్యన్ రాజేష్, ఐశ్వర్యమీనన్, సన్యా ఠాకూర్, అభినవ్ గోమటం, మకరంద్ దేశ్‌పాండే, జిషు సేన్ గుప్తా, నితిన్ మెహతా రవివర్మ,కృష్ణతేజ, ప్రిషాసింగ్, సోనియా నరేష్ తదితరులు నటిస్తున్నారు.



## జోరు పెంచేసిన బ్యూటీ !

అందాల భామ మీరా జాస్మిన్ టాలీవుడ్ తెరను ఒక ఊపుఊపేసింది.. స్టార్ హీరోల సరసన నటించిన మంచి నటిగా పేరుతెచ్చుకుంది.. ఆమె నటించిన చిత్రాలన్నీ దాదాపుగా హిట్‌లుగా నిలిచాయి.. తాజాగా ఆమె మళ్లీ తన సెకండ్ ఇన్నింగ్స్‌ను స్టార్ట్ చేయాలని ఫోకస్ చేస్తుం దని తెలు స్తోంది.. ఇదిలా ఉంటే ప్రస్తుతం ఈ భామ సోషల్‌మీడియాలో చాలా చురుగ్గా కన్పి స్తోంది. ఎప్పటికపుడు తన ఫొటోలను షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇటీవల ఆమె స్విమ్మింగ్ పూల్‌లో తడిసిన అందాలతో దిగిన ఫొటోలు ఆకట్టు కున్నాయి. సమ్మర్‌కు సెట్ క్యూట్ ఫ్రాక్‌లో కన్పించింది. ఈ ఫొటో లకు అభి మాను లు ఫిదా అవుతున్నారు.మళ్లీ మిమ్మల్ని హీరోయిన్‌గా చూడాలని అనుకుం టున్నా మంటూ కామెంట్లు చేస్తున్నారు.




న్యూ ఫొటోలుక్: ప్రియాప్రకాష్ వారియర్

# అల్లు అర్జున్, శ్రీలీలతో క్యాంపెయిన్

ప్రముఖ తెలుగు ఓటిటి 'ఆహా' అన్నివర్గాల ప్రేక్షకులకు తిరుగులేని ఎంటర్‌టైన్‌మెంట్‌ను అంది స్తోంది.. ఒరిజినల్స్, బ్లాక్‌బస్టర్ మూవీస్, రియాలిటీ షోస్, టాక్‌షోస్, కొరియన్ డ్రామాస్, హాలీవుడ్ మూవీస్, డెయిలీ సీరియల్స్, పిల్లల కోసం ఆహా కిడ్స్, న్యూస్ అండ్ గేమింగ్ ఇలా అందరినీ మెప్పిస్తూ ముందుకు సాగుతోంది.. కుటుంబం, స్నేహితులతో కలిసి ఎంజాయ్ చేసి మధుర క్షణాలను ఈ మాధ్యమం మనముందుకు తీసుకొస్తోంది.. విభిన్నమైన భావోద్వేగాలను ఈ ప్రపంచానికి అందిస్తున్న ఆహా ఇపుడు ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, చార్మింగ్ బ్యూటీ శ్రీలీలతో తెలుగు ఎంటర్‌టైన్‌మెంట్ క్యాంపెయినింగ్‌ప్రారంభించింది.. ఈసందర్భంగా ఆహాకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న అల్లు అర్జున్ మాట్లాడారు. ఆహాతో మరోసారి కలిసి పనిచేయటం ఆనందంగా



ఉందన్నారు. మూడేళ్ల ప్రయాణంలో ఆహా ఎందరో ప్రేక్షకుల హృదయాలను గెల్చుకుందన్నారు. స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రేక్షకుల సాధారణ జీవితాల్లో భాగం కావటానికి ఆహా ఎల్లపుడూ ప్రయత్నిస్తూనే ఉంటుందన్నారు. వారి కంటెంట్‌కు 6 ఏళ్ల వయసు నుంచి 65 ఏళ్ల వయసున్నవారి వరకు వీక్షించవచ్చన్నారు. తాజాగా ఆహా ప్రారంభించిన 100శాతం వెరైటీ, 100శాతం తెలుగు ఎంటర్‌టైన్‌మెంట్ క్యాంపెయినింగ్ ఆడియెన్స్ జీవితాల్లోకి మరింత ఆనందాల ను తీసుకొస్తుందన్నారు. ఆహా సిఇఒ రవికాంత్ సబ్నవిష్ మాట్లాడుతూ, మేం ఇదివరకే అన్‌లిమిటెడ్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందిస్తామని చెప్పామని, ఇపుడు ప్రారంభించిన 100 శాతం వెరైటీ, 100శాతం తెలుగు ఎంటర్‌టైన్‌మెంట్ క్యాంపెయినింగ్ అనేది మా కమిట్‌మెంట్‌ను మరింత పెంచిందనాన్రు. దాన్ని మేం ఇంకొ గొప్పగా నిలబెట్టుకుంటామన్నారు. టాలీవుడ్ ప్రముఖ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్, ప్రముఖ మై హోం గ్రూప్ సంయక్తంగా 2020లో ఆహాను ప్రారంభించిన సంగతి తెలిసిందే.

# తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షునిగా సునీల్‌నారంగ్

తెలంగాణ ఫిల్మ్‌ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన పాలక మండలి ని ప్రకటించింది. అధ్యక్షునిగా సునీల్ నారంగ్ ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్స్‌గా విఎల్ శ్రీధర్,వాసుదేవరావు చౌదరి ఎన్నిక య్యారు. సెక్రటరీగా కె.అనుపమ్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా బాలగోవింద్ రాజ్ తడ్ల, ట్రెజరర్‌గా చంద్రశేఖర్‌రావుతోపాటు 15 మంది సభ్యులతో కూడిన కార్యనిర్వహణ వర్గాన్ని ప్రకటించారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడారు. సునీల్‌నారంగ్ మాట్లా డుతూ, తనను ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నందుకు అందరికీ కృత జ్ఞతలు అని తెలపారు. గత ఏడాది కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల పూర్తిసమయం కేటాయించటం సాధ్యపడలేదన్నారు. నాన్న గారు గతించారని, బ్రదర్ అనారోగ్యానికి గురయ్యారని అన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న నాలుగైదు ప్రాజెక్టులు పూర్తిచేయాల్సి వచ్చిం దన్నారు. అయినప్పటికీ నేను అందించాల్సి న సహకారం అం దించినట్టు తెలిపారు. ఈ ఏడాది కచ్చితంగా సమయం కేటా యించి అందరితో కలిసి సమస్యలు ఉంటే పరిష్కరించే ప్రయత్నం చేస్తానన్నారు. కార్యక్రమంలో వైస్‌ప్రెసిడెంట్‌గా ఎన్నికైన విఎల్ శ్రీధర్, తెలంగాణ స్టేట్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్‌కుమార్, ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ కెఎల్ దామో దర్ ప్రసాద్, తెలుగు ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్న కుమార్ తదితరులు మాట్లాడుతూ, భవిష్యత్తులో కూడ కలిసి కట్టుగా ముందుకు వెళ్తామన్నారు.



# 'బాగ్ సాలే' రిలీజ్‌కు రెడీ



ప్రేక్షకులకు వినూత్నమైన కథలతో ఆకట్టు కుంటూ తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఉన్న యంగ్ హీరోల్లో తనకంటూ ఒక పేరు తెచ్చుకున్నారు శ్రీ సింహా కోడూరి, ప్రణీత్ బ్రహ్మాండపల్లి దర్శకత్వంలో క్రైమ్ కామెడీగా తెరకెక్కుతున్న బాగ్ సాలే సినిమా షూటింగ్ పూర్తిచేఉకుంది. విడుదలకు సిద్ధంగా ఉంది. ప్రేక్షకుల్లో ఎన్నో అంచనాలను పెంచిన ఈ సినిమా జూలై 7న థియేటర్ల లో విడుదల కాబోతోంది.. ఈచిత్రాన్ని వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై బిగ్‌బెన్, సినీ వ్యాలీ మూవీస్ వారి అసోసియేషన్‌తో అర్జున్ ధాస్యన్, యష్ గంగినేని, కల్యాణ్ సింగనమల నిర్మిస్తు న్నారు. అనుకున్నది సాధించాలనుకునే ఒక యువకుడి పాత్ర చుట్టూ తిరిగే ఈ కథ ఆద్యంతం థ్రిల్లింగ్ గా ఉంటుంది. నేహాసోలంకి, రాజీవ్ కనకాల, వైవా హర్ష, సత్య, సుదర్శన్, వర్షిణి తదిత రులు నటించారు. ఇప్పటిప ఈసినిమా నుంచి విడుదలైన రెండు పాటలు ప్రేక్షకులను ఆకట్టుకు న్నాయి.. ఈసినిమాకు కాలభైరవ సంగీతం ందిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.

# 23న రాబోతున్న 'భారీ తారాగణం'

సదన్, దీపికారెడ్డి,రేఖ నిరోషి కీలకపాత్రలు పోషించిన చిత్రం 'భారీ తారాగణం'. శేఖర్ ముత్యాల దర్శకత్వంలో వివిఆర్ పిక్చర్స్ బ్యానర్‌పై బివిరెడ్డి నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్ర మాలు పూర్తిచేసుకున్న ఈచిత్రం ఈనెల 23న ప్రేక్షకులకు ముందుకు రానుంది.. ఈసందర్భంగా శనివారం దర్శకుడు మీడియాతో మాట్లాడారు. నేను రాసిన కథను నమ్మి నిర్మాత అవకాశం ఇచ్చారన్నారు. సినిమా మీదున్న నమ్మకంతో విడుదలకు నెల రోజుల ముందే నేను డిస్ట్రిబ్యూ టర్లు, సన్నిహితులకు షో వేసి చూపించామన్నారు. మంచి స్పందన వచ్చిందన్నారు. పివీఆర్ ఉదయ్‌గారు సినిమాను విడుదల చేయటానికి ముందుకు వచ్చా రన్నారు. ఈచిత్రాన్ని ఆదరిస్తారని కోరుకుంటున్నానని అన్నారు. నిర్మాత మాట్లాడుతూ, ఆస్ట్రేలి యాలో బిజినెస్‌లో ఉన్న నాకు దర్శకుడు శేఖర్ పరిచయం అయ్యారని, ఆయన చెప్పిన కథ నాకు కనెక్ట్ అయ్యిందన్నారు. వెంటనే ఓకే చేసి షూటింగ్ ప్రారంభించినట్టు తెలిపారు. లవ్, కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం ఉంటుందన్నారు. అన్నివర్గాలను అలరించే చిత్రమని తెలిపారు.. వచ్చే ఏడాది ఇలాంటి చిత్రాలెన్నో మా బ్యానర్‌లో నిర్మిస్తామని తెలిపారు.



# ప్రపంచ వ్యాప్తంగా రూ.140 కోట్లు వసూలు

ప్రభాస్,కృతిసనన్, సైఫ్ అలీఖాన్ నటించిన 'ఆదిపురుష్' సినిమాప్రేక్షకులను బాగా ఆకట్టుకుం టోంది.. అడ్వాన్స్ బుకింగ్ కలెక్షన్లతోనే బాక్సాఫీసు వద్ద భారీతుఫాన్ సృష్టించిన ఈసినిమా గ్లోబల్ బాక్స్‌ఆఫీస్ వద్ద రూ.140 కోట్లతో అద్భుతమైన ఓపెనింగ్ డే స్పందనను అందుకుంది.. బిజినెస్ పరంగా కూడ ఆదిపురుష్ మొదటి రోజు బాక్సాఫీసును షేక్ చేసింది. టాప్5లో నిలిచిన ఏకైక హిందీ చిత్రంగా రికార్డు సృష్టించింది.. అన్ని షోస్ హౌస్‌ఫుల్‌గా నడుస్తుండటంతో ఈచిత్రం



అన్ని వయసుల ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. అద్భుతమైన కథాంశం,కథను మన ముందుకు తెచ్చిన విధానంగా అందరినీ ఆకట్టుకుంటోంది.. ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా రికార్డులను క్రియేట్ చేస్తుందని మేకర్స్ తెలిపారు. ఓంరౌత్ దర్శకత్వం వహించిన ఈచిత్రాన్ని టిసిరీస్, భూషణ్ కుమా ర్,క్రిషన్ కుమార్, ఓంరౌత్, ప్రసాద్ సుతార్, రెట్రో ఫైల్స్‌కు చెందిన రాజేష్‌నాయర్ మరియు యువి క్రియేషన్స్‌పై వంశీ, ప్రమోద్ సంయుక్తంగా నిర్మించారు.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈచిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే.

# 'తిరగబడర సామీ' ఫస్ట్‌లుక్

యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో రాజ్‌తరుణ్ హీరోగా సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలోరూపొందుతున్న చిత్రం 'తిరగబడర సామీ' సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మాల్వీ మల్హోత్రా, మన్నా రా చోప్రా కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ పూర్తిచేసుకుని త్వర లోనే విడుదలకు సిద్ధమవుతోంది.. బ్లాక్‌బస్టర్ దర్శకుడు వివి వినాయక్ తాజాగా ఈచిత్రం ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్ ను విడుదల చేశారు. హీరోయిన్, రాజ్‌తరుణ్‌ను ఎత్తుకున్నట్టు ఉన్న ఈపోస్టర్ ఆకట్టు కుంటోంది.. మకరంద్ దేశ్‌పాండేతో పాటు, రఘుబాబు, జాన్ విజయ్, పృధ్వీ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. జెబి సంగీతం అంది స్తున్నారు.



# నేతాజీ అక్కడుంటే భారత్ ముక్కలయ్యేది కాదు

## అజిత్ ధోవల్ సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, జూన్17:** భారత స్వాతంత్ర్యో ద్యమం, ఆ తర్వాత అఖండ భారత్ గురించి జాతీయ భద్రతాసలహాదారు అజిత్ ధోవల్ సంచలనవ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో ఇవాళ జరిగిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్మారక కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ధోవల్ స్వాతంత్ర్య పోరాటంతో పాటు, నేతాజీ మహాత్మాగాంధీ వంటి నేతలకు సంబంధించి కీలకవ్యాఖ్యలు చేశారు. ఇందులో దేశ విభజనకు సంబంధించి ధోవల్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమవుతున్నాయి. భారత్ స్వాతంత్ర్యం సాధించుకున్న తర్వాత నేతాజీ అక్కడే ఉండి ఉంటే దేశ విభజన జరిగేది కాదంటూ జాతీయ భద్రతా సలహాదారు అజిత్ధోవల్ వ్యాఖ్యానించారు. పాకిస్తాన్ జాతిపితగా పరిగణించే మొమహ్మద్ అలీ జిన్నా కూడా తాను అంగీకరించే ఒకే ఒక్క నాయకుడు సుభాష్ చంద్రబోస్ అని చెప్పినట్లుగా ధోవల్ వెల్లడించారు. అలాగే మహాత్మాగాంధీ స్థానంలో బోస్ ఉండుంటే బ్రిటిష్ వాళ్లను స్వాతంత్ర్యం కోసం అడుక్కునే వారు కాదన్నారు. దేశచరిత్రను తిరగరాసేలా ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేయడం సంతోషకరమని అజిత్ ధోవల్ ఈ సందర్భంగా వ్యాఖ్యానిం చారు. 1962లో చైనాతో జరిగిన యుద్ధంలో సిద్ధంగా లేనందునే భారత్ ఓడిపో యిందని ధోవల్ పేర్కొన్నారు. 1950 నుండి 1962 వరకు మనకు స్వాతంత్ర్యం వచ్చినందున సైన్యాన్ని రద్దుచేయాలనే ఆలోచన ఉండేదన్నారు. అందుకే సైన్యంతో పాటు తగిన యుద్ధసామగ్రికూడా అందు బాటులోలేదని, అందుకే చైనాతో యుద్ధం ఓడిపోయామన్నారు. భారతదేశంలో ముందునుంచి అన్నీ ఉన్నాయని, నాణ్యతగల ప్రజలు,ఎక్కువ విద్యావంతులు ఉన్నారని, కానీ రక్షణ మాత్రం లేదన్నారు. అందుకే చొరబాటుదారులు హన్స్,మంగోలు, మొఘలులు ప్రతిరోజూ ఒక్కొక్కరుగా ఇక్కడకు వచ్చారని ధోవల్ వ్యాఖ్యానించారు. మహాత్మాగాంధీని సవాలు చేసే ధైర్యం నేతాజీకి ఉండేదని, గౌరవంతో ఆయన మహాత్మాగాంధీకి సహకరించారన్నారు.

## మోడీ రాకకోసం ఆసక్తిగా ఉన్న ప్రవాసులు

### ఎన్మోడీ నంబర్ ప్లేట్ను ప్రదర్శించిన అభిమాని




**వాసింగ్టన్, జూన్17:** మరికొన్ని రోజుల్లో అమెరికాలో పర్యటించనున్న భారత ప్రధాని నరేంద్ర మోడీకి ఘన స్వాగతం పలికేందుకు అక్కడి ప్రవాస భారతీయులు ఏర్పాట్లు చేస్తున్నారు. అందుకోసం వారు ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారు. ఈ సమయంలో ఓ ప్రవాస భారతీయుడు ప్రధానిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. మేరీలాండ్కు చెందిన రాఘవేంద్ర అనే వ్యక్తి కారు నెంబర్ ప్లేట్పై ఎన్మోడీ అని రాయించారు. నేను 2016లోనే ఈ ప్లేట్ను సిద్ధం చేసుకున్నాను. ప్రధాని మోడీ నాకొక స్ఫూర్తి. సమాజం, దేశం, ప్రపంచం కోసం ఏదైనా మంచి చేయాలనే ప్రేరణను ఆయన నుంచి పొందాను. ఇప్పుడు ప్రధాని ఇక్కడికి వస్తున్నారు. ఆయన్ను ఆహ్వానించేందుకు ఎదురుచూస్తున్నాను అని రాఘవేంద్ర అన్నారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఆయన సతీమణి జిల్ బైడెన్ ఆహ్వానం మేరకు మోడీ జూన్21 నుంచి 24 వరకు అక్కడ పర్యటిం చనున్నారు. ఈ సందర్భంగా అమెరికా కాంగ్రెస్లో రెండోసారి ప్రసంగిస్తారు. ఈ క్రమంలో శ్వేతసౌధం వెలుపల త్రివర్ణ పతాకం రెపరెపలాడటం గర్వంగా , గౌరవంగా ఉందని అన్నారు. టైమ్స్ స్క్వేర్, నయాగరా ఫాల్స్ వంటి ప్రసిద్ధ ప్రాంతాల నుంచి ప్రవాస భారతీయులు స్వాగత సందేహాలు పంపుతున్నారు. ఉన్నత విద్య కోసం వెళ్లిన యువత ప్రధానిని ఆహ్వానిస్తూ సామాజిక మాధ్యమాల్లో స్వాగత సందేశాలు పెడుతున్నారు. ఇదిలా ఉంటే ఈ పర్యటన నేపథ్యంలో భారత్, అమెరికా సంబంధాలు మరో స్థాయి చేరుకుంటాయని అమెరికాలోని భారత దౌత్యవేత్త తరణ్ జిత్సింగ్ సందు అన్నారు.

## కర్ణాటక సర్కారు చర్యలకు కౌంటర్ తప్పదు

### వీర్సావర్కర్ మనవడు రంజిత్ సావర్కర్ కౌంటర్



**పనాజి, జూన్17:** స్కూల్ పాఠ్యాంశాల నుంచి హిందూ సిద్ధాంతకర్త వీర్ సావర్కర్ పాఠం తొలగిస్తూ కర్ణాటక ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వివాదాస్పదమైంది. దీనిపై కాషాయ నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. ఈ అంశంపై తాజాగా సావర్కర్ మనవడు రంజిత్ సావర్కర్ స్పందిస్తూ న్యూటన్ సిద్ధాంతంతో సిద్ధరా మయ్య సర్కారుకు కౌంటర్ ఇచ్చారు. ఈ చర్యకు ప్రతిచర్య తప్పదని హెచ్చరిం చారు. పాఠ్యాంశాలను తొలగిస్తే విద్యార్థులు సావర్కర్ గురించి తెలుసుకునే అవకాశం ఉండదని కాంగ్రెస్ భావించేదేమో కానీ విద్యార్థులు చాలా తెలివైన వారు. సామాజిక మాధ్యమాలు, ఆన్లైన్లో సావర్కర్పై చాలా సమాచారం అందుబాటులో ఉంది. సావర్కర్ స్మారక్ కూడా తమ వెబ్సైట్లో ఆ సమాచారాన్ని ఉంచింది. అందువల్ల పాఠాలను తొలగించినంత మాత్రాన ఏ తేడా ఉండదు.వాస్తవానికి మీరు దేన్నైనా ఎంత అణచివేయాలనుకుంటే అది అంత బలం గా పుంజుకుంటుందనేది సహజం. మనం చేసే ప్రతి చర్యకు అదే స్థాయిలో ప్రతి చర్యఉంటుంది అని రంజిత్ సావర్కర్ కాంగ్రెస్ సర్కార్పై విమర్శలు గుప్పించారు. గత బిజెపి ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన అనేక విధానాలను సిద్ధరామయ్య సర్కార్ సవరించే పనిలో పడిన విషయం తెలిసిందే.6 నుంచి 10వ తరగతి వరకు పాఠ్యపుస్తకాల్లో ఏదేని హిందుత్వ విధానాలను ప్రచారం చేసే అంశాలుంటే వాటిని తొలగించాలనితీర్మానించింది. హిందూ మహాసభ నేత వి.డి.సావర్కర్, ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు హెడ్గేవార్,నాయకుడు సొలిబెలె చక్రవర్తిపాఠాలను కూడా తొలగించాలని ఇటీవల కేబినెట్ సమావేశంలో నిర్ణయించగా విమర్శలకు దారితీసింది.

## మాజీ ఎన్ఎస్జి అధికారికి చెందిన రూ. 45 కోట్ల విలువైన ఆస్తులు అటాచ్ చేసిన ఇడి

**న్యూఢిల్లీ, జూన్ 17:** సివిల్ పనుల నిమిత్తం జారీ చేసిన టెండర్ డాక్యుమెంట్లను ఫోర్జరీ చేసారనే ఆరోపణలున్న కేసులో మాజీ ఎన్ఎస్జి అధికారి, ఆయన కుటుంబ సభ్యులకు చెందిన రూ. 45 కోట్లకుపైగా విలువైన ఆస్తులను అటాచ్ చేసినట్లు ఇడి శనివారం పేర్కొన్నది. గురుగ్రామ్లోని మానెసర్లో గారిసర్ వద్ద 'బ్లాక్ కాట్స్' కమాండో ఫోర్సుకు సంబంధించి సివిల్ పనులు చేపట్టడానికి జారీ చేసిన టెండర్లలో ఫోర్జరీ జరిగిందనేది ఆరోపణ. మాజీ ఎన్ఎస్జి అధికారి ప్రవీణ్యాదవ్, ఆయన కుటుంబసభ్యులకు వ్యతిరేకంగా మనీలాండరింగ్ నిరోధక చట్టం ప్రకారం వారికి చెందిన 52 స్థిర, చరాస్తులను అటాచ్ చేసేందుకు తాత్కాలిక ఉత్తర్వులు ఇచ్చినట్లు ఇడి ఒక ప్రకటనలో పేర్కొన్నది. బిఎస్ఎఫ్ నుంచి డిప్యూటేషన్పై ప్రవీణ్ యాదవ్ నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్జి)లో చేరారు. ఆయనను న్యూఢిల్లీ సమీపంలోని గురుగ్రామ్లో ఉన్న గారిసన్కు చెందిన కమాండో ఫోర్సులో టీమ్ కమాండర్గా విధులు నిర్వర్తించేవారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్ఎస్జి కాంట్రాక్టుల పేరిట జరిగిన మోసం గత యేడాది జనవరిలో వెలుగులోకి రావడంతో గురుగ్రామ్ పోలీసులు కమాండోఫోర్సులో ఐపిఎస్ అధికారి నంటూ మోసగిస్తున్న ఎన్ఎస్జి అధికారిని, ఆయన భార్య మమతాయాదవ్, సోదరి రీతురాజ్, మరికొందరని అరెస్టు చేసినట్లు ఇడి తెలిపింది. నిందితులపై పోలీసులు మోసం కేసులో మొత్తం ఐదు ఎఫ్ఐఆర్లను నమోదు చేశారు. నిందితుల్లో దినేశ్ మోహన్ సోర్ఖి, కమల్సింగ్, కోషియ ఎంటర్ప్రైజెస్ ప్రై. లిమిటెడ్, నవీన్ ఖతోడియా, యాక్సిస్ బ్యాంక్, మరికొందరు గుర్తుతెలియని వ్యక్తులు కూడా ఉన్నారు. ఇడి ఆ ప్రకటనలో పేర్కొన్నది. గురుగ్రామ్లోని యాక్సిస్ బ్యాంక్లో మానెసార్లోని ఎన్ఎస్జి కేంద్ర గోదాముకు సంబంధించి ఇఎండి పేరిట ప్రవీణ్యాదవ్ నకిలీ బ్యాంక్ ఖాతాను తెరిచినట్లు తమ దర్యాప్తులో కనుగొన్నామని ఇడి తెలిపింది. పనుల నిమిత్తం ఈ నకిలీ డాక్యుమెంట్లను కాంట్రాక్టర్లకు ఇచ్చినట్లు తేలిందన్నారు. మానెసార్లో ఎన్ఎస్జి కేంద్ర గిడ్డంగి కొరకు ఇఎండి పేరిట ప్రవీణ్యావద్ నకిలీ బ్యాంక్ ఖాతా తెరిచి సివిల్ పనుల పేరిట కాంట్రాక్టర్ల నుంచి మోసపూరితంగా నగదువసూలు చేసి వారిని మోసగించినట్లు ఇడి ఆరోపించింది. అలాగే భార్య మమతాయాదవ్,సోదరి రీతురాజ్యాదవ్, నవీన్, దినేశ్కుమార్ల సహకారంతో స్థిర, చరాస్తులను కొనుగోలు చేసినట్లు ఇడి వివరించింది.

# భారీ వర్షాలతో అసోం అతలాకుతలం

## 11 జిల్లాలను ముంచెత్తిన వరదలు



**అసోం, జూన్ 17:** వర్షాకాలం పూర్తిగా మొదలు కాకముందే అసోం రాష్ట్రాన్ని భారీ వర్షాలు వణికిస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు 11 జిల్లాలను ముంచెత్తాయి. దీని కారణంగా 34వేల మంది ప్రభావితులయ్యారు. నదులు పొంగి ప్రవహిస్తుండడంతో అసోంలో ఈ యేడాది తొలి వరదలు అసోం స్టేట్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ (ఎఎస్డిఎంఎ) ప్రకారం బ్రహ్మపుత్రతో పాటు పలు నదులు నీటిమట్టం పెరుగుతుండడంతో వరద నీరు వందలాది గ్రామాలను ముంచెత్తింది. అయితే ఏ నది ప్రమాదకర స్థాయికి మించి ప్రవహించడం లేదని పేర్కొంది. అసోం అంతటా 209.67 హెక్టార్ల పంట ప్రాంతాలు దెబ్బతిన్నాయని తెలిపింది. వరదల వల్ల బిశ్వనాథ్, దర్రాంగ్, ధేమాజీ, దిబ్రూగఢ్, లఖింపూర్, తముల్పూర్, ఉదల్గిరి జిల్లాలు ప్రభావితమయ్యాయని, 34వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు. వీరిలో 4,675 మంది మహిళలు, 3,787 మంది చిన్నారులు ఉన్నట్లు పేర్కొన్నారు. లఃంపూర్లో అత్యధికంగా 23,516 మంది ప్రభావితమయ్యారు. దిబ్రూగర్లో 3,857 మంది, దర్రాంగ్లో 2,231 మంది, బిశ్వనాథ్లో 2,231 మంది, ధేమాజీలో 1,085మంది ఉన్నారు. వరదల బారిన పడిన లఖింపూర్లో ఎనిమిది, ఉదల్గిరిలో రెండు మొత్తం 11 సహాయ పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తంగా 77 గ్రామాలు వరదల వల్ల ప్రభావితమయ్యాయి. లఖింపూర్, ఉదల్గిరిలో రెండు చొప్పున నాలుగు చెరువుల కట్టలు తెగిపోయాయి.

బిస్వనాథ్, బొంగైగావ్, దిబ్రూఘర్, గోలాఘాట్, జోర్హాట్, కర్బీ అంగ్లాంగ్ వెస్ట్, లఃంపూర్, మోరిగావ్, నల్బరీ, సోనిత్పూర్, తముల్పూర్ ఉదల్గురి జిల్లాల్లో రోడ్లు భారీ కోతకు గురయ్యాయని ఎఎస్ డిఎంఎ తెలిపింది.భారీ వర్షాల కారణంగా దిమా హసావో క్రమూప్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలలో కూడా కొండచరియలు విరిగిపడినట్లు పేర్కొంది. కాగా భారతదేశంలో ఎక్కువగా వరదలకు గురయ్యే రాష్ట్రాల్లో అసోం ఒకటి. ఈ రాష్ట్రానికి వరద సమస్య వార్షిక విపత్తుగా మారింది. అత్యధిక జనాభా కలిగిన ఈ ఈశాన్య రాష్ట్ర ప్రజలు భారీ వర్షాలు, వరదలతో ప్రతి వర్షాకాలం ప్రభావితం అవుతుంటారు. వేలాది మంది ప్రజలను నిరాశ్రయులవుతారు. అనేక జంతు వులు ప్రాణాలుకోల్పోతాయి. కోట్లాది రూపాయల ఖరీదైన పంటలకు తీవ్ర నష్టం తెచ్చిపెడుతోంది. ఇక ఆస్తి నష్టం కూడా అదే రేంజ్లో వాటిల్లుతోంది.

# రూ.88వేల కోట్ల విలువైన రూ.500 నోట్లేమైనట్లు?

## దరఖాస్తు దాఖలుచేసిన సామాజిక కార్యకర్త



**న్యూఢిల్లీ, జూన్17:** దాదాపు రూ.88.032.5 కోట్ల విలువైన రూ.500 నోట్లకు సంబంధించిన సమాచారం ఆర్బిఐ వద్ద లేదని తెలుస్తోంది. సమాచార హక్కు చట్టం ప్రకారం మనోరంజన్రాయ్ అనే సామాజిక కార్యకర్త దరఖాస్తు చేయగా ఈ విషయం బయటపడింది. పాతనోట్లను రద్దు చేసి కొత్త రూ.500 నోట్లను తీసుకొచ్చిన సమయంలో దేశంలోని 3 ముద్రణాలయాల నుంచి 8,810.65 మిలియన్ల రూ.500 నోట్లను ముద్రించారు. కానీ అందులో కేవలం 7,260 మిలియన్ల నోట్లు మాత్రమే ఆర్బిఐకి చేరినట్లు ఆర్టిఐ నివేదిక తెలిపింది. మిగతా 1,760.65 మిలియన్ల నోట్లకు సంబంధించి ఎలాంటి సమా చారం ఆర్బిఐ దగ్గర లేదు. భారత్లో మూడుచోట్ల కరెన్సీ నోట్లను ముద్రిస్తారు. బెంగుళూరులోని భారతీయ రిజర్వ్ బ్యాంక్ నోట్ ముద్రణ్ లిమిటెడ్, నాసిక్లోని కరెన్సీ నోట్ ప్రెస్, మధ్యప్రదేశ్ దేవస్లోని బ్యాంక్ నోట్ ప్రెస్లో దేశానికి అవ సరమైన కరెన్సీ నోట్లను ముద్రిస్తారు. 2016,17 మధ్య కాలంలో 1,662 మిలి యన్ల రూ.500ల నోట్లను ముద్రించినట్లు నాసిక్ మింట్ వెల్లడించింది. కాగా ఇదే సమయంలో బెంగళూరులో 5,195.65 మిలియన్లు, దేవస్లో 1,953 మిలియన్ల నోట్లను ముద్రించినట్లు ఆర్టిఐ ద్వారా వెల్లడయింది. అయితే ఆర్బిఐ మాత్రం కేవలం 7260 మిలియన్ల నోట్లే అందినట్లు తెలిపింది. మరో ఆర్టిఐ దరఖాస్తు ద్వారా పొందిన వివరాల ప్రకారం ఏప్రిల్ 2015 డిసెంబరు 2016 మధ్య కాలంలో నాసిక్ ముద్రణాలయంలో 375.450 మిలియన్ల కొత్త రూ. 500 నోట్లను ముద్రించారు. కానీ ఆర్బిఐ మాత్రం కేవలం 345 మిలియన్ల నోట్లు మాత్రమే వచ్చినట్లు చెబుతోంది. కనిపించకుండా పోయిన మొత్తం 1760.65మిలియన్ల నోట్లలో 210 మిలియన్ల నోట్లు ఏప్రిల్ 2015 నుంచి మార్చి 2016 మధ్యకాలంలో ముద్రించినట్లు తేలింది. అయితే నవంబరు 2016లో కేంద్రంనోట్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఆ తర్వాతే కొత్తనో ట్లను తీసుకొచ్చారు. కానీ ఆర్టిఐ వివరాల ప్రకారం 2015లోనే ముద్రణాల యాల్లో కొత్త నోట్లను ముద్రించినట్లు తెలుస్తోంది. ఒకవేళ రూ.88.032.5 కోట్ల విలువైన నోట్లు కనిపించకుండా పోయిన విషయం వాస్తమే అయినా దీనిపై మాత్రం స్పష్టత రావాల్సి ఉంది. మరోవైపు గతంతో పోలిస్తే 2022,23 ఆర్థిక సంవత్సరంలో గుర్తించిన రూ.500 నకిలీ నోట్ల సంఖ్య 14.4 శాతం మేర పెరిగినట్లు ఇటీవల విడుదల చేసిన వార్షిక నివేదికలో ఆర్బిఐ వెల్లడించింది. మొత్తం 91.110 నోట్లను గుర్తించినట్లు చెప్పింది. కాగా నిలిపివేస్తున్నట్లు మే 19న ఆర్బిఐ వెల్లడించిన సంగతి తెలిసిందే. సెప్టెంబరు 30 లోగా ప్రజలు తమ వద్దనున్న రూ.2000 నోట్లను బ్యాంకుల్లో మార్చుకోవాలని కోరింది.

### పాఠశాలలో మారణహోమం..

## తిరుగుబాటుదారుల దాడిలో 26 మంది మృతి!

**కంపాలా, జూన్ 17:** ఉగాండాలో దారుణం చోటు చేసుకుంది. కాంగో సరిహద్దు సమీపంలో ఉన్న ఎంపొండ్వే పట్టణంలోని ఓ పాఠశాలపై సాయుధ తిరుగుబాటు దారులు జరిపిన దాడిలో 26 మంది మృతి చెందారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. అల యిడ్ డెమొక్రటిక్ ఫోర్సెస్కు చెందినవారే ఈ దాడులకు పాల్పడినట్లు పోలీసులు వెల్లడిం చారు. 20 నుంచి 25 మంది తిరుగుబాటుదారులు ఇక్కడి లుబిరిరా సెకండరీ పాఠశాలపై దాడులు జరిపారు. అనంతరం వసతి గృహానికి నిప్పుపెట్టారు. ఇప్పటివరకు 26 మృతదేహాలను వెలికితీశాం. మరో ఎనిమిది మంది పరిస్థితి విషమంగా ఉంది. ఇక్కడి ఆహార శాలనూ వారు దోచు కున్నారు' అని తెలిపారు. దాడి అనంతరం తిరుగుబాటుదారులు కాంగో దేశంలోని విరుంగా జాతీయపార్కు దిశగా పారిపోయినట్లు గుర్తించామని, వారిని వెంటాడుతున్నామని పోలీసులు చెప్పారు. పరారయ్యే ముందుపలువురిని అపహరించుకుపోయినట్లు వెల్లడయ్యాయి. ఇదిలా ఉండగా, 1986 నుంచి అధికారంలో ఉన్న ఉగాండా అధ్యక్షుడు యోవేరి ముసెవెని పాలనను ఎడిఎఫ్ వ్యతిరేకి స్తోంది. 2001లో ఉగాండా సైన్యం ఎదురుదాడులతో తూర్పు కాంగోలోకి పారిపోయి, అక్కడి నుంచి హింసకు తెగబడు తోంది. ఎడిఎఫ్కు ఇస్లామిక్ స్టేట్ గ్రూప్తోనూ సంబంధాలు ఉన్నాయి. దీంతో ఎడిఎఫ్ తిరుగుబాటుదారులను అణచివేసేం దుకు ఉగాండా ప్రభుత్వం వైమానిక, ఫిరంగి దాడులు చేపడుతోంది.

## దేశంలో తాజాగా కరోనా కేసులు 108

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్17:** భారత్లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 108 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,93,390 చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,59,514 మంది కోలుకోగా 1983 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,893 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.

దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,635కి చేరగా, 80,20,936 మంది వరకు కోలుకున్నారు. 1,48,553మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,843కి చేరింది. అందులో 68,33,750మంది కోలుకున్నారు. 71,936మంది మరణించారు.

# ఒడిశా రైలు ప్రమాదంలో 291కి పెరిగిన మృతులు



**భువనేశ్వర్,జూన్ 17:** ఒడిశాలోని బాలేశ్వర్వద్ద జరిగిన మూడు రైళ్లప్రమాదంలో మృతుల సంఖ్య ఇప్పటివకి 291కి పెరిగింది. బీహార్కు చెందిన ఒక ప్రయాణీకులు ఆసుపత్రిలోనే చికిత్సపొందుతూ మృతిచెందడంతో మొత్తంమృతుల సంఖ్య 291కి పెరిగిందని రైల్వే అధికారులు తెలిపారు. 32 ఏళ్ల సాహిల్ మన్సూర్ భాగల్పూర్ జిల్లాలోని రోషన్పూర్కు చెందినవాడు. ప్రస్తుతం ఐసియు ట్రౌమాకేర్సెంటర్లో చికిత్సపొందుతూ మ1తిచెందినట్లు తెలిపాడు. చికిత్సలో ఉండగానే గుండెపోటు కారణంగా రోగి చనిపోయినట్లు ఎస్సిబి మెడికల్కళాశాల ఆసుపత్రి సూపరింటెండెట్ డా.సుధాంశు శేఖర్మిశ్రా వెల్లడించారు. మొత్తం తమ ఆసుపత్రిలో 205 మందిరోగులు చేరారని, 46 మంది ఇప్పటికీ చికిత్సల్లోనే ఉన్నారని, వారిలో 13 మంది ఐసియుల్లో ఉన్నట్లు తెలిపారు. ఐసియురోగుల్లో ఇద్దరిపరిస్థితి మరింత విషమంగా ఉందని తెలిపారు. ప్రమాదం జరిగినరోజునాటికి 287మంది చనిపోయినట్లు తేల్చారు.1208మంది తీవ్రగాయాలపాలయినట్లు అధికారులు తెలిపారు. షాలిమార్ చెన్నైసెంట్రల్ కోరమాండల్ ఎక్స్ప్రెస్, బెంగళూరు హౌరా సూపర్ఫాస్ట్ ఎక్స్ప్రెస్,మరో గూడ్సు రైలు ఒకదానినొకటి ఢీకొనడంతో ప్రమాదానికి లోనయ్యాయి.కోరమాండల్ఎక్స్ప్రెస్ ట్రాక్పైనే నిలిపిన గూడ్స్ ఎక్స్ప్రెస్ను ఢీకొనడంతో రైలు బోగీలు పక్కట్రాక్పై పడ్డాయి. అలాగే ఇప్పటివరకూ 81 మంది మృతదేహాలను ఎవ్వరూ గుర్తించలేదని, భువనేశ్వర్ ఎయిమ్సులో ఉన్నట్లు అధికారులు తెలిపారు.70మందివరకూ రక్తనమూనాలు డిఎన్ఏశాంప్లింగ్ కోసం ఇచ్చనట్లు తేలింది. ఢిల్లీకేంద్రంగా ఉన్న సిఎఫ్ఎస్ లేబ్కు లేఖరాసి డిఎన్ఎ శాంప్లింగ్ పరీక్షల నివేదికలను కనీసం 15మందికి పంపించాలని దీనివల్ల వారి కుటుం బసభ్యులు మృతదేహాలనుతీసుకెళ్లేందుకు ఆతృతతో ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.

# 'కాంగ్రెస్లో చేరడం కంటే..బావిలో దూకి చావడం మేలు': నితిన్ గడ్కరీ



**నాగ్పూర్, జూన్ 17:** కాంగ్రెస్లో చేరడం కంటే బావిలో దూకి చనిపోవడమే మేలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. కాంగ్రెస్లో చేరవలసిందిగా దివంగత కాంగ్రెస్ నేత శ్రీకాంత్ జిచ్కర్ కోరినప్పుడు తాను ఈ మేరకు ఆఫర్ను తిరస్కరించినట్లు చెప్పారు. కాంగ్రెస్ 60 యేళ్లలో చేసిన పనికంటే బిజెపి 9యేళ్లలోనే రెండింతల పనిచేసినట్లు చెప్పారు. బిజెపి 9యేళ్ల పాలపై మహారాష్ట్రలోని బాంద్రాలో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు మాట్లాడారు. ఈ క్రమంలో తన రాజకీయ జీవితం తొలి నాళ్ల నాటి విషయాలను పంచుకున్నారు. అయితే గడ్కరీ రాజకీయ జీవితం అంతా ఆర్ఎస్ఎస్తో ముడిపడి ఉంది. ఎబివిపి నుంచి విద్యార్థి నాయకునిగా మొదలైన ఆయన ప్రస్థానం ఆర్ఎస్ఎస్ విలువలతో రాజకీయ జీవితం ప్రారంభమైంది. పార్టీ కోసం నిజాయితీగా కష్టపడి పని చేసే కార్యకర్తగా నితిన్ గడ్కరీ మంచి పేరు సంపాదించుకున్నారు. మన దేశ ప్రజాస్వామ్య చరిత్రను మర్చిపోవద్దు. గతం నుంచి మనం నేర్చుకోవాలి. కాంగ్రెస్ నేత 60 యేళ్లలో గరీబి హఠావో అనే నినాదాన్ని ఇచ్చింది. కానీ నెరవేర్చలేకపోయింది. స్వప్రయోజనాల కోసం మాత్రమే పని చేసింది అని గడ్కరీ అన్నారు. దేశాన్ని అసలైన ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడంలో ప్రధాని మోడీ సఫలుడయ్యాడని కొనియాడారు.

# ఢిల్లీ ఎయిర్పోర్టులో పట్టుబడిన రూ.26 కోట్ల కొకైన్

## థర్మోకోల్ బాల్స్లో రవాణా చేస్తుండగా పట్టుకొన్న పోలీసులు



**న్యూఢిల్లీ,జూన్ 17:** థర్మోకోల్ బాల్స్లో కొకైన్ను ఉంచి రవాణాచేస్తున్న భారీ మొత్తాన్ని డిఆర్ఐ అధికారులు పట్టుకున్నారు. ఢిల్లీ అంతర్జాతీయ విమా నాశ్రయంలో సుమారు 26.5 కోట్ల విలువైన కొకైన్ను రికవరీ చేసినట్లు డిఆర్ఐ ప్రకటన విడుదలచేసింది. ఢిల్లీజోనల్ యూనిట్ అధికారులు ఒక కొరియర్ కన్సైన్మెంట్ వస్తు న్నట్లు సమాచారం అందుకున్నారు. ఢిల్లీ ఎయిర్పోర్టులోని కొత్త కొరియర్ టెర్మినల్కు ఈ కన్సైన్మెంట్ వస్తున్నట్లు తేలింది. దీనితో ఆ టెర్మినల్వద్ద విస్తృత పరిశీలనచేసిన అధికారులు 1922 గ్రాముల కొకైన్ను పట్టుకున్నారు. మార్కెట్ విలువ 26.5కోట్లుగా ఉంటుందని డిఆర్ఐ ప్రకటించింది. రెండు బాక్సుల్లో బ్రెజిల్ లోని సావోపోలో నగరంనుంచి ఈ కన్సైన్మెంట్ వచ్చిందని, అలంకారానికి వినియోగించే సామగ్రిగా కన్సైన్మెంట్ను పేర్కొంటూ రవాణా చేసారని డిఆర్ తెలిపింది. ఈబాక్సుల్లో రెండు క్రిస్టల్ గ్లాస్ బాక్సులు ఉన్నాయని, ఒక్కొక్క బాక్సులో ఉన్న ఈ గాజు గిన్నెలతోపాటు వందలాది థర్మోకోల్ బాల్స్ ఉన్నట్లు గుర్తించారు. ఈ బాల్సను గ్లాస్సామగ్రి దెబ్బతినకుండా ఉంచినట్లు డిఆర్ఐ తెలిపారు. అయితే సమగ్రపరిశీలనలో ఈ థర్మోకోల్ బాక్సుల్లోనే కొకైన్ను ఉంచి రవాణాచేసారు.ఈ బాల్స్ స్వల్పంగా ఒకటిరెండు గ్రాముల బరువుతో కనిపించాయి. ఒక థర్మోకోల్ బాల్ను పగులకొట్టి పరిశీలించిన అధికారులకు మొత్తం పదివేల థర్మోబాల్స్లో ఈ కొకైన్ను ఉంచినట్లు తేలింది. తెల్లటిరంగుతో ఉన్న పౌండర్ ఈ బాల్స్లో ప్యాక్చేసి ఉంచినట్లు డిఆర్ఐ వివరించింది. పరీక్షల్లో ఈ పౌడర్ కొకైన్గా తేలింది. మొత్తం 1922 గ్రాముల కొకైన్ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

**బహనాగా బజార్ (బాలాసోర్) రైలు ప్రమాదంలో మరణించిన వారి బంధువులందరికీ/దగ్గరి రక్తసంబంధీకులకు ప్రకటన**

12841 షాలిమార్ -MGR చెన్నై సెంట్రల్ కోరమాండల్ ఎక్స్ప్రెస్ మరియు 12864 SMVB హౌరా ఎక్స్ప్రెస్ బహనాగా బజార్, జిల్లా–బాలాసోర్ (ఒడిశా) వద్ద ఇటీవల జరిగిన రైలు ప్రమాదంలో మరణించిన వారి బంధువులు/దగ్గరి రక్తసంబంధీకులను భారతీయ రైల్వే ఇందుమూలంగా అభ్యర్థించడమేమనగా గుర్తించబడని మృతదేహాలను క్లెయిమ్ చేయడానికి మరణించిన వారితో వారి గుర్తింపు మరియు సంబంధాన్ని ధ్రువీకరించడానికి వారి DNA నమూనాలను ఇవ్వగలరు.

**వేదిక**
**అకడమిక్ బ్లాక్ (కమిటీ రూమ్), AIIMS, భువనేశ్వర్**

దయచేసి దిగువ తెలుపబడిన వ్యక్తులను సంప్రదించగలరు.

**139**
భారతీయ రైల్వే హెల్ప్లైన్
శ్రీ దిగంబర్ పాధి, అసిస్టెంట్ పర్సనల్ ఆఫీసర్,
మొబైల్ – 8455887604
శ్రీ బిస్వనాథ్ పాధి, అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్,
మొబైల్ – 8455885967
శ్రీ బి. తపన్ కుమార్, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్,
మొబైల్ – 8455885040
శ్రీ వికాస్ కుమార్, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్,
మొబైల్ – 8455885041
భువనేశ్వర్ రైల్వే స్టేషన్లో సహాయం కొరకు: 0674-2534027
ఈస్ట్ కోస్ట్ రైల్వే కంట్రోల్ రూమ్ వద్ద సహాయం కొరకు,
భువనేశ్వర్ 8455885999
మరియు ఖుర్దా రోడ్ వద్ద- 8455887999

PUB/0656 A0927

భారతీయ రైల్వేలు

# డిజిపి అంతా తప్పుడు సమాచారం చెబుతున్నారు : సిపిఐ రామకృష్ణ

**విజయవాడ,జూన్17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితులు బాగున్నాయని ఏపీ డీజీపీ చెప్పడం విడ్డూరంగా ఉందని మాజీ ఎంఎల్ఎ, సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శి కె.రామకృష్ణ ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని, విశాఖలో భూకబ్జాలు లేవని డీజీపీ చెబుతుంటే నవ్వాలో, ఏడ్వాలో తెలియడం లేదన్నారు.



శనివారం మీడియాతో మాట్లాడుతూ రామకృష్ణ డీజీపీ వ్యాఖ్యలపై మండిపడ్డారు,ఒక డీజీపీ స్థాయిలో తప్పుడు సమాచారం చెబుతున్నారన్నారు. సాక్షాత్తు విశాఖ ఎంపీ, కుమారుడు, సీఎంకు దగ్గరి వ్యక్తిగా ఉన్న ఆడిటర్‌ను కిడ్నాప్ చేసారన్నారు. అనంతపురంలో ఆత్మహత్య, ఏలూరులో యాసిడ్ దాడి, చెంచు నాడులో దళితులపై దాడులు జరిగాయని తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని చెప్పడం హాస్యాస్పదమని మండిపడ్డారు. పోలీస్ వ్యవస్థను నిర్వీర్య చేసి ప్రతి పక్షాలను నిర్భంధం చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. ఎన్నడులేని విధంగా రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షిణించాయన్నారు. హోంమంత్రి కేవలం నామాకు వాస్తి ఉన్నారన్నారు. హోంశాఖరు చూస్తున్నదంతా కడప వ్యక్తులే నన్నారు. సీఎం జగన్, డీజీపీ, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఇలా అంతా కడప వ్యక్తులే అని తెలిపారు,రాష్ట్రంలో మాఫియా రాజ్యమేలుతుందన్నారు. ఈ మాఫియాకు అడ్డకట్ట వేయలేని స్దితిలో పోలీసు వ్యవస్థ ఉందన్నారు. గంజాయి,మాదక ద్రవ్యాలను అధికంగా చెలామణిలో ఉన్నాయన్నారు. వీటిని నియంత్రించ దిశలో పోలీసు ఉందన్నారు. గంజాయి మత్తుకు అలవాటు పడ్డారన్నారు. దాంతో పలు నేరాలకు పాల్పడుతున్నారన్నారు. పలు హత్యలు, అత్యాచారాలు వంటి నేరాలు నిందితులు గంజాయి మత్తులో వాటికి పాల్పడినట్లు పోలీసులు వెల్లడిస్తున్నారన్నారు.

# ముక్కంటీశుని ఆలయం: శివనామస్మరణతో పునీతం



## రికార్డు స్థాయిలో రాహుకేతు దోష నివారణ పూజలు

**శ్రీకాళహస్తి, జూన్ 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామ స్మరణతో పునీతమైంది. శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ఆలయంలో అడుగుపెడితే భక్తి భావంతో తన్మయత్వం చెందుతున్నారు. స్వామి వారిని దర్శించుకొని వచ్చిన భక్తులకు 'అభయ వెంకటేశ్వరస్వామి' దర్శనం పునీతం చేస్తుంది. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది. అనూహ్యంగా పెరిగిన రద్దీ: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసాక ఒక్కసారిగా శనివారం ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. దేవస్థానం అందించిన సమాచారం మేరకు సుమారు 30వేల మంది శనివారం స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని ఆలయాధికారులు చెబుతున్నారు. రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిగినట్లు వివరించారు. శివానందైక నిలయం జనంతో కిట కిట: దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది. అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు స్వయంగా పర్యవేక్షించగా వారి సిబ్బంది పరుగులు తీసారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. ఆదివారం ఉదయం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలోని ఎటు చూసినా జనం జనం అన్నట్లు మారింది. ఏ లాడ్జిలో చూసినా ఏ హోటల్‌లో పరిశీ లించినా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చూసినా జనమే జనం. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వంాలయం.

# కంది, మినప పప్పు నిల్వలపై ఆంక్షలు

**విజయవాడ,జూన్17, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో కంది,మినప పప్పు నిల్వలపై రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు విధించింది. వీటిని హోల్ సేలర్లు 200 మెట్రిక్ టన్నులు, రిటైలర్లు 5 మెట్రిక్ టన్నులకు మించి నిల్వ చేయకూడదని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఏపీ ప్రభుత్వం ఈ ఆంక్షలు విధించింది. పెద్ద రిటైలర్లు తమ అవుట్‌లెట్‌లో 5 మెట్రిక్ టన్నులు,వారి డిపోల్లో 200 మెట్రిక్ టన్నులకు మించి నిల్వ చేయకూడదని తెలిపింది. ఈ పరిమితిని 2023 అక్టోబరు 31 వరకు వర్తిస్తుందని స్పష్టం చేసింది. సంబంధిత నిల్వలను కేంద్ర ప్రభుత్వ వెబ్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని పేర్కొంది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ నిబంధనల అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుటామని తెలిపింది.

# వారాంతంలో జనసంద్రంగా తిరుమల

## - వెంకన్న సర్వదర్శనానికి 24 గంటలు

**తిరుమల,జూన్ 17 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం లక్షమందికిపైగాభక్తులు తిరుమలకు చేరుకోవడంతో శనివారం ఉదయానికి కొండ కిటకిటలాడుతోంది. వేసవిసెలవులు ముగింపుకు చేరుకోవడం..ఆపై వారాంతం శని,ఆదివారాలు కలసి రావడంతో శనివారం ఉదయం 6గంటలకే తిరుమలలో భక్తులు పోటెత్తారు. ఉదయానికే తిరుమలలో వైకుంఠం-1,2 క్యూకాంప్లెక్స్‌లు నిండిపోయి భక్తుల క్యూలైన్లు ఆలయం వెలుపలకు చేరాయి. సాధారణ సర్వదర్శనం కోసం 24గంటలు సమయం పడుతోంది. టిటిడి అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్దంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా సేవలందిస్తున్నారు. కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, మజ్జిగ పంపిణీ చేస్తున్నారు. శనివారం సాయంత్రం వరకు 51వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.

# దేశంలోనే ఎస్వీశిల్పకళాశాల ఆదర్శం

## సనాతన శిల్పశాస్త్రం భవిష్యత్‌తరాలకు అందాలి

## ఉపముఖ్యమంత్రి కొట్టుసత్యనారాయణ



**తిరుమల,జూన్ 17ప్రభాతవార్తప్రతినిధి:** సనాతనశిల్పశాస్త్రాన్ని భవిష్యత్ తరాలకు అందించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం చేస్తున్న కృషి అభినందనీయమని, దేశంలోనే తిరుపతిలో ఉన్న ఎస్వీశిల్పకళాశాల ఆదర్శంగా ఉందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, దేవాదాయశాఖమంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. కళాశాలలో విద్యార్థులకు ఉచిత విద్య,భోజనం,హాస్టల్ సదుపాయం కూడా కల్పిస్తున్నారని అన్నారు. ప్రవేశంపొందిన విద్యార్థులకు లక్షరూపాయలు వారిపేరున బ్యాంక్‌లో డిపాజిట్ చేసి, కోర్సు పూర్తయిన తరువాత వడ్డీతో సహా వారికి అందిస్తున్నట్లు టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి వెల్లడించారన్నారు. శనివారం ఉదయం తిరుపతి అలిపిరి వద్ద ఉన్న ఎస్వీ శిల్పకళాశాలను ఉపముఖ్యమంత్రి సత్యనారాయణ, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, సిఇ నాగేశ్వరరావు, టిటిడి సాంకేతిక సలహాదారుడు రామచంద్రారెడ్డి, దేవాదాయశాఖ స్థపతి పరమేశ్వరప్ప,కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డితో కలసి సందర్శించారు. టిటిడి ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీవేంకటేశ్వర శిల్పకళాశాల నిర్వహణ చక్కగా ఉందన్నారు. తెలుగురాష్ట్రాల్లో ఇలాంటి కళాశాల ఎక్కడా లేదన్నారు. అనంతరం రాతివిగ్రహాలు తయారుచేసే విధానాన్ని పరిశీలించారు. విగ్రహాల తయారీకి రాతిని సమకూర్చుకునే పద్దతులు తెలుసుకున్నారు. కళాశాల ప్రదర్శనశాలలో ఆలయ నిర్మాణము ,శిల్ప,సుధా, లోహశిల్పాలు,సంప్రదాయచిత్రలేఖనం, కలంకారీ పెయింటింగ్ విభాగాలను మంత్రి పరిశీలించారు.



# ప్రతి పేదవాడికి గృహాన్ని అందజేయాలన్నదే ప్రభుత్వ ముఖ్యోద్దేశ్యం

## రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, జూన్ 17, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆధ్వర్యంలో గుడివాడలో 8,912లో టిడ్కో గృహాలను సుమారు 800 కోట్ల రూపాయలతో నిర్మించి లబ్దిదారులకు ఇంత పెద్ద స్థాయిలో లబ్దిదారులకు అందచేయడం చెప్పుకోదగ్గ విషయమని, ఇది ఏ ప్రభుత్వంలోను ఇంత పెద్దమొత్తంలో నిర్మించి అందచేయడం విశేషమన్నారు. ఒక్క రూపాయికి ఇల్లు నిర్మించి 1,43,600 గృహాలను ఏ ముఖ్యమంత్రి హయాంలోను జరగలేదని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ప్రతి పేదవాడికి గృహాన్ని అందజేయాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ముఖ్యోద్దేశ్యంగా రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

# అనుబంధ ఆలయాల మహాకుంభాభిషేకానికి అధికారులతో పర్యవేక్షణ

**శ్రీకాళహస్తి,జూన్ 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న పలు అలయాల అభివృద్ధి పనులు పూర్తి అయిన దృష్ట్యా మహాకుంభాభిషేకం నిర్వహించుటకు ఇంజనీరింగ్ అధికారులతో కలసి శనివారం ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పరిశీలించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పురాతన కాలం నాటి ఆలయాల జీర్ణోద్ధారణ, పునర్నిర్మాణం కార్యక్రమాలపై దృష్టి సారించారు. ఈ నేపధ్యంలో రూ.6కోట్లతో రాజుల కాలం నాటి ప్రసన్న వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణం కార్యక్రమాలను చేపట్టారు. పనులు చక చకా జరుగుతున్నాయి. అలాగే అనుబంధ ఆలయాల జీర్ణోద్ధారణ పూర్తి చేసారు. వాటికి 'కుంభాభిషేకం' కార్యక్రమాలు చేపట్టుటకు సాధ్యాసాధ్యాలను శనివారం ఛైర్మెన్ అంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం చేపట్టిన నాలుగు ఆలయాల జీర్ణోద్ధారణ కార్యక్రమాలను శనివారం ఆలయ ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులు ఇఇ నూకారత్నం,ఎఇఇలు రాజేశ్వరి,శోభారాణి,కిషోర్‌కుమార్, వేణుగోపాల్‌రెడ్డిలతో కలసి కుంభాభిషేకం చేయటానికి పరిశీలించారు. ఆలయాలకు మహర్దశ కల్పించుటకు ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి సహకారంతో పనులు చేపట్టారు. ఈ పనులు చివరి దశలో ఉన్నాయి. తుదిమెరుగులు దిద్దుకుంటున్నాయి. ఇఇ,ఛైర్మెన్ మాట్లాడుతూ వీలైనంత త్వరలో మహాకుంభాభిషేకంను వైభవోపేతంగా నిర్వహించుటకు ఏర్పాట్లును పరిశీలించారు. ఆలయాల వద్ద పనులు తీసుకున్న కాంట్రాక్టర్లు పనులను ఆలస్యంగా చేస్తున్నందువల్ల వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఆధునీకరణ పనులతో పాటు పురాణ ప్రసిద్ది చెందిన అనుబంధ ఆలయాల చరిత్ర భావి తరాలకు అందించే విధంగా రూపకల్పన చేయాలని ఛైర్మెన్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఇంజనీరింగ్ విభాగానికి చెందిన నూకారత్నం,రాజేశ్వరి, శోభారాణి, కిషోర్ కుమార్, వేణుగోపాల్‌రెడ్డి, పవన్‌కుమార్, మురళి, సూర్యప్రసాద్, బాలాజి తదితరులు పాల్గొన్నారు.



ఆలయాలను పరిశీలిస్తున్న ఛైర్మన్ శ్రీనివాసులు, ఇఇ నూకారత్నం

# టిటిడి శ్రీవాణి ట్రస్ట్ నిధులపై

## పవన్ ఆరోపణలు అవాస్తవం

## - న్యాయవాది మునిబాలసుబ్రమణ్యం

**తిరుమల,జూన్ 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం సనాతన హిందూ ధర్మపరిరక్షణలో భాగంగా పురాతన ఆలయాల మరమ్మతులు, నూతన ఆలయాల నిర్మాణాలు, ధూపదీప నైవేద్యాలకు నిధులు వెచ్చించేందుకు శ్రీవాణి ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి, తద్వారా నిధులు సేకరిస్తున్న తీరుపై జనసేనాని పవన్‌కల్యాణ్ ఆరోపణలు అర్థరహితమని, అవాస్తవమని వైసిపి లీగల్‌సెల్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు టి.మునిబాలసుబ్రమణ్యం పేర్కొన్నారు. 10వేల రూపాయలు ట్రస్ట్‌కు చెల్లిస్తే టిటిడి రశీదు ఇస్తున్నారని, 500 రూపాయలకు విఐపి బ్రేక్ దర్శన టిక్కెట్ సదుపాయం కల్పిస్తున్నారన్నారు. జనసేనాని పవన్ కల్యాణ్ టిటిడి ట్రస్టులపై అవగాహన లేక విమర్శలుచేయడం భక్తుల్లో టిటిడిపై నమ్మకం తగ్గడమే నన్నారు. పవన్ వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలన్నారు. పవన్‌కల్యాణ్‌పై క్రిమినల్ కేసు దాఖలు చేస్తామన్నారు.



# జగ్గయ్యపేటలో రూ.16 కోట్లతో అభివృద్ధి పనులు

## మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, జూన్ 17, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సిమెంట్ రోడ్డు ఏర్పాటుచేస్తామని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను ప్రకటించిన విధంగానే పలు రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలకు మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శనివారం శంకుస్థాపన చేశారు. 17వ వార్డు పెద్ద రామాయ్య పరిసర ప్రాంతాల్లో దాదాపు రూ.5.22 లక్షల వ్యయంతో నిర్మించ తలబెట్టిన సిమెంట్ రోడ్డు పనులను ఛైర్మన్ ప్రారంభించారు. శుక్రవారం జరిగిన కార్యక్రమాల్లో చెర్వుబజార్‌లో రూ.12 లక్షలతో చేపట్టిన సిమెంట్ రోడ్డు, పైపులైన్ నిర్మాణ పనులకు ఉదయభాను శంకుస్థాపన చేశారు. అన్ని వార్డుల్లో మౌళిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కాగా పట్టణంలోని తొమ్మిదవ వార్డు కృష్ణానగర్, 25వ వార్డు కబేళా రోడ్డులో దాదాపు రూ.40 లక్షలతో నిరి ్మంచనున్న రోడ్డు, డ్రైన్ పనులకు బుధవారం ఛైర్మన్ రాఘవేంద్ర శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఛైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను నేతృత్వంలో మున్సిపల్ కౌన్సిల్ ఏర్పాటైన తర్వాత ఇప్పటి వరకు రూ.16 కోట్లతో పలు అభివృద్ధి పనులను పట్టణంలో చేపట్టటం జరిగిందన్నారు. అభివృద్ధి పరంపర కొనసాగుతుందని ధీమా వ్యక్తంచేశారు. కాగా కార్యక్రమాల్లో కెడిసిసి బ్యాంక్ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, దుర్గమ్మ దేవస్థాన ధర్మకర్త నంబూరి రవి, వైస్‌ఛైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు, నాయకులు, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ మల్లేశ్వరరావు, డిఇఇ కోటేశ్వరరావు, ఏఇ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



రోడ్లు, డ్రైన్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ ఛైర్మన్ రాఘవేంద్ర, పాల్గొన్న కౌన్సిలర్లు

# ఉద్దానానికి ఆపద్బాంధవుడు 'అప్పలరాజు'

## 700 కోట్ల రూపాయలతో ఉద్దానంలోని గ్రామాల్లో ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి

**పలాస (శ్రీకాకుళం జిల్లా), జూన్ 17 ప్రభాతవార్త** దశాబ్దాలుగా ఉద్దానాన్ని పట్టి పీడిస్తున్న కిడ్నీ వ్యాధి పీడిత బాధితులకు బాసటగా నిలిచి 200 పడకల కిడ్నీ డయాలసిస్, రీసెర్చ్ సెంటర్ మంజూరు చేయించడమే కాకుండా, కిడ్నీ వ్యాధి ప్రబలకుండా 700 కోట్ల రూపాయలతో ఉద్దానంలో అన్ని గ్రామాల్లో ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి ఏర్పాటు చేసి త్రాగునీటి పథకం తెచ్చి ఉద్దాన ప్రజలకు నడిచే దేవుడైపోయారు రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు.



**వ్యాధిగ్రస్తులకు మెరుగైన వైద్యంకు చర్యలు:** శ్రీకాకుళం జిల్లాలో దాదాపుగా 8, 9 మండలాల్లో దశాబ్దాలుగా కిడ్నీ వ్యాధితో బాధ పడుతున్న వారు కొకొల్లలు. గత ప్రభుత్వ హయాంలో జిల్లాలో ఏ ప్రభుత్వ ఆసుపత్రిలో కిడ్నీ వ్యాధులకు సరైన చికిత్స అందుబాటులో లేదనేది ఎవరూ కాదనలేని నిజం. దీంతో చికిత్స కోసం విశాఖకు వెళ్లడం తప్పనిసరి. 2019లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక డయాలసిస్ కేంద్రాల ఏర్పాటు, పింఛన్ పెంచి ఇవ్వడం, మందులు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడంతో కొంత ఉపశమనం దొరికినప్పటికీ పూర్తిస్థాయిలో వ్యాధి నిర్మూల కోసం చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా 200 పడకల ఆసుపత్రి, కిడ్నీ రీసెర్చ్ సెంటర్ నిర్మాణం పనులు ముమ్మరంగా జరుగుతున్న విషయం తెల్సిందే. మరోవైపు సీఎం జగన్ కిడ్నీ వ్యాధిగ్రస్తుల పింఛను 10వేలకు పెంచారు. త్వరలో పలాసలో కిడ్నీ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి అందుబాటులోకి రానుంది. ప్రభుత్వ చర్యల కారణంగా ఉద్దానం ప్రాంతంలో ఇలా ఎంతో మంది కిడ్నీ బాధితులకు ఊరట లభిస్తుంది. వైద్యరంగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. పలాసలో 200 పడకల సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి,కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేపట్టారు. రూ.60కోట్లతో నిర్మిస్తున్న రీసెర్చ్ సెంటర్, ఆసుపత్రి నిర్మాణ పనులు 85శాతం మేర పూర్తయ్యాయి. ర్యాంప్ బ్లాక్‌తో కలిపి మూడు బ్లాక్‌లుగా నాలుగు అంతస్తుల్లో కిడ్నీ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటవుతుంది. మొదటి అంతస్తులో క్యాజువాలిటీ, రేడియో డయాగ్నోసిస్, హాస్పిటల్‌స్టోర్స్, సెంట్రల్ ల్యాబ్స్ ఉంటాయి. రెండో అంతస్తులో నెఫ్రాలజీ, యురాలజీ, జనరల్ మెడిసిన్, సర్జరీ, మూడో అంతస్తులో ఓటి కాంప్లెక్స్, పోస్ట్ ఆపరేటివ్/ఐసీయు, యురాలజీ వార్డులు, రీసెర్చ్ ల్యాబ్స్ ఉంటాయి. వీటి కారణంగా కిడ్నీ రోగులకు భరోసా లభించనుంది. కిడ్నీ వ్యాధులకు సంబంధించిన అన్ని రకాల చికిత్సలతోపాటు పరిశోధన చేయడానికి వీలుగా పరికరాల సమకూర్పు ఉంటుంది. నాలుగు దశాబ్దాల తరబడి అపరిష్కృతంగా ఉన్న నీటి సమస్యను పరిష్క రించడానికి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సిఎంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు వందల కోట్ల రూపాయలతో సమగ్ర రక్షిత మంచినీటి పథకం మంజూరు చేశారు. ఉద్దానం ప్రాంతంలో అక్కడి భూగర్భ జలాలనే తాగునీటిగా ఉపయోగించడం వల్ల కిడ్నీ వ్యాధులు ప్రబలుతున్నాయనే వాదన ప్రజల్లో ఉంది. వివిధ ప్రాంతాల్లో కొన్ని ప్రాంతాల్లోకొన్ని మంచినీటి పథకాలు ఉన్నా అవి ఎక్కువగా స్థానికంగా బోర్లు వేసి సరఫరా చేసేవే. బాహుదా, మహేంద్రతనయ నదుల నుంచి రక్షిత మంచినీటు సరఫకాకు అవకాశం ఉన్నా వేసవిలో నీరు ఎండిపోతే ప్రజలు బోర్ల నీటిని తాగక తప్పదని గ్రహించిన జగన్ సర్కార్ మొదట్లోనే భారీ ప్రతిపాదనను తీసకుని వచ్చింది. ప్రభుత్వం పట్టుదలగా పనులు చేపట్టి పూర్తి చేస్తున్న ఈ వాటర్ గ్రిడ్ కిడ్నీ రోగలకు వరం అని చెప్పవచ్చు. ఉద్దానం ప్రాంతంలో ఉన్నటువంటి 20వేల మంది అన్ని రకాల కిడ్నీ రోగులకు వాటర్‌గ్రిడ్ వరంగా మారిపోతుంది. గ్రామాల్లో ట్యాంకులు ఏర్పాటు చేసి ఇంటింటికి కుళాయిల ద్వారా నదీ జలాలు అందించనున్నారు. ఇదిజరిగితే భూగర్భంలో ఉన్నటువంటి సిలికాన్ కారణంగా కిడ్నీ వ్యాధులు వస్తున్నాయనే అనుమానాలు సైతం తొలగిపోతాయి. ఈ పథకం ప్రారంభం కావడం ద్వారా సిఎం వైఎస్ జగన్ మరింత మంది ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారనడంలో ఎలాంటి సందేహం లేదు. శ్రీకాకుళం జిల్లాలోని పాతపట్నం, మెళియాపుట్టి మండలాల పరిధిలో 170 నివాసిత ప్రాంతాలకు తాగునీరు అందించే అవకాశం ఉంది.

# మూడు సార్లు ముఖ్యమంత్రిగా ఉండి ఏం చేశావ్!

## - మాజీ సిఎం చంద్రబాబునాయుడుపై డిప్యూటీ సిఎం నారాయణస్వామి ఫైర్

**పాలసముద్రం, జూన్ 17 ప్రభాతవార్త:** రాష్ట్రానికి మూడు సార్లు ముఖ్యమంత్రిగా వుండి ప్రజలకు ఏం చేశావ్! ఎన్టీఆర్ పేరు చెబితే రూ.2 కిలో బియ్యం, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేరు చెబితే ఆరోగ్యశ్రీ, ఫీజు రీఎంబర్స్‌మెంట్, సిఎం వైస్ జగన్ పేరు చెబితే నవరత్నాలు గుర్తుకు వస్తాయి! నీ పేరు చెబితే ఏం గుర్తుకు వస్తాయో చెప్పాలని డిప్యూటీ సిఎం మాజీ సిఎం చంద్రబాబునాయుడును ప్రశ్నించారు. పాలసముద్రం మండలం శ్రీకావేరిరాజపురం సచివాలయ పరిధిలో శనివారం మండల వైకాపా అధ్యక్షుడు తులసీయాదవ్ ఆధ్వర్యంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సిఎం నారాయణస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం నారాయణస్వామి మాట్లాడుతూ ఇటీవల మాజీ సిఎం చంద్రబాబునాయుడు కుప్పంలో మైకు పెట్టుకొని తనకు మరొక్క ఛాన్స్ ఇవ్వాలని ప్రజలను వేడుకొంటున్నారని, మూడు సార్లు సిఎంగా వుండి ప్రజలకు ఉపయోగపడేవిధంగా ఏమి చేశారో చెప్పాలని డిప్యూటీ సిఎం మాజీ సిఎంను ప్రశ్నించారు. ఎన్నికల్లో గెలిచిన అనంతరం మాజీ సిఎం చంద్రబాబునాయుడు తన ఎన్నికల మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేస్తారని, వార్డు సభ్యుడిగా సైతం గెలవని ఆయన కుమారుడు నారా లోకేష్ సిఎం వైఎస్ జగన్ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. 2024 ఎన్నికల్లో సత్తా వుంటే సింగిల్‌గా పోటీ చేసి విజయం సాధించాలని మాజీ సిఎం నారా చంద్రబాబునాయుడుకు డిప్యూటీ సిఎం సవాల్ విసిరారు. శ్రీకావేరిరాజపురం గ్రామంలో ఓ మహిళతో మాట్లాడుతూ డిప్యూటీ సిఎం గ్రామంలో అత్యధికంగా పూరిండ్లు వున్నాయని, మళ్ళీ తాను 3 నెలల అనంతరం వస్తానని అప్పటికి ఇల్లు నిర్మించుకోవాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల నుండి అందని సమస్యలను పరిశీలించి 60 రోజుల్లో పరిష్కరించడానికి చర్యలు తీసుకొంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షుడు తులసీయాదవ్, వైస్ ఎంపిపి శేఖర్‌మందడి, జడ్పీటిసీ అన్బుగలన్, మాజీ అధ్యక్షుడు సుబ్రమణ్యంరెడ్డి, సర్పంచ్ గాలి మహేష్, ఆర్‌బికె ఛైర్మన్ పోలయ్య, వైకాపా సీనియర్ నాయకురాలు ఇందిరమ్మ, నాయకులు శివప్రకాష్‌రాజు, పుత్తూరు కేశవరెడ్డి, సుందర్‌రాజు, తహసిల్దారు బాబు, ఎంపిడిఓ ప్రేమ్‌రాజ్‌కుమార్, ఎస్‌ఐ సురేష్, ఎఎస్‌ఐలు మురుగేష్, చక్రవర్తి, హెల్త్ ఆఫీసర్ జ్ఞానశేఖర్, ఎఓ ఢిల్లీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటీ సిఎం నారాయణస్వామి

# రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి - మరో 9మందికి తీవ్ర గాయాలు

**ఆలమూరు, జూన్ 17,ప్రభాతవార్త :** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి 216ఏ నెంబరు జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు సంఘటన స్థలంలోనే మృతి చెందగా, మరో 9 మందికి తీవ్ర గాయాలైనట్లు రావులపాలెం సిఐ రజిని కుమార్, ఆలమూరు ఎస్సై శివప్రసాద్ తెలిపారు. వారి వివరాల ప్రకారం.. అనకాపల్లి జిల్లా చోడవరం మండలం ముద్దుర్తి నుండి కోనసీమ జిల్లా మందపల్లి టాటా ఏసీ వాహనంలో 9మంది రాజమహేంద్రవరం వైపు నుండి రావులపాలెం వైపు వస్తుండగా అదే మార్గంలో విశాఖపట్నం నుండి పాలకొల్లు నలుగురితో వస్తున్న కారు ఢీకొనడంతో ఈ ప్రమాదంలో టాటా ఏసీ రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో టాటా ఏసీలో ప్రయాణిస్తున్న ముద్దుర్తికి చెందిన ప్రతివాడ కన్నయ్య లింగం (55), బోడి వెంకి నాయుడు(55), గంగిరెడ్ల శ్రీను (38) సంఘటన స్థలంలోనే మృతిచెందగా అదే వ్యాన్‌లో ప్రయాణిస్తున్న మరో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. అలాగే కారు రోడ్డు ప్రక్కన ఉన్న చెట్టును ఢీకొనడంతో అందులో ప్రయాణిస్తున్న ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లుకు చెందిన వేగేస్ని సుబ్రహ్మణ్యం రాజు సంఘటన స్థలంలో మృతిచెందగా మరో ముగ్గురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులందర్ని 108 అంబులెన్స్‌లపై రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి కొత్తపేట డిఎస్పి కె.వెంకటరమణ, రావులపాలెం సిఐ రజిని కుమార్, ఎస్సై శివప్రసాద్ సంఘటన స్థలానికి హుటాహుటీన చేరుకుని దర్యాప్తు చేపట్టారు. అలాగే జాతీయ రహదారుల సూపర్‌వైజర్ రమేష్, టోల్ మేనేజర్ నెహేమియా, హైవే అధికారి రమేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మండపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.



### తెనాలి సీతారామ గానసభ అధ్యక్షుడు

## పిరాట్ల నారాయణమూర్తి కన్నుమూత

**తెనాలి,జూన్ 17, ప్రభాతవార్త :** శాస్త్రీయ సంగీత పోటీల నిర్వహణలో తెనాలి ఖ్యాతిని ఇనుమడింపజేసిన శ్రీసీతారామ గానసభ అధ్యక్షుడు పిరాట్ల నారాయణమూర్తి (75) శనివారం ఉదయం స్థానిక ముత్తెంశెట్టి పాలెంలోని తమ స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. శ్రీసీతా రామ గానసభ అధ్య క్షులుగా సేవలందిస్తున్న పిరాట్ల నారా యణమూర్తి స్థానిక వివిఎస్ఆర్ అండ్ ఎన్‌విఆర్ కళాశాల అధ్యాపకులుగా వృత్తిపరంగా జీవితాన్నికొనసాగిస్తూ సమాజహితం కోసం అనేక సేవా కార్యక్రమాలను తమదైన శైలిలో చేపట్టారు. శాస్త్రీయ సంగీత వికాసానికి సీతారామగాన సభకు ఉన్న అనుబంధం తెనాలికే



పరిమితం కాలేదు. విశ్వమంతా శాస్త్రీయ సంగీత పోటీలకు తెనాలికి ఉన్న అనుబంధాన్ని వివరించిన ఘనత సీతారామ గాన సభకే దక్కుతుంది. ఆ విధంగా ఆ సంస్థకు అధ్యక్షునిగా పిరాట్ల నారాయణమూర్తి, శాస్త్రీయ సంగీత వికాసానికి మెరుగైన సేవలు అందించారు. అదే విధంగా ఆధ్యాత్మిక చింతనలో భాగంగా తెనాలి బోసురోడ్డులోని సీతారామ మందిర అభివృద్ధిలో తనదైన పాత్ర పోషించారు. వైదిక్ బ్రాహ్మణ సేవా సమాఖ్య ద్వారా ఎన్నో ఆధ్యాత్మిక సేవలను కొనసాగించారు. బ్రాహ్మణ సంఘీయుల అభ్యున్నతి కోసం వేద పాఠశాల నిర్మాణానికి, అపరకర్మశాల నిర్మాణానికి దాతృత్వంతో సేవలందించిన ఘనమైన చరిత్ర పిరాట్ల నారాయణమూర్తిది. ఆయన మరణం పట్ల పలువురు ఆధ్యాత్మిక వేత్తలు, బ్రాహ్మణ సంఘీయులు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## చంద్రబాబు వ్యూహాల్ని నమ్ముకుంటే పవన్ అసెంబ్లీకి వెళ్లలేడు

### మాజీ మంత్రి పేర్ని నాని

**విజయవాడ,జూన్17, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన చంద్రబాబు నాయుడు చొక్కాని పవన్ కల్యాణ్ ఎందుకు పట్టుకోలేదని ఏపీ మాజీ మంత్రి, వైకాంగ్రెస్ పార్టీ కీ స్పోక్స్ మ్యాన్ పేర్ని నాని ప్రశ్నించారు. రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ పేరుతో పాచిపోయిన లడ్డూ మోడీ ఇచ్చారని మోడీని తిట్టిపోసిన పవన్ ఆయనను నిలదీసారా అన్నారు. చంద్రబాబు వ్యూహాల్ని పవన్ నమ్ముకుంటే అసెంబ్లీకి వెళ్ళలేరన్నారు. ప్రజలను నమ్ముకుంటే అసెంబ్లీలో అడుగుపెడతారన్నారు. నువ్వు జనవాణితో తీసుకుంటున్న అర్జీలను పరిష్కారానికి ఎవరికి పంపిస్తున్నావు, ఎవ్వరి పరిష్కరిస్తున్నా రనే స్పృహ ఉందా అన్నారు. నోరుంది, చంద్రబాబు రాసిన స్రి ప్ట్ ఉందని జగన్ తిట్టిపోస్తే నీకు వచ్చేదేమిటన్నారు. నువ్వు అడిగినన్ని సమస్యలు ప్రభుత్వం పరిష్కరిస్తుంది. అది నీకు తెలుసు, ఇంకా ఎందుకు జగన్‌కు పడిఏడుస్తావా? ఆలోచించుకోమని పేర్ని నాని పవన్ గట్టి కౌంటర్ ఇచ్చారు.గత ఎన్నికల సందర్భంలో చంద్రబాబు ఎత్తుగడలో భాగంగా ఓట్లు చీల్చడానికి వేసిన నాటకంలో భాగంగా టీడీపీ సోషల్ మీడియా ఆయనను, ఆయన అనుచర వర్గీయుల మీదు చెప్పడాని వీలులేని పదాలతో పోస్టిం



గ్‌లు పెడితే పవన్ నిద్రపోయాడా?లేక చంద్రబాబుకు భయపడ్డాడా? అన్నారు. పేర్నినాని శనివారం మీడియా సమావేశంలోను, ఇతర కార్యక్రమాల్లో వారాహి యాత్రలో పవన్ మాట్లాడిన మాటలపై విరుచుకుని పడ్డా అంశాలపై స్పందిం చారన్నారు. ఇతర అన్నవరం చెప్పులు పొగొట్టుకున్నానని చెప్పాడన్నారు. తాను అందుకు బూట్లు వేసుకుని వచ్చానని బడాయిలు చెప్పాడన్నారు.పవన్ లింగమనేని రమేష్ ఇచ్చిన స్ధలంలో ఆఫీసు కుట్టుకున్నాడన్నారు. దాని ఎదురుగా వెంకటేశ్వరస్వామి ఆలయాని వెళ్ళానన్నారు. కితం ఏడాది అక్టోబరు 18న ఇది జరిగిందన్నారు.తన చెప్పు కుడా పోయిందని గుర్తు చేసుకున్నారన్నారు. ఆ గుడి దగ్గరలోనే పవన్ లింగమనేని అమ్మిన స్ధలంలో పార్టీ ఆఫీస్ ఉంది కదా అని, ఆ చెప్పు పవన్ తీసామని అవమానించడంలేదు కదా ? అని పరోక్షంగా సైటెర్లు వేసారు. తనకు చెందిన ఒక్క చెప్పును పవన్ ఎం చేసుకుంటాడు అంటూ చురలంటించారు. అవును పవన్ టీడీపీ, బీజెపి, జనసేన కలిసి ఉన్నప్పుడు కలిసి ఉన్నప్పుడు జీఎస్టీ లేదా ? అప్పుడు సినిమా టకెట్లుపై ట్యాక్స్ లేదా ? అని నిలదీసరు. వైసీపీ ప్రభుత్వంపై పవన్ చెప్పిన ప్రతీ ఒక్క మాట అబద్ధమేనని దుయ్యబట్టారు. పవన్ అమ్మవారి పేరుతో తన లారీకి వారాహి అని పేరు పెట్టి చివరికి నారాహి అని మార్చడన్నారు.

## 22న అమరవీరుల సంస్మరణ ర్యాలీ

### సిఎం కెసిఆర్ ఆదేశాలతో హైదరాబాద్‌లో

### నిర్వహణ : మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** తెలంగాణ అమరవీరుల సంస్మరణ దినో త్సవం సందర్భంగా ఈ నెల 22న హైదరాబాద్‌లో ఘనంగా ర్యాలీని నిర్వ హించనున్నట్టు క్రీడలు, సాంస్కృతిక శాఖ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. 5వేల మందికిపైగా జానపద, గిరిజన, దక్కనీ కళాకారులు, శాస్త్రీయ కళాకారులు ఈ ర్యాలీలో పాల్గొనాలని మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. 125 అడు గుల ఎత్తయిన భారతరత్న బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి అమరజ్యోతి వేదిక వరకు అమరవీరుల సంస్కరణ ర్యాలీని నిర్వహించనున్నట్టు మంత్రి శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు మరుగునపడిన తెలంగాణ ప్రాచీనకళలకు పూర్వవైభవాన్ని తెచ్చామన్నారు. ఈ కళలను, కళాకారులను గుర్తించి వారికి అమరవీరుల సంస్మరణ ర్యాలీలో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ర్యాలీలో తెలం గాణకు చెందిన డప్పుల కళాకారులు, ఒగ్గుడోలు, బోనాలు, కోలాటం, గుస్సాడి, కొమ్ముకోయ, లంబాడీ, రాజన్న డోలు, చిందు యక్షగానం, బోనాలు, పోతురాజుల విన్యాసాలు, బతుకమ్మలు, షేరి బాజా, మర్ఫాలతో పాటు పేరిణి, కూచిపూడి, భరతనాట్యం, కథక్‌వంటి శాస్త్రీయ నృత్యకళాకారులు శకటాలపై తమ కళా ప్రదర్శ నలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

## బిసిల అభ్యున్నతికి తోడ్పాటు అందించండి

### కమిషన్ ఛైర్మన్‌కు

### బిసి డిక్లరేషన్ ప్రోగ్రాం కమిటీ వినతి

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బిసిల అభ్యున్నతికి అన్ని విధాలా తోడ్పాటు అందించాలని బిసి డిక్లరేషన్ ప్రోగ్రాం కమిటీ కన్వీనర్ దేవల్ల సమ్మయ్య బిసి కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌ను విన్నవించారు. శనివారం బిసి కమిషన్ కార్యాలయంలో ఇటీవల ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్య భవన్‌లో నిర్వహించిన బిసి డిక్లరేషన్ కార్యక్రమంలో రూపొందించిన బిసి డిక్లరేషన్ 2023 తీర్మాణాలను కమిషన్ ఛైర్మన్‌కు అలాగే సభ్యులు కిశోర్‌గౌడ్‌కు అందజేశారు. ఈసందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75ఏళ్లు పూర్తయినా బిసిల పరిస్థితిలో ఎలాంటి మార్పు చోటు చేసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి మధ్యతరగతిలో కొనసాగుతూ ఎలాంటి ముందడుగు లేకుండా జీవితాలను వెల్లదీస్తున్నారన్నారు. ప్రభుత్వ సంస్థలల్లో సైతం పనిచేసే బిసి ఉద్యోగుల పట్ల తీవ్ర వివక్ష కొనసాగుతుందని విద్యుత్ సంస్థలల్లో సుమారు తొమ్మిదేళ్లుగా డైరెక్టర్‌గా ఉన్నత వర్గాలకు చెందిన వారు కొనసాగుతూ బిసి ఇంజనీర్లు, ఉద్యోగులతో మాట్లాడేందుకు సైతం ఇష్టపడటం లేదని అన్నారు. విద్యుత్ సంస్థలే కాకుండా ప్రభుత్వ రంగంలో కొనసాగుతున్న అన్ని శాఖలల్లో బిసిలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటికి కుల వృత్తులు నమ్ముకుని జీవిస్తున్న వారి పరిస్థితి మరింత ఆగమ్య గోచరంగా ఉందన్నారు. ఎంతోమంది బిసికులాలవారు వ్యవసాయ కూలీలుగా కొనసాగుతూ కడు పేదరికం అనుభిస్తున్నారని వారికి వ్యవసాయ భూమి అందించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో బిసి కమిషన్ ప్రొఫెసర్ మురళీ మనోహర్, సతీష్ కొట్టె, చక్రపాణి, శ్రీనివాస్, జ్యోతిరాణి, రాజేశ్వరి, శ్వేత తదితరులుపాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను వింటూ ముందుకుసాగిన భట్టి పాదయాత్ర



**ప్రభాతవార్త, నల్లగొండ :** సిఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర శనివారం నియోజకవర్గంలోని జి. చెన్నారం, కొత్తపల్లి, కొతాల్‌గూడ, నల్లగొండ క్లాక్ టవర్ మీదుగా పానగల్ వరకు కొనసాగింది. భట్టి పాదయాత్రకు దారి పొడవునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. దారి పొడవునా ప్రజలకు అభివాదం చేస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ భట్టి పాదయాత్రను ముందుకు కొనసాగించారు. ఆయా గ్రామాల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే కార్మికులు, వృద్ధులు, దివ్యాంగులు, ధరణి, భూబాధితులు, రైతులు భట్టి విక్రమార్కను కలిసి వారి సమస్యలను ఏకరువు పెట్టారు. కొత్తపల్లి గ్రామంలో డిగ్రీ చదివి ఉద్యోగం లేక ఉపాధి కోసం టైర్లు పంచర్లు వేసుకుంటున్న అశోక్ తన కన్నీటి గాధను ఆయనకు చెప్పుకున్నారు. వచ్చే ఇందిరమ్మ రాజ్యంలో తప్పకుండా రెండు గదుల ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చి అక్కడి నుండి కదిలారు.

### బిఆర్ఎస్, బిజెపి అసలు స్వరూపం బయటపడింది

ఈ సమాజానికి అత్యంత ప్రమాదకారిగా మారిన ప్రధాని మోదీ నాయకత్వంలో ఉన్న బిజెపి ఈ సమాజానికి చీడ అని నిన్నటి వరకు ప్రతి సందర్భంలో మాట్లాడిన సీఎం కెసిఆర్ గవర్నర్‌తో కలిసి వెళ్లి వారి అసలు స్వరూపాన్ని బయటపెట్టారని సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇద్దరు కలిసి ఆడుతున్న నాటకంలో రాష్ట్రంలో ఇతర పార్టీల ఉనికి లేకుండా చేయాలన్న వారి కుట్రపూరిత అవలక్షణాలను కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే బయటపెట్టిందన్నారు. నిన్నటితో అది మరోసారి నిజమని తేలిపోయిందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఆడుతున్న రాజకీయ క్రీడ గురించి తెలంగాణ సమాజానికి అర్థమైందని తెలియజేశారు.

## హరగోపాల్‌పై 'ఉపా' కేసు ఎత్తివేయడాన్ని స్వాగతించిన వామపక్షాలు

### సిఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రొఫెసర్ హరగోపాల్‌పై పెట్టిన ఉపా కేసును ఎత్తివేస్తూ ఆదేశించడాన్ని వామపక్షాలు స్వాగతిస్తున్నాయి. ప్రజా సమస్యలపై పోరాడే వాళ్ళ గొంతులు నొక్కడానికి ప్రభుత్వాలు ఉపా చట్టాన్ని ప్రయోగిస్తున్నాయని.. ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే ఈ చట్టాన్ని ఎత్తివేయాలని సీపీఐఎంతోపాటు వామపక్షాలు, ప్రజాతంత్రవాదులు ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నారని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో పౌరహక్కుల నేత ప్రొఫెసర్ హరగోపాల్‌పై పెట్టిన ఉపా కేసును ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వం డీజీపీని ఆదేశించడాన్ని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ స్వాగతిస్తుందని తమ్మినేని తెలిపారు. ఇతరులపై పెట్టిన కేసులను కూడా ఎత్తివేయాలని సీపీఎం కోరుతుందన్నారు. భవిష్యత్‌లోనూ తెలంగాణ రాష్ట్రంలో ఈ చట్టాన్ని అమలు చేయరాదని కోరుతున్నట్టు ప్రకటనలో తమ్మినేని పేర్కొన్నారు. ప్రొఫెసర్ హరగోపాల్ పద్మజాషాతో సహా 152 మందిపై పెట్టిన ఉపా కేసును ఎత్తి వేస్తున్నట్టు తీసుకున్న నిర్ణయం సంతోషదాయకమని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సీఎం కేసీఆర్ సరైన సమ యంలో సరైన నిర్ణయం తీసుకున్నందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ ఉపా చట్టాన్ని దేశవ్యాప్తంగా ఎత్తివేయడానికి ప్రజాతంత్ర వాదులు, ప్రజాస్వామ్యాన్ని కోరేవారు, ప్రజాస్వామ్య పాలకులు ఈ ఉపా చట్టాన్ని ఎత్తివేయడానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## జగన్ ప్రభుత్వంలో యానాదులకు మొండి చేయి

### యువగళం పాదయాత్రలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్



**నెల్లూరు (కలువాయి)జూన్ 17 ప్రభాతవార్త** ప్రస్తుత ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి యానాదులకు ఎటువంటి అభివృద్ధి లేకుండా మొండి చెయ్యి చూపించారని యానాది సామాజిక వర్గం ప్రతినిధులు యువగళం పాదయాత్రలో క్యాంపు సైట్ వద్ద ఏర్పాటు చేసిన యానాదుల ముఖాముఃసమావేశంలో నారా లోకేష్ ముందు విన్నవించుకున్నారు మండలంలోని కుల్లూరు క్యాంపు సైట్ వద్ద యువగళం పాదయాత్రలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ యానాదులతో ముఖాముః ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో వారు ఆయనతోమాట్లాడుతు జగన్ ప్రభుత్వం వచ్చిన నాలుగు సంవత్సరాలలో యానాదులకు గుర్తింపు లేకపోయిందని అన్నారు. జగన్ పాలనలో ఎస్‌సి కార్పోరేషన్ ద్వారా ఒక్కరూపాయి రుణం కూడా ఇవ్వలేదని కమ్యునిటీ భవనాలు,శ్మశానాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. యానాదుల గ్రామాలలో కనీసం రోడ్లు త్రాగునీరు సౌకర్యం లేదని కరెంటు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని కార్యక్రమంలో ఆయన దృష్టికి తీసుకొని వచ్చారు.45 సంవత్సరాలకే పెన్షన్ ఇస్తామని జగన్ ఎస్‌టి మహిళలను మోసం చేశాడని అదే విధంగా యానాది యువతకు ఉద్యోగాలు రావడం లేదని అన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత గత ప్రభుత్వాలు ఇచ్చిన భూములను కూడా స్వాధీనం చేసుకున్నారని అన్నారు. గెలిస్తే బోర్లు వేసి సాగుకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి మోసం చేశారని అన్నారు. అనంతరం లోకేష్ మాట్లాడుతు పంచాయితీ రాజ్‌శాఖ మంత్రిగా ఉన్న సమయంలో తెలుగుదేశం ప్రభుత్వంలో తాండాలు అబివృది చేశానని తాండాలలో మౌళిక వసతులు,రోడ్లు,త్రాగునీరు సౌకర్యం కల్పించామని అన్నారు.ఎస్‌సి సబ్‌ప్లాన్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు టిడిపి ప్రభుత్వ హయంలో అమలు చేయడం జరిగిందని అన్నారు.కష్ట జీవులైన యానాదులకు వ్యవసాయ భూములను కేటాయించామని పక్కా ఇళ్ళు నేర్మించామని ఆయన తెలిపారు.జగన్ ప్రభుత్వం ఎస్‌సి సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పట్టించిందని ఆయన విమర్శించారు.యానాదులు కూడా జగన్ బాధితులేనని ఒక్క చాన్స్ అన్న జగన్ అందర్ని ముంచేశాడని లోకేష్ విమర్శించారు. 18 సంవత్సరాల నిండి మహిళలకు ప్రతి నెల 15 వందల రూపాయాలు ఇస్తామని 5 సంవత్సరాలలో 90 వేలు,ప్రతి ఏడాది మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా,ఆర్టీసి బస్సు ప్రయాణం ఎంత మంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం ,ఇద్దరు పిల్లలుంటే 30 వేలు ఇస్తామని యానాదులకు ఆయన హామి ఇచ్చారు. యానాది యువతకు ఉద్యోగాలు,ఉపాధీ కల్పించే బాద్యత తెలుగుదేశం తీసుకుంటుందని చెప్పారు.టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత 20 లక్షలు ఉద్యోగాలు ఇస్తామని లోకేష్ తెలిపారు. ఈకార్యక్రమంలో వెంకటిగిరి మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణా, వెంకటగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు బొలిగల మస్తాన్‌యాదవ్, జడ్‌పి మాజీ ఛైర్మన్ చెంచలబాబుయాదవ్,తెలుగుదేశం ప్రధానకార్యదర్శి గంగోడు నాగేశ్వరరావు, మండలాద్యక్షులు గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు, నాయకులు గడ్డం కిషోర్‌రెడ్డి, చల్లా విజయ్‌బాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 100 రోజుల్లో 1.61 కోట్ల మందికి కంటిపరీక్షలు



### 22.51 లక్షల మందికి రీడింగ్ గ్లాసెస్ పంపిణీ

### సచివాలయంలో ఘనంగా వేడుకల నిర్వహణ

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** తెలంగాణ 100 రోజుల కంటి వెలుగు సంబురాలు సచివాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మంత్రులు హరీశ్‌రావు, జగదీష్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వేముల ప్రశాంత్‌రెడ్డి, గంగుల కమలాకర్, టీఎస్ఎంఎస్ఐడీసీ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌తోపాటు వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు రిజ్వీ, శ్వేతామహంతి, శ్రీనివాస రావు, డాక్టర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 రోజులపాటు కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైద్యులు, సిబ్బంది ప్రతిఒక్కరికి మంత్రి హరీశ్‌రావు ధన్యవాదాలు తెలి పారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటి వరకు రాష్ట్రంలో 1,61 కోట్ల మందికి కంటి పరీక్షలు పూర్తి చేశామన్నారు. ఇందులో దృష్టి లోపం ఉన్న వారు 40.59 లక్షల మంది ఉన్నారని తెలిపారు. పరీక్షలు నిర్వహించిన వారిలో 25.1 శాతం మందికి గ్లాసెస్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇందులో 22.51 లక్షల మందికి ఉచితంగా కళ్లద్దాలు, మెడిసిన్ అందించామన్నారు. 18.08 లక్షల మందికి ప్రిస్కప్షన్ గ్లాసెస్ కూడా ఉచితంగా పంపిణీ చేశామన్నారు. మొత్తంగా ఇప్పటి వరకు 24 జిల్లాల్లో కంటి వెలుగు కార్యక్రమం పూర్తయిందని మంత్రి తెలిపారు. మిగిలిన 9 జిల్లాల్లో కూడా ఇదే స్ఫూర్తితో కొనసాగిస్తూ కంటి వెలుగు పరీక్షలను పూర్తి చేయాలని మంత్రి హరీష్ రావు అధికారులను ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క వ్యక్తి కూడా కంటి సమస్యతో బాధ పడకూడదని కంటి వెలుగు పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. మారిన జీవన విధానం మూలంగా వివిధ రకాల పనిఒత్తిడుల మూలంగా కంటి సమస్యలపై ప్రజలు దృష్టిపెట్టడం లేదని,, అవగాహనా లోపంతో ఎక్కువ మంది దృష్టి లోపానికి గురవుతున్నందున సీఎం కేసీఆర్ మార్గదర్శనంలో కంటి వెలుగు రెండోవిడత కార్యక్రమంగా రాష్ట్రవ్యాప్తంగా జనవరి 18 నుంచి ప్రారంభించినట్టు తెలిపారు.

### తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలపై

## కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సిఎస్ టెలీకాన్ఫరెన్స్

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించనున్న తాగునీటి పండగ, హరిత దినోత్సవం, విద్యాదినోత్సవం, ఆధ్యాత్మిక దినోత్సవాలకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సమీక్షించారు. శనివారం జిల్లా కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 25 నియోజకవర్గాల్లో జలమండలి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జలమండలి ఎండి దానకిషోర్ తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో జరిగే కార్యక్రమాలను ఒక నోడల్ అధికారి పర్యవేక్షిస్తారని తెలిపారు. ఈ ఉత్సవాలలో భాగంగా స్థానికులతో పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మిషన్ భగీరథకు సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఉత్సవాలలో వాటర్ బోర్డు కార్మికులు, ఆయా స్వచ్ఛంద సంస్థలకు సన్మానం కూడా జరుగుతుందని తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాలలో సాధించిన విజయాలను వివరిస్తూ కరపత్రాలు కూడా పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్‌ల వద్ద సిస్టమ్ పనితీరు గురించి ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈఎన్‌సి కృపాకర్‌రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలోనప్రతి గ్రామంలో దాదాపు 100 మందిని ఫిల్టర్ బెడ్‌ల వద్దకు తీసుకుని వెళ్లి ఫిల్టర్ బెడ్ ప్రక్రియను వెల్లడిస్తామన్నారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్లతో సంప్రదింపులు జరిపి అన్ని గ్రామపంచాయితీల్లోని ఓహెచ్ఎస్ఆర్‌ల దగ్గర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో స్థానిక ప్రజాప్రతినిధులు సైతం పాల్గొంటారన్నారు. సోమవారం జరిగే హరిత దినోత్సవం కార్యక్రమం వివరాలను పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్ జిల్లా కలెక్టర్లకు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా పట్టణాలు, గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమం విరివిగా చేపట్టాలన్నారు. అందులో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ఇతర ప్రైవేటు సంస్థల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ కేంద్రాలలో జరిగే హరితహారంలో ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రదర్శించాలన్నారు. మండల స్థాయి కార్యక్రమాలకు ప్రచార సామాగ్రిని కూడా తరలించాలసి సిఎస్ అధికారులకు సూచించారు. హరిత దినోత్సవంలో అన్ని అర్బన్ పార్కులకు ఉచిత ప్రవేశం ఉంటుందని, వాటిని సందర్శించేలా ప్రజలను ప్రోత్సాహించాలన్నారు. మొక్కల పెంపకం ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించి, ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగే విధంగా చూడాలన్నారు. విద్యాదినోత్సవం సందర్భంగా విద్యాశాఖ కార్యదర్శి కరుణ మాట్లాడుతూ అన్ని గ్రామల్లో ప్రభుత్వ పాఠశాలలో చేర్పుల ప్రాధాన్యతను తెలియజేస్తూ ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. ఆ రోజున పాఠశాలలోన జాతీయ జెండాను ఎగురవేసి, తొమ్మిది సంవత్సరాల విద్యారంగంలో పాఠశాల ప్రగతి, విద్యారంగంలో సాధించిన విజయాలు, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నామని పేర్కొన్నారు. పాఠశాలల్లో యూనిఫాం, ట్యాబ్‌లు, డిజిటల్ క్లాస్ రూంల ప్రారంభోత్సవం, అనుబంధ పోషకాహారం కార్యక్రమాలు ఉంటాయన్నారు. రాష్ట్రంలో డిగ్రీ, జూనియర్ కళాశాలలో సాంస్కృతిక కార్యక్రవలు, బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బందికి సన్మానం ఉంటుందన్నారు. ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని పలు దేవాలయాల్లో దీపాలంకరణ, రాష్ట్ర ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అధివృద్ధికి ప్రత్యేక పూజలు, చండీహోమాలు, వేదపారాయణం, ఉచిత ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కమిషనర్ అనిల్‌కుమార్ తెలిపారు. చర్చీలు, మసీదులలో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం పట్ల జిల్లా కలెక్టర్‌లను, అధికారులను, సిబ్బందిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అభినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న వివిధ కార్యక్రమాలను అన్ని వర్గాల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయన్నారు.

## బిసిలకు లక్ష సాయం నిరంతర ప్రక్రియ

- ప్రతి నెలా 15న పథకం గ్రౌండింగ్
- మంత్రి గంగుల అధ్యక్షతన

### సమావేశమైన కేబినెట్ సబ్‌కమిటీ

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వెనుకబడినవర్గాల కుల వృత్తుల్లోని చేతివృత్తుల వారి జీవన ప్రమాణాలు పెంచడానికి కేసీఆర్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న బీసీలకు రూ. లక్ష పథకంపై శనివారం హైదరా బాద్‌లోని సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అధ్యక్షతన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమయింది. సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు, మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, జగదీశ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు. పథకం తొలిదశ అమలును బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం కేబినెట్ సబ్ కమిటీకి వివరించారు. అమలు తీరుపట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కేబినెట్ సబ్‌కమిటీలోని మంత్రులు అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం సీఎం కేసీఆర్ నిరంతరం తపిస్తారని, కుల వృత్తుల్లోని చేతివృత్తుల వారికి చేయూతనిచ్చేందుకు ఆర్థికంగా భరోసా కల్పించేందుకు ప్రత్యేకంగా రూ. లక్ష సాయాన్ని ప్రకటించారని మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. శనివారం వరకు 2,70,000 దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదైనట్టు మంత్రి తెలిపారు. ముందుగా అర్హత కలిగిన వారిలో అత్యంత పేదవారికి అందజేస్తూ ప్రతినెలా 5వ తేదీలోపు కలెక్టర్లు లబ్ధిదారుల జాబితాను ప్రభుత్వానికి పంపించాలని.. ఇన్‌ఛార్జి మంత్రులు ధ్రువీకరించిన జాబితాలోని లబ్ధిదారులకు ప్రతినెలా 15వ తేదీన స్థానిక ఎమ్మె ల్యేల చేతుల మీదుగా అందజేస్తామన్నారు. దరఖాస్తులను అధికారిక వెబ్‌సైట్‌లో మాత్రమే అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఏ అధికారికి గానీ, ఏ ఆఫీసులో గానీ దరఖాస్తులను ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. ఎంపికైన లబ్ధిదారులు నెలరోజుల్లోపే తమకు వచ్చిన, కావల్సిన పనిముట్లను సామాగ్రిని కొనుక్కోవాలని సూచించారు.

## నకిలీ కేబుల్‌వైర్ అమ్ముతున్న వ్యాపారి అరెస్టు

**హైదరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** కేబుల్ వైర్ సరఫరాలో పేరున్న ఫినోలెక్స్ కేబుల్ వైర్స్ సంస్థ పేరిట నకిలీ వైర్‌ను అమ్ముతున్న ఓ వ్యాపారిని టాస్క్‌ఫోర్స్ పోలీ సులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అతని వద్ద నుంచి లక్షా 75 వేల రూపాయల నకిలీ వైర్ బండిళ్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శనివారం మీడియాకు వెల్లడించారు. కాచిగూడ కు చెందిన ముకుల్ దుగర్ (24) చిరు వ్యాపారి.




కోఠిలోని జైన్ మార్కెట్‌లో ఇతను శ్రీ బాలాజి ఎంటర్ ప్రైజెస్ పేరిట ఓ దుకాణం వుంది. ఇందులో కరెంటు వైర్‌లను అమ్ముతుంటాడు. అయితే కొంతకాలంగా ఇతను ఫినోలెక్స్ కేబుల్ వైర్స్ సంస్థ పేరిట నకిలీ వైర్ ను అమ్ముతున్నాడు. ఢిల్లీకి చెందిన అనిల్ అనే వ్యక్తి ఇతనికి ఈ నకిలీ వైర్‌ను అమ్ముతున్నాడు. కాగా ఫినోలెక్స్ కంపెనీ తమ ఉత్పత్తులకు నకిలీ సరుకును విక్రయించే వారిపై నిఘా వుంచగా ముకుల్ దుగర్ నడుపుతున్న దుకాణం సంగతి వెలుగు చూసింది.

# టీమ్ బంగ్లాదేశ్ ప్రపంచ రికార్డు



## 546 పరుగులతో అఫ్ఘానిస్థాన్ ఓటమి

**ఢాకా:** టెస్టుక్రికెట్‌లో బంగ్లాదేశ్‌ప్రపంచ రికార్డుసృష్టించింది. ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన ఏకైక టెస్టులో ఏకంగా 546 పరుగుల తేడాతో విజయం సాధించింది. 21వ శతాబ్దంలో టెస్టుక్రికెట్ చరిత్రలో అత్యధిక పరుగుల తేడాతోగెలిచిన జట్టుగాప్రపంచ రికార్డు సృష్టించింది. ఓవరాల్‌గా చూసుకుంటే ఆస్ట్రేలియాపై ఇంగ్లండ్ 675 పరుగుల తేడాతో 1928లో విజయంసాధించి అగ్రస్థానంలో ఉండ గా ఇంగ్లండ్‌పై ఆసీస్ 562 పరుగుల తేడాతో 1934లో గెలిచి రెండోస్థానంలో నిలిచింది. ఇక బంగ్లాదేశ్ ఆఫ్ఘన్ మ్యాచ్‌పరంగాచూస్తే తొలి ఇన్నింగ్స్‌లో ఆరుపరుగులకే మొదటి వికెట్ నష్టపోయిన బంగ్లాదేశ్, నజ్ముల్‌హుస్సేన్ షాంటో 146పరుగులుచేసాడు. ఆతడికి తోడుగా మహ్మదుల్లా హసన్ 76, ముష్ఫీకర్ రహీమ్ 47, హసన్‌మిరాజ్ 48 పరుగులతో రాణించడంతో జట్టు 382 పరుగులుచేసింది. బంగ్లా బౌలర్ల ధాటికి ఆఫ్ఘనిస్తాన్ 146 పరుగులకే కుప్పకూలింది. అఫ్సర్ జాజయ్ 36 టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో 236 పరుగుల ఆధిక్యం సంపాదించిన బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్‌లోను భారీస్కోరుచేసింది. నజ్మూల్ హుస్సేన్ వాంటో 124 మరోసారి శతకంతో విరుచుకుపడ్డాడు. మోమినుల్ హక్ 121పరుగులతో సెంచరీ చేయడంతో 425/4 వద్ద బంగ్లాదేశ్ రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్‌చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో 146 పరుగులకే కుప్పకూలిన ఆఫ్ఘనిస్తాన్ రెండో ఇన్నింగ్స్‌లో అంతకంటే తక్కువ స్కోరుకే చేతులెత్తేసింది. తస్కిన్ అహ్మద్ 4/37, షారిపుల్ ఇస్లాం 3/28 చెలరేగడంతో ఆఫ్ఘన్ జట్టు 115పరుగులకే కుప్పకూలింది. దీనితో బంగ్లాదేశ్ రికార్డు స్థాయి విజయం సొంతంచేసుకోగలిగింది.



## యాషెస్ సిరీస్‌లో తొలిరోజే

# ఇంగ్లండ్ ఇన్నింగ్స్ డిక్లేర్!

**లండన్:** ఇంగ్లండ్‌క్రికెట్ టీమ్ టెస్టుల్లో బజ్‌బాల్ అంటూ తెగ హడావిడిచేస్తోంది. ఈ వైఖరితో ఆజట్టు చాలా మ ్యాచ్‌ల్లో గెలిచి భారీ విజయం సాధించింది. తాజాగా ఆజట్టు యాషెస్‌సిరీస్ తొలిటెస్టులోనూ బజ్‌బాల్ ఫార్ములానే ఉపయోగించి తొలి ఇన్నింగ్స్‌ను తొలిరోజే డిక్లేర్‌చేసి సాహసనిర్ణయం ప్రకటించింది. ఈ ఇనర్ణయం ఇంగ్లండ్‌కు మరో విజయం సాధించి పెడుతుందో లేక ఆజట్టు కొంపముంచుతుందో తేలాలంటే మరికొద్ది గంటలు వేచిచూడాల్సిందే. లంచ్ విరామం సమయానికి 78/3తో ఉన్న ఇంగ్లండ్ వైపై ఆట మొగ్గుఉతన్నా మరికొంది గంటలు గడచేవరకూ ఏమి చెప్పలేనిపరిస్థితి ఏర్పడింది. లంచ్ తర్వాత ఆసీస్ గేర్‌మార్చి వేగంగాపరుగులుసాధిస్తుండటంతో మ్యాచ్‌ఫలితం ఎలా ఉండబోతున్నదోనని అభిమానులు ఆతృతగా వెయిట్‌చేస్తున్నారు. 45 ఓవర్లుముగిసేసమయానికి ఆసీస్ మూడు వికెట్లు కోల్పోయి 148 పరుగులవద్ద ఇన్నింగ్స్‌ను కొనసాగిస్తుంది. ఉస్మాన్‌ఖ్వాజా 66, ట్రావిస్ హెడ్ 50 పరుగులతోక్రీజ్‌లో ఉన్నారు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ స్కోర్‌కు ఆసీస్ ఇంకా 245 పరుగులు వెనకంజలో ఉంది. ఈమ్యాచ్‌లో టాస్ గెలిచి తొలతుత బ్యాటింగ్‌చేసిన ఇంగ్లండ్ జోరూట్ 118 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. జాక్‌క్రాలే 61, బెయిర్‌స్టో 78 పరుగులతోరాణించారు. 393/8 పరుగులవద్ద తొలి ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది. ఆసీస్ బౌలర్లలో నాథన్ లయోన్ నాలుగుహాజిల్ వుడ్ రెండు, బోలండ్, గ్రీన్ తలో వికెట్‌తీసారు. అనంతరం తొలిరోజే తొలి ఇన్నింగ్స్‌ప్రారంభించిన ఆసీస్ ఆటముగిసేసమయానికి వికెట్‌నష్టపోకుండా 14పరుగులుచేసింది.

## ఫైనల్స్‌కు దూసుకువెళ్లిన

# సాత్విక్‌చిరాగ్ జోడీ



**జకార్తా:** ఇండోనేసియా ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 1000 బ్యాడ్మింటన్ టోర్నీలో సాత్విక్‌చిరాగ్ జోడీ సంచలన ఆటతో ఫైనల్‌కు దూసుకువెళ్లింది. పురుషుల డబుల్స్‌లో హోరాహోరీగా సాగిన సెమీస్‌లో ఎంహెచ్ కాంగ్ ఎస్‌జే సియో(దక్షిణకొరియా) జోడీపై 17-21, 21-19, 21-18 తేడాతో గెలిచి టైటిల్ పోరుకు అర్హత సాధించారు. ఈక్రమంలో సూపర్ 1000 టోర్నమెంట్‌ఫైనల్‌కు చేరిన మొదటి భారత జోడీగా రికార్డు సృష్టించారు. శుక్రవారం జరిగిన క్వార్టర్స్‌లో సాత్విక్ చిరాగ్ జోడీ 21-13, 21-13 తేడాతో టాప్‌సీడ్ ఇండోనేసియా జోడీ ఫజర్ ఆల్ఫియాన్, మహ్మద్‌రియాన్‌లపై విజయం సాధించింది. మరోవైపు పురుషుల సింగిల్స్‌లో భారత స్టార్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ నిరాశపరిచాడు. టాప్ సీడ్ అక్సెలెన్స్ (డెన్మార్క)తో జరిగిన సెమీస్‌లో 21-15, 21-15 తేడాతో ఓటమి పాలయి టోర్నీనుంచి నిష్క్రమించాడు. అక్సెల్సెన్ ఫైనల్‌లో లీషిపెంగ్(చైనా)లేదా ఇండోనేసియాకు చెందిన సినిసుకా గింటింగ్‌తో తలపడతారు.

# నేను కెప్టెన్ అయి ఉంటే డిక్లేర్‌చేయను

## ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్



**లండన్:** యాషెస్‌సిరీస్‌లో ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టులో బజ్‌బాల్ వ్యూహం అమలుచేస్తూ ధనాధన్ బ్యాటింగ్‌తో తొలిరోజే తొలి ఇన్నింగ్స్నఉ 393/8వద్ద ఇంగ్లండ్ డిక్లేర్‌చేసింది. అయితే కెప్టెన్ బెన్‌స్టోక్స్ తీసుకున్న నిర్ణయాన్ని ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ తప్పుపట్టాడు. నేను కెప్టెన్ అయి ఉంటే డిక్లేర్‌చేసేవాడిని కాదని, ఏంజరుగుతుందో మీకు తెలియదు. ఇంతకుముందు ఏజట్టుచేయని సాహసాన్ని చేయడానికి ఇంగ్లండ్ ప్రయత్నిస్తోందని, నేను కెప్టెన్‌గా ఉంటే జోరూట్‌క్రీజులో ఉన్నందున జట్టుకు మరిన్ని పరుగులు కావాలని భావించేవాడినని అన్నాడు. బెన్‌స్టోక్స్ నిర్ణయం చాలామంది క్రికెట్‌పండితులను షాక్‌కు గురిచేసినప్పటికీ తనకు మాత్రం ఎలాంటి ఆశ్చర్యం లేదన్నాడు. అలాగే మాజీ కెప్టెన్‌కెవిన్‌పీటర్సన్‌కూడా స్టోక్స్ నిర్ణయాన్నితప్పుపట్టాడు. పిచ్‌కండిషన్ బ్యాటింగ్‌కుఇంకా అనుకూలంగా మారుతుందన్నాడు. తొలిరోజు ఆటలో అలిసిపోయిన ఆసీస్ ఆటగాళ్లను బ్యాటింగ్‌కు ఆహ్వానించి వికెట్ తీయాలన్న ఆలోచనతో ఇంగ్లండ్ డిక్లేర్‌చేసింది. అయితే బ్యాడ్‌లైట్‌కారణంగా నాలుగు ఓవర్ల ఆటకే సాధ్యం కావడంతో ఆసీస్ 14/0తో తొలిరోజు ఆటను ముగించింది. రెండోరోజు ఆట ప్రారంభంలోనే డేవిడ్ వార్నర్ తొమ్మిదిపరుగులు, మార్నస్ లబుషేన్‌పరుగులు లేకుండానే ఔట్‌అయ్యారు. స్టువర్ట్‌బ్రాడ్ దెబ్బకు మార్నస్ లబుషేన్ గోల్డెన్ డకౌట్ కాగా వార్నర్ 18వ సారి ఆతని బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు.

# అహ్మదాబాద్ మ్యాచ్‌పై మీకేమిటి అభ్యంతరం?

## పిసిబి ఛైర్మన్‌పై షాహిద్ ఆఫ్రిదీ ఫైర్

**కరాచి:** వన్డేప్రపంచకప్‌కోసం తమ ప్రభుత్వం అనుమతిస్తేనే భారత్‌కువెళతామని పాక్ క్రికెట్‌బోర్డు ఛైర్మన్‌నజంసేథి ప్రకటించాడు. అలాగే అహ్మదాబాద్‌లో ఆడతామోలేదో కూడా ఇప్పుడే చెప్పలేమన్నాడు. అక్టోబరు15న ప్రపంచకప్‌లో భారత్‌పాకిస్థాన్ మ్యాచ్‌ఉంది. ఈక్రమంలో పిసిబి తీరుపై పాక్ మాజీ కెప్టెన్ షాహిద్ ఆఫ్రిది తీవ్ర అసహనం వ్యక్తంచేసాడు. అహ్మదాబాద్ పిచ్‌పై ఎందుకు ఆడకూడదని అనుకుంటున్నారో మీరు చెపుతారా అదేమైనా నిప్పులు కురిపిస్తుందా లేకపోతే వేటాడుతుందా మీరువెళ్లి అక్కడ ఆడాలి విజయంసాధించాలి ఇవి మీరు ఊహించిన సవాళ్లు అయితే అక్కడికి వెళ్లి అద్భుతమైన విజయంసాధించి వాటిని అధిగమించాలి. భారత్‌ను వారి సొంతమైదానంలో ఓడించడానికి వచ్చిన అవకాశాలపై పిసిబి దృష్టిపెట్టాలి. అంతేకానీ వెనకడుగు వేయకూడదన్నాడు.

# ఆసియా కప్ టోర్నీపై ప్రోమో విడియో విడుదల!




**దుబాయ్:** ఆసియాకప్ 2023నిర్వహణకు మొత్తం సిద్ధం అయింది. ఆగస్టు 31నుంచి సెప్టెంబరు 17వరకూ ఆసియకప్ జరుగుతుంది. ఆరుదేశాలు పాల్గొనే ఈమినీ టోర్నీకి పాకిస్థాన్, శ్రీలంకలు సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. పాకిస్థాన్‌లో నాలుగు మ్యాచ్‌లు, శ్రీలంకలో తొమ్మిదిమ్యాయచ్‌లు చొప్పున హైబ్రిడ్‌మోడల్‌లో ఆసియా క్రికెట్‌మండలి నిర్వహిస్తోంది. టోర్నీ ప్రసారహక్కులు స్టార్‌స్పోర్ట్స్‌కు దక్కాఇ. ఆసియాకప్ థీమ్‌ను వివరిస్తూ ఇక విడియోప్రోమోనుకూడా ఎసిసి విడుదల చేసింది. ఈ ప్రోమో ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది. టీమిండియా ప్రయాణంతోపాటు ఆసియా దేశాల మినీ టోర్నీగురించి విడియోలో వివరించింది. ప్రపంచకప్‌కంటే ముందుజరిగే ఆసియాకప్‌ను కొట్టండి అంటూ భారత జట్టునుప్రోత్సహించింది. భారత్ పాకిస్థాన్ జట్లమధ్య పోరు ఆసక్తికరంగా ఉంటుందని ఎంజాయ్‌చేయండంటూ విడియోలో తెరవెనుక ఆడియోతో విడియోను ముగించింది.

# నేపాల్ సుంకంతో భారత్ దిగుమతులు నిలిపివేత




**న్యూఢిల్లీ, జూన్ 17:** పొరుగు దేశం నేపాల్ ప్రభుత్వం తీసు కున్న ఓ నిర్ణయం అక్కడి వ్యాపారుల ఆగ్రహానికి కారణమైంది. దిగుమతులపై 13శాతం విలువ ఆధారిత పన్ను విధిస్తూ సర్కారు తీర్మానించింది. దీంతో భారత్ నుంచి ఉల్లి పాయలు, బంగాళ దుం పలు, ఇతర కూరగాయల దిగుమతులు నిలిపి వేస్తున్న ట్లు నేపాల్ ట్రేడర్స్ తెలి పారు. నేపాల్ ప్రభుత్వ చర్యను అక్కడి ప్రతిపక్షాలు విమర్శించాయి. తక్కువ ఆదాయ వర్గాల ఆహార భద్రతను ఇది ప్రశ్నార్థకంగా మార్చిందని ఆందోళన వ్యక్తంచేశారు. ఇప్పటికే భారీగా పెరుగుతున్న ద్రవ్యోల్బణంతో తీవ్రంగా దెబ్బ తిన్న ప్రజల వేదనను ఈ చర్య మరింత పెంచు తుందని వాదిస్తున్నారు. మే 29న పార్లమెంటులో ఇందుకు సంబంధించి బిల్లు ప్రవేశపెట్టడంతో నిరసనలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఆర్థిక మంత్రి ప్రకాశ్ శరణ్ మహత్ ఈ చర్యను సమర్థించారు. స్థానిక రైతులను ఆదుకోవ డానికి, దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గతేడాది భారత్ నుంచి దాదాపు 1,74,000 టన్నుల ఉల్లిపాయలను నేపాల్ దిగుమతి చేసుకుంది. స్థానిక డిమాండ్‌లో 60శాతం బంగాళా దుంపలను అక్కడే పండిస్తుండగా, మిగిలినవి భారత్ నుంచి దిగుమతి చేసుకుం టోంది.

# భారతీయ ఐటి సంస్థలకు జెపి మోర్గాన్ రివర్స్ రేటింగ్




**ముంబై, జూన్ 17:** ఐటి రంగంలో వెలుగొందుతున్న భారతీయ దిగ్గజ కంపెనీలు అతి త్వరలో గడ్డు పరిస్థితిని ఎదుర్కోబోతున్నాయని విశ్లేషణలు వెలువడుతున్నాయి. గ్లోబల్ ఎకానమీలో మందగమనం వల్ల కొత్త వ్యాపారాలను చేజిక్కించుకోవడంలో ఇండియన్ ఐటి సేవల కంపెనీలకు ఎదురుదెబ్బ తప్పదంటూ షాక్ ఇచ్చింది. భారతీయ ఐటి సేవల కంపెనీలకు తగ్గుతున్న డిమాండ్ కారణంగా, జూన్‌లో ఆయా సంస్థలపై ప్రతికూల అభిప్రాయాన్ని కొనసాగించాలని అంతర్జాతీయ ఆర్థిక సేవల సంస్థ జెపి మోర్గాన్ నిర్ణయించింది. తాత్కాలికంగా నిలిచిపోయిన ప్రాజెక్టులను కస్టమర్లు పునఃప్రారంభించేందుకు చాలా తక్కువ అవకాశాలు ఉన్నట్లు పేర్కొంది. తద్వారా రాబోయే 9నెలల్లో వృద్ధిని ఆశించడం కష్టమేనని వెల్లడించింది. జెపి మోర్గాన్ ప్రతికూల వాచ్ లిస్ట్‌లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇన్ఫోసిస్, ఎంఫసిస్‌లు ఉన్నాయి. అందువల్ల 2024 మొదటి త్రైమాసికంలో ఈ 3 కంపెనీల ఆదాయాలు, మార్జిన్లు పెట్టుబడిదారులను నిరాశపరుస్తాయని భావిస్తున్నారు. టిసిఎస్ 3శాతం, ఇన్ఫోసిస్ మరియు ఎంఫసిస్ 4శాతం మేర రాబడి కోల్పోవచ్చని అంచనా. దీనిని బట్టి చూస్తే రాబోయే 9 నెలల వరకు ఐటి ఉద్యోగార్థులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అర్థం చేసుకోవాలి. ఆయా కంపెనీల వ్యాపారం మందకొడిగా సాగుతున్న వేళ ఖర్చులను తగ్గించుకోవడానికి అవి ప్రయత్నిస్తాయి.

# మణప్పురం ఫైనాన్స్‌కు ఆర్‌బిఐ రూ.20 లక్షల పెనాల్టీ




**న్యూఢిల్లీ, జూన్ 17:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మణప్పురం ఫైనాన్స్‌కు షాకి చ్చింది. మణప్పురం ఫైనాన్స్‌కు భారీ జరిమానా విధించింది. ప్రజలకు రుణా లు అందించేందుకు ఈ సంస్థ పని చేస్తోంది. నిబంధనలను ఉల్లంఘించినందుకు రిజర్వ్ బ్యాంకు ఈ జరిమానా విధించింది. గోల్డ్ లోన్ కంపెనీకి రెగ్యులేటరీ సమ్మతి లోపాల కారణంగా మణప్పురం ఫైనాన్స్‌పై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రూ.20 లక్షల జరిమానా విధించింది. ఎన్‌బిఎఫ్‌సి నిబంధనలలోని కొన్ని నిబంధన లను పాటించనందుకు ఆర్‌బిఐ రూ.20 లక్షల జరిమానా విధిం చింది. ఈ సందర్భంగా ఎలాంటి లావాదేవీలను ప్రభావితం చేయకూడదని రిజర్వ్ బ్యాంకు స్పష్టం చేసింది. రిజర్వ్ బ్యాంకు మార్చి 2021లో మణప్పురం ఫైనాన్స్ తనిఖీని నిర్వహించింది. దీని తర్వాత కంపెనీ స్థితిగతులపై పూర్తి నివేదికను రూపొందించి ఆదేశాలు ఇచ్చారు. ఈ తనిఖీ లో కంపెనీనిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తించిం ది. దీని కారణంగా సెంట్రల్‌బ్యాంకు కంపెనీపై జరి మానా విధించింది. అదే సమయంలో 90 రోజుల కుపైగా బకాయి ఉన్న గోల్డ్‌లోన్ ఖాతాను వేరు చేయాలని కంపెనీకి ఆర్‌బిఐ స్పష్టం చేసింది. 2011 నుంచి కొన్ని ఖాతాలల్లోని మొత్తానికి తప్పనిసరి రుణ నిర్వహణను కూడా కంపెనీ నిర్ధారించ లేదని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. దీనితోపాటు రిజర్వ్ బ్యాంకు అనేక ఇతర సమస్యలనుగుర్తించింది. దీనిపై కంపెనీ సరైన సమాధానం ఇవ్వక పోవడంతో ఈచర్య తీసుకున్నట్లు ఆర్‌బిఐ తెలిపింది. భారతీయ రిజర్వ్ బ్యాంకులు, ఫైనాన్స్ కంపెనీల ఆర్థిక పరిస్థితిని, నిబంధనల ఉల్లంఘనలను ఎప్పటి కప్పుడు తనిఖీచేస్తూనే ఉంటుంది. బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థ ల్లో ఏదైనా సమస్యను గుర్తిస్తే, జరిమానా లేదా నిషేధానికి సంబంధించిన చర్య తీసు కునే అధికారం ఆర్‌బిఐకి ఉంది.

# వాణిజ్యం

# బిఎస్‌ఎన్‌ఎల్ అధికారులపై సిబిఐ వేటు

**న్యూఢిల్లీ, జూన్ 17:** ప్రభుత్వ రంగ టెలికం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్‌ను మోసం చేసినందుకు బిఎస్‌ఎన్‌ఎల్ మాజీ జనరల్ మేనేజర్ సహా 21 మంది అధికారులపై సిబిఐ ఇటీవల ఎఫ్‌ఐఆర్ నమోదు చేసింది. ఈ నేపథ్యంలో అస్సాం, బీహార్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, హర్యానాలోని నిందితుల కార్యా లయాలు, నివాసాలతో పాటు 25 చోట్ల సిబిఐ సోదాలు నిర్వహిం చిందని అధికారులు తెలిపారు. బిఎస్‌ఎన్‌ఎల్ అధికారులు ఒక కాంట్రాక్టర్‌తో కలిసి కుట్ర పన్ని సంస్థను మోసం చేయాలని చూసి నట్లు సిబిఐ ప్రాథమిక ఆరోపణ. జోర్హాట్, సిబ్‌సాగర్, గౌహతి, ఇతర ప్రాంతా లలో మాజీ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్‌తో సహా బిఎస్‌ఎన్‌ఎల్ అస్సాంసర్కిల్ అధికారులపై సిబిఐ ఎఫ్‌ఐఆర్ నమోదు చేసింది.

# అదానీ చేతికి ట్రైన్‌మ్యాన్

**న్యూఢిల్లీ, జూన్ 17:** ఆన్‌లైన్ ట్రైన్ బుకింగ్, ఇన్ఫర్మేషన్ పోర్టల్ ట్రైన్‌మ్యాన్‌ను అదానీ గ్రూప్ కొనుగోలు చేసింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ కు చెందిన అనుబంధ సంస్థ అదానీ డిజిటల్ ల్యాబ్స్ ఈ స్టార్టప్‌ను దక్కించు కుంది. ఈ మేరకు అదానీ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. 100శాతం వాటా కొనుగోలుకు షేర్ పర్చేజ్ అగ్రిమెంట్ కుదుర్చుకున్నట్లు తెలిపింది. అయితే ఎంతకు కొనుగోలు చేసిందీ వెల్లడించలేదు.




VIJAYAWADA: MITHRA AUTO AGENCY: 8886063544 | VARUN MOTORS: 9885701729 | ELURU: NOVELTY REDDY & REDDY MOTORS: 9533290285 | BHIMAVARAM: NOVELTY REDDY & REDDY MOTORS: 9948828555 | GUNTUR: JAYALAKSHMI AUTOMOTIVES: 7396669031 | NELLORE: VISHNU CARS: 7995088876 | BHARGAVI AUTOMOBILES: 9248788999 | ONGOLE: JAYALAKSHMI AUTOMOTIVES: 9949033433 | ANDHRA PRABHA COLONY: MITHRA AUTO AGENCY: 7337540033.


Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14